


19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

బుధవారం 19-11-2025 పేజీలు : 23


## కనకమహాలక్ష్మి అమ్మవారికి అష్టదళ పద్మారాధన



**విశాఖపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళ వారం అమ్మవారికి అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ నిర్వహించారు. అమ్మవారికి 108 స్వర్ణ పుష్పాలతో ఆలయ వేద పండితులు, ఉభయ దాతలచే పూజను జరిపించారు. అలాగే ఉదయ మధ్యాహ్న సాయంత్రం సమయాల్లో అమ్మవారికి పంచామృతాభిషేకాలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## అప్పన్న సన్నిధిలో ఎమ్మెల్యే బాలకృష్ణ..



- ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అధికారులు
- బాలయ్య తో పాటు సింహాచలేశుని దర్శించుకున్న అఖండ టీమ్'

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

టీడీపీ సీనియర్ నేత, హిందూ పురం ఎమ్మెల్యే నందమూరి బాల కృష్ణ తో పాటు ప్రముఖ సినీ దర్శకుడు (తరువాయి 2వ పేజీలో)

## అవినీతి ఖాకీలపై సీపీ ఫోకస్...!!

- ఎన్నిసార్లు చెప్పిన తీరు మార్చుకోని అధికారులు
- కొనసాగుతున్న పోలీస్ అధికారులు అవినీతి తీరు
- సిపి చేతికి అవినీతి అధికారుల చిట్టా
- నేడో రేపో బదిలీ..రేంజ్ కు పంపేందుకు రంగం సిద్ధం
- సివిల్ కేసుల్లో ఇద్దరు సీఐ లు బరితెగింపు..!
- సీపీ సీక్రెట్ ఇంటెలిజెన్స్ బుక్ లో అవినీతి చిట్టా.




2వ పేజీలో

## అనంతుని దీపోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన సిపి





- ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పలు సూచనలు
- కొండపై సీపీ కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అధికారులు

3వ పేజీలో

## మహిళల భద్రతకు ప్రజలంతా కలసి పనిచేయాలి



6వ పేజీలో

## గోమాంసం నిల్వ కేసులో ఉత్కంఠ.!

2 లో



- సమగ్ర విచారణకు ప్రభుత్వ ఆదేశాలు
- వేగవంతంగా సాగుతున్న విచారణ
- దీని వెనకాల ఎవరున్నా వదిలేది లేదంటున్న డీసీపీ మణికంఠ..!
- త్వరలో మిగతా నిందితులను కూడా పట్టుకుంటామని వెల్లడి
- కోల్డ్ స్టోరేజ్ ని పరిశీలించిన ఎమ్మెల్యే గంటా
- కొనసాగుతున్న హిందూ సంఘాల నిరసనలు
- రోజురోజుకు పెరుగుతున్న రచ్చ..!

# అవినీతి ఖాకీల పై సీపీ ఫోకస్...!!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ పోలీసు శాఖలో అవినీతి పెరిగిపోతుంది.ఏసీపీ స్థాయి నుంచి సీఐ, ఎస్ఐ స్థాయి వరకు అధికారులు లంచాల మత్తులో తేలుతున్నారు.ఎక్కువగా సివిల్ కేసులలో తల దూర్చి ఇరు పార్టీల వద్ద నుంచి లంచాల రూపంలో భారీగా ముడుపులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.విశాఖ సిపి పోలీసు శాఖ గౌరవాన్ని ఒకపక్క పెంచుతూ ఉంటే, మరోపక్క ఇటువంటి అవినీతి అధికారులు పోలీసు శాఖకు చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారు.విశాఖ నగరంలోని ప్రతి పోలీస్ స్టేషన్లో అవినీతి కంపు కొడుతుంది.సిపి ఆదేశాలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ భారీగా అవినీతికి పాల్పడుతూ అక్రమంగా ఆస్తులను కూడగడుతున్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి..అయితే విశాఖ సిపి వృత్తి పరంగా ఎటువంటి మచ్చ లేకుండా నిక్కచ్చిగా తన విధులు నిర్వహిస్తూ మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు..అదే బాట లో గతంలో పని చేసి నేడు డీసీపీ గా మణికంఠ కు నిజాయితీ గా మంచి గుర్తింపు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం వీరి నిజాయితీ గుర్తించే విశాఖ లో ఉన్నతమైన బాధ్యతలు అప్పగించింది.విశాఖ నగర పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పోలీసుల ఉన్నతి కోసం,వారి సంక్షేమం కోసం ఆలోచిస్తూ, నేరాల నియంత్రణకు కృషి చేస్తున్న డాక్టర్ శంఖబ్రత బాగ్చి.ప్రస్తుతం సీపీ ఆదేశాలను పాటించకుండా కింద స్థాయి పోలీస్ అధికారులు అవినీతి కూపంలో కూరుకు పోయారు.విధులలో నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని అలాగే అవినీతి అక్రమాలకు పాల్పడకుండా ఉండాలని ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పదేపదే సిపి చెబుతున్నప్పటికీ కూడా ఆయన మాటలు ఎవరు పట్టించుకోవడం లేదు.సిఐలు నుంచి ఏసీపి స్థాయి అధికారుల వరకు

లంచాల మత్తులో తూగుతూ పోలీసు శాఖకు చెడ్డ పేరును తీసుకువస్తున్నారు.విశాఖలో ప్రతి పోలీస్ స్టేషన్లో కూడా ఇలాంటి లంచగొండి అధికారులు ఎక్కువైపోయారు.వాస్తవంగా చెప్పుకోవాలంటే సి పి ఒక్కరు మాత్రమే నిజాయితీగా పని చేస్తూ పోలీసు శాఖ గౌరవాన్ని మరింత పెంచుతూ వస్తున్నారు.గతంలో సిపి పై బదిలీ అవుతారని చాలా ప్రచారం జరిగింది.కానీ సిపి సమర్థత మీద నమ్మకం ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఆయనను బదిలీ చేయకుండా ఇక్కడే సీపీగా కొనసాగే విధంగా చర్యలు తీసుకుంది.తన మీద ప్రభుత్వం పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా విశాఖలో పూర్తిస్థాయిలో శాంతిభద్రతలు నెలకొల్పేందుకు సిపి అహర్నిశలు కృషి చేస్తున్నారు.నేరుగా ఆయనే ఫీల్డ్ లోకి వస్తూ ప్రతిదీ గమనిస్తున్నారు, పరిశీలిస్తున్నారు.ఈ క్రమంలో అవినీతికి పాల్పడిన కొందరు పోలీసు అధికారులపై చర్యలు కూడా తీసుకోవడం జరిగింది.పోలీసు శాఖలో ప్రక్షాళనకు సిపి తగు చర్యలు తీసుకుంటున్నప్పటికీ కూడా కింద స్థాయి పోలీసు సిబ్బంది రాజకీయ నేతల అండదండలతో భారీగా అవినీతికి పాల్పడుతున్నారు.తమ చేస్తున్న అడ్డగోలు పనులు సిపి దృష్టికి వచ్చిన తమపై ఎటువంటి చర్యలు ఉండవని, తమకు ఏ సమస్య వచ్చినా సరే తమను ప్రజాప్రతినిధులే కాపాడుతారనే ధీమా లంచగొండి అధికారులలో ఉంది. రాజకీయ ఒత్తిళ్లు వస్తున్నప్పటికీ కూడా సిపి అవేమి పట్టించుకోకుండా తన పనులు తను చేసుకొని వెళ్ళిపోతున్నారు.ఎన్నిసార్లు చెప్పిన తీరు మార్చుకోని వారిపై దృష్టి సారించారు.పదేపదే చెప్పిన వినని అధికారుల పై సాగాపరిమైన విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.అవినీతి ఖాకీల పై సీపీ పూర్తిస్థాయిలో దృష్టిపెట్టారు.ఇప్పటికేసీపీ సీక్రెట్ ఇంటెలిజెన్స్ కి అవినీతి అధికారుల చిట్టా అందినట్లు సమాచారం.విశాఖ ముగ్గురు సీఐలు,ఇద్దరు ఏసీపీ లు సివిల్ కేసుల్లో తల దూర్చి అడ్డగోలుగా అక్రమ సంపాదన చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి.ఒక్కొక్క స్టేషన్ల అధికారి అవినీతి చిట్టా పోలీసు బాస్ డైరీ లో ఉన్నట్లు సమాచారం. నేడో రేపో అవినీతి అధికారులను బదిలీ చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. రేంజ్ కు పంపేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.అయితే కొందరు పోలీస్ అధికారులు మాత్రం సిపిని మెప్పించేలా చిన్న చిన్న కేసులు పట్టుకొని వాటిని మీడియాలో పబ్లిసిటీ చేసుకుంటూ వస్తున్నారు. మరోపక్క అదే అధికారులువివిధ కేసులలో భారీగా లంచాలు తీసుకుంటూ గుట్టుగా లక్షలు సంపాదిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవలే నగరంలో సిఐ గా పని చేసి ఇటీవలే శివారు ప్రాంతం పోలీసు స్టేషన్ కి బదిలీ పై వెళ్లారు.. వెళ్లిన దగ్గర నుండి విచ్చలవిడిగా అవినీతి కి తెర లేపారు.రిసార్ట్స్.. హొటల్స్,సివిల్ కేసుల్లో భారీగా అవినీతి సంపాదన చేసుకున్నట్లు ఇప్పుడు బహిరంగంగా ఆరోపణలు వస్తున్నాయి.సీపీ ఏమి చూడడం లేదని అనుకున్న అధికారులు ఇప్పుడు పప్పు లో కాలు వేసినట్లు అయింది..ఇలాంటివి అన్ని చూసి వచ్చిన సీపీ దగ్గర వారి ఆటలు ఇక సాగవాని సిపి స్వయంగా చెప్పడం జరిగిందని తెలుస్తుంది.ఇప్పటికే అవినీతి చిట్టా సిద్ధం చేసి త్వరలో వారిపై శాఖాపరమైన చర్యలకు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం.అయితే విశాఖ సిటీలో కొన్ని కీలక పోలీస్ స్టేషన్లో అనుభవం లేని అధికారులను నమ్మి వారికి పోస్టింగులు ఇవ్వడం వల్ల చాలా సమస్యలు వస్తున్నాయి.ఈ కొత్తగా వచ్చిన అధికారులు సమస్యల పరిష్కారం చేయడంలో విఫలమవుతూ ఉండడంతో పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. ఆ పోలీస్ స్టేషన్ల పరిధిలో క్రైమ్ రేట్ కూడా పెరుగుతూ వస్తుంది.అయితే నేడో రేపో సీనియారిటీ సీఐలకు ప్రాధాన్యత ఇస్తారనే ప్రచారం కూడా ఒకపక్క జరుగుతుంది.

**తప్పు చేస్తే క్షమించేది లేదు..**

పోలీస్ అధికారులు నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఎటువంటి తప్పు చేసిన వారిని క్షమించేది లేదని పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులపై నమ్మకం పెట్టుకొని ఉన్నారని,ప్రజలకు రక్షణ కల్పించ వలసిన పోలీసులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ సివిల్ కేసులలో తలదూర్చి అవినీతి అక్రమాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితులను వారిని వదిలేది లేదని పేర్కొన్నారు.పోలీసు శాఖకు చెడ్డ పేరు తీసుకొచ్చే పోలీసు అధికారులపై ఇప్పటికే నిఘా పెట్టడం జరిగిందన్నారు.నిబంధనలు అతిక్రమించి వ్యవహరించే పోలీసులు పై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం తప్పదని స్పష్టం చేశారు.

# గో మాంసం నిల్వ కేసులో ఉత్కంఠ..!

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

ఆనందపురములోని కోల్డ్ స్టోరేజ్ లో గోమాంసం నిల్వ కేసులో అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు తమకు నచ్చిన స్టేట్మెంట్ లు ఇస్తూ ఈ కేసు విచారణలో జాప్యం జరిగేందుకు తమ వంతు కృషి చేస్తున్నారంటూ హిందూ సంఘాలు మండి పడుతున్నాయి!!అటు బిజెపి గాని లేదా టిడిపి కానీ జనసేన పార్టీ నేతలు కానీ ఈ కేసు విషయంపై తలోకరు తమకు నచ్చిన స్టేట్మెంట్ లిస్తు సమగ్ర విచారణ జరుగుతుందని చెప్పుకొస్తున్నారు.ఇటు పోలీసు అధికారులు కూడా అవే వ్యాఖ్యలు చేస్తున్నారు.ఈ వ్యవహారం వెనుక ఉన్న పెద్ద తలకాయలను వదిలే ప్రసక్తి లేదని వారిని పట్టుకుని తీరుతామని పోలీసులు చెప్పుకొస్తున్నారు.వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా కనిపిస్తున్నట్లు పలువురు చెబుతున్నారు.గో మాంసం అక్రమ నిల్వ విషయంపై కోల్డ్ స్టోరేజీ కి తాళం వేసిన పోలీసులు ఎవరు వచ్చిన సరే సినిమా థియేటర్ లాగా గేట్లు ఓపెన్ చేసి లోపల పంపించడం జరుగుతూ వస్తుంది. అసలు కేసు నమోదు చేసిన తర్వాత కోల్డ్ స్టోరేజ్ పోలీసులకు కంట్రోల్లో ఉంటుంది.. దానిని సీజ్ చేయాల్సి ఉంది. ఒకవేళ సీజ్ చేస్తే ఏ ప్రజా ప్రతినిధి వచ్చిన, ఏ అధికారి వచ్చిన, ప్రజాసంఘాల ప్రతినిధులు వచ్చిన ఆనందపురం పోలీసులు కోల్డ్ స్టోరేజ్ తాళం తీసి లోపలికి పంపిస్తూ ఉండడం జరుగుతుంది.ఇది ఎంతవరకు కరెక్ట్ అన్నది పలువురు ప్రశ్నిస్తున్నారు!!ఇప్పటికే దీనిపై కేసు నమోదుగా దానికి పోలీసులు తాళం మళ్లీ మళ్లీ ఆ తాళం తీసి ఎందుకు కోల్డ్ స్టోరేజ్ ను తెరుస్తున్నారని పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు!!రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ఈ కేసులో అసలు నిందితులను పట్టుకోవడంలో అటు ప్రభుత్వం కానీ ఇట్టి పోలీసులు కానీ మెతక వైఖరి ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి.కారణం కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులు అలాగే ఇక్కడికి భారీ స్థాయిలో గోమాంసాన్ని తరలించిన వ్యక్తులు కూటమి ప్రభుత్వంలో పెద్దలకు సన్నిహితులు కావడం వల్లే వారిపై సరైన చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.దీని వెనక ఎంత పెద్ద వ్యక్తి ఉన్న సరే వారిని పట్టుకుని తీరుద్దామని ఇప్పటికే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేయడం జరిగింది. విశాఖ సిపికి ఆదేశాలకు కూడా జారీ చేయడం జరిగింది.పోలీసులు కూడా కేసు దర్యాప్తు కొనసాగుతుందని త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పుకొస్తున్నారు.కేసు నమోదు చాన్నాళ్లు అవుతున్న ఇప్పటివరకు ఈ కేసు విషయంలో పురోగతి లేకపోవడం పట్ల హిందూ సంఘాలు మండిపడుతున్నాయి.ప్రభుత్వం ఎవర్నో కాపాడేందుకు ఈ కేసు ముందుకు వెళ్లకుండా చేస్తుందని విమర్శలు చేస్తున్నారు.ప్రతి హిందువు పూజించే గోమాతను హతమార్చి టన్నులు కొద్ది గోమాంసాన్ని ఇక్కడకు తరలించిన వారిపై చర్యలు తీసుకోరా అని ప్రశ్నిస్తున్నారు.ఈ కేసులో కచ్చితంగా రాజకీయ నేతల ప్రమేయం ఉండి ఉంటుందని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి.అసలు నిందితులను అరెస్టు చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు తాము సిద్ధమని హెచ్చరిస్తున్నారు.

**నిందితులపై తగిన చర్యలు తీసుకుంటాం**

**- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

ఈ కేసు లో ఉన్న అసలు నిందితులను పట్టుకుని తీరుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. శొంట్యాం సమీపంలోని దిబ్బడిపాలెం శ్రీమిత్రా మెరైన్ కోల్డ్ స్టోరేజ్ ను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజ్ లోని కొంత భాగాన్ని లీజుకు తీసుకున్న తెలంగాణాకు చెందిన మిష్ ఓవర్సీస్ సంస్థ ఎగుమతి చేస్తున్న మాంసం కంటైనర్ లో ఆవు మాంసం కూడా కలిసి ఉందని తనిఖీల్లో బయటపడిందన్నారు. 189 టన్నుల మాంసం నుంచి ఆరు శాంపిల్స్ తీసుకుని పరీక్షలకు పంపగా.. 87 టన్నుల ఆవు మాంసంగా గుర్తించారని చెప్పారు. జన్మనిచ్చిన తల్లితో సమానంగా చూసే దేశంలో గోవధను మహాపాపంగా పరిగణిస్తామని.. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన వారి వెనుక ఉన్న అరాచక శక్తుల నిగ్గు తేలుస్తామని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ ఉదంతంపై సీరియస్ గా ఉన్నారని, మిష్ ఓవర్సీస్ సంస్థ యజమానులను ఇప్పటికే అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కోల్డ్ స్టోరేజ్ లీజుకు ఇచ్చినప్పుడు తమ ప్రాంగణంలో ఏం వ్యవహారాలు జరుగుతున్నాయో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని శ్రీ మిత్రా మెరైన్ కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యానికి సూచించారు. సంఘ విద్రోహ శక్తులు నమ్మబలికి పేలుడు పదార్థాలు ఇలా నిల్వ ఉంచితే ఏం చేశారని ప్రశ్నించారు. బాపట్ల ఎమ్మెల్యేతో ఈ కోల్డ్ స్టోరేజ్ యజమానికి కొంత పరిచయం ఉండడంతో.. వారిద్దరూ కలిసి ఉన్న ఫోటోలు వైరల్ చేశారన్నారు.

**ఈ కేసులో ఎవరు బాధ్యులైనా అందరిని నిందితులుగా చేర్చి అరెస్టు చేస్తాం..- డిసిపి మణికంఠ**

ఈ కేసులో ఎవరు బాధ్యులైనా అందరిని నిందితులుగా చేర్చి అరెస్టు చేస్తామని డిసిపి మణికంఠ స్పష్టం చేశారు. కోల్డ్ స్టోరేజీలో గోమాంసం నిల్వల కేసు దర్యాప్తును వేగవంతం చేసినట్లు తెలిపారు. సిపి ఆదేశాలతో ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగాయని తెలిపారు. పోలీసులు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వివిధ రాష్ట్రాలకు గోమాంసం నెట్వర్క్ ఉన్నట్టు ఆధారాలు లభించాయన్నారు. ఎవరి పాత్ర ఉన్న నిందితులుగా చేర్చి అరెస్టులు చేస్తామని పేర్కొన్నారు.

**పోలీస్ విచారణపై హిందూ సంఘాల అనుమానాలు..?**

గో మాంసం నిల్వ కేసులో పోలీసులు చేస్తున్న విచారణ పై హిందూ సంఘాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అనందపురం పోలీసులు పై విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోల్డ్ స్టోరేజ్ నుసీజ్ చేశానని చెప్పిన పోలీసులు అక్కడ ఎటువంటి సీజ్ చేయలేదని ఆరోపిస్తున్నారు.నచ్చిన వారికి ప్రోటోకాల్ రూపంలో కోల్డ్ స్టోరేజ్ తాళం తీసి చూపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పోలీసులు అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పేర్కొంటున్నారు.కోల్డ్ స్టోరేజ్ లో ఏదో జరుగుతుందని సందేహాలు వ్యక్తం చేశారు.హిందూవుల మనోభావాలు దెబ్బతిస్తే ఆందోళన ఉద్రిక్తత చేస్తామంటూ హెచ్చరించారు.ఇప్పటికే ఈ విషయమై రాష్ట్ర వ్యాప్తంగా రగడ మొదలైందని తెలిపారు.

## అప్పన్న సన్నిధిలో ఎమ్మెల్యే బాలకృష్ణ..

**మొదటిపేజీ తరువాయి**

బోయపాటి శ్రీను ప్రొడ్యూసర్ రామ్ ఆచంట, కోటి పరుచూరి, తో కలిసి మంగళవారం సింహాచలేశుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకు స్వాములు వారికి ఘన స్వాగతం పలికారు.ఆలయానికి చేరుకున్న నందమూరి బాలకృష్ణకు, దర్శకుడు బోయపాటి శ్రీనుకు ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి పూసపాటి సునీల్ కుమార్, పీఆర్ఓ నాయుడు మరియు ఆలయ సిబ్బంది ప్రత్యేక మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ అర్చక స్వాములు నాదస్వర, వేదమంత్రాల మధ్య బాలకృష్ణను, బోయపాటి శ్రీనును దేవస్థానం లోపలికి తోడ్కొని వెళ్లారు.?కప్పస్తంభ ఆలింగనం, ప్రత్యేక దర్శనం స్వామివారి దర్శనానికి ముందు, బాలకృష్ణ మరియు బోయపాటి శ్రీను ముందుగా ఆలయంలోని విశిష్టమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం, ఆలయ ప్రధాన ఆవరణ అయిన బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు.?అనంతరం బాలకృష్ణ, బోయపాటి శ్రీను శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి మూల విరాట్టును దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం,ఆలయ వేద పండితులు బాలకృష్ణకు, బోయపాటి శ్రీనుకు వేద ఆశీర్వచనము ఇచ్చారు. ఆ తర్వాత, స్వామివారి శేష వస్త్రంతో వారిని సత్కరించి, గౌరవించారు.డీఈఓ సింగం రాధా, ఏఈఓ కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి బి. సత్య శ్రీనివాసు సంయుక్తంగా బాలకృష్ణకు స్వామివారి జ్ఞాపికను మరియు ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, లోక కల్యాణం కోసం సింహాచలేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రముఖులు పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. గోపాలపట్నం లా అండ్ ఆర్డర్ సీఐ సన్యాసినాయుడు,ట్రాఫిక్ సీఐ సురేష్, ఎస్సై అప్పలనాయుడు తదితరులు భద్రతా పర్యవేక్షణలో పాల్గొన్నారు.

# ప్రజా సేవల కోసం నిత్యం అహర్నిశలు..!

**● ఫిర్యాదుదారులు వేచి ఉండడానికి ప్రత్యేక గది ప్రారంభించిన సీపీ శంఖబ్రత బాగ్చి**

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

విశాఖ పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి మరో నూతన వరవడికి శ్రీకారం చుట్టారు. ప్రజల సమస్యలు ఇబ్బందులు క్షుణ్ణంగా గమనిస్తూ,ఆ పరిష్కరం దిశగా అడుగులు వేస్తున్నారు. తాజాగా కమిషనరేట్ చరిత్రలో మరో ఘటం నెలకుంది.బాధితులు ఫిర్యాదులు ఇచ్చేందుకు వచ్చినప్పుడు ఆ సౌకర్యాల కు లోను అవుతున్నట్లు గుర్తించారు. దీనితో పోలీసు కమీషనరేట్ నందు సందర్శకుల వెయిటింగ్ హాల్ ను మంగళవారం ప్రారంభించారు. పోలీసు కమిషనర్ కార్యాలయానికి వచ్చే సందర్శకులు ఇబ్బంది పడకుండా, వేచి ఉండుటకు కమీషనరేట్ నందు ప్రత్యేకముగా ఒక గది అందుబాటులో ఉండాలని గతంలో సీపీ ఇచ్చిన అదేశాల మేరకు సంబంధిత అధికారులు నూతనముగా ఒక గదిని ఏర్పాటు చేయగా సందర్శకుల వెయిటింగ్ హాల్ ను సీపీ గ



చేతుల మీదుగా ప్రారంభించారు. దీనితో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం నందు డిసిపి-1 డి.సి.పి-2 తో పాటుగా ఏడిసిపి లు, ఏసిపి లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ స్ఫూర్తితో పోలీసులు ప్రతిజ్ఞ



**పెందుర్తి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ సీఐ కె.వి. సతీష్ తమ స్టేషన్ సిబ్బందితో కలిసి "నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ" చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ ప్రతిజ్ఞ స్వీకరించారు. యువత ఏ దేశానికైనా ప్రధాన శక్తి. దేశ అభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తుంది. మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణంలో ఎక్కువ సంఖ్యలో యువత పాల్గొనడం అత్యంత అవసరం.ఈ జాతీయ సవాలను స్వీకరిస్తూ, పెందుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది నషా ముక్త్ భారత్ అభియాన్ కింద ఐక్యంగా నిలిచి,తమతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజం మొత్తాన్ని మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉంచేందుకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. నిజమైన మార్పు మనతోనే ప్రారంభమవుతుందని సీఐ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా,విశాఖ జిల్లా తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రజలందరూ, ముఖ్యంగా యువత, సక్రియంగా ముందుకు రావాలిని సీఐ సతీష్ కోరారు. మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించేందుకు స్టేషన్ సిబ్బంది అందరూ దృఢసంకల్పంతో ప్రతిజ్ఞ చేశారు.

# మాదక ద్రవ్యాలను బహిష్కరిద్దాం...! బంగారు భవిష్యత్ ను నిర్మిద్దాం...!!

**- నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞలో జిల్లా కలెక్టర్**




**విశాఖ సిటీ, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** కుటుంబాన్ని,సమాజాన్ని అస్తవ్యస్తంగా మార్చే మాదకద్రవ్యాల ను బహిష్కరించి బంగారు భవిష్యత్ నిర్మాణానికి కృషి చేద్దామని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ పిలుపిచ్చారు. కేంద్ర సామాజిక న్యాయ, సాధికార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త అభియాన్ కార్యక్రమన్నీ మంగళవారం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఏయూ వీసీ జీపీ రాజశేఖర్ లు పాల్గొన్నారు. కుటుంబాలను ఆర్థికంగా ఛిన్నాభిన్నం చేసే మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని, బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అధికారులు యువతకు సందేశం ఇచ్చారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి మాదక ద్రవ్య రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. విశాఖపట్టణాన్ని మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చుదిద్దే మహా యజంలో అందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. యువతీ యువకులు అంతా స్వచ్ఛందంగా మాదక ద్రవ్యాల నిర్మూలనకు నడుం బిగించాలని హితబోధ చేశారు. నగర యువతలో అనేక కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం తీసుకొచ్చామని తెలిపారు. యువత ఏ దేశానికైనా ప్రధాన శక్తి, దేశ అభివృద్ధిలో వారి పాత్ర ముఖ్యమైనది, మాదక ద్రవ్య రహిత భారతదేశ ప్రచారంలో యువత పెద్ద సంఖ్యలో చేరాలని కోరారు. మనం మన కుటుంబ సభ్యులు, స్నేహితులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉందామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీ-అడిక్షన్ సెంటర్ల ఆవశ్యకతను తెలిపారు.

### ఎంజాయ్ పేరుతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు: సీపీ

చాలామంది యువత ఎంజాయ్ పేరుతో మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సీపీ శంఖబ్రత బాగ్చి ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో సుమారు 15.5 కోట్ల మంది యువత వ్యసనాల బారిన పడటం శోచనీయమని విచారం వ్యక్తం చేశారు. విశాఖపట్టణం నగర పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఈ 16 నెలల కాలంలో ఎంతో మంది తనను కలిశారని, వారిలో చాలా మంది వారి పిల్లలు మద్యానికి, గంజాయికి, ఇతర మాదక ద్రవ్యాలకు బానిసైపోయిన విషయాలను, ఇతర బాధలను మొరపెట్టుకున్నారని గుర్తు చేశారు. దయచేసి డ్రగ్స్ జోలికి ఎవరూ వెళ్లొద్దని హితవు పలికారు. తన కుటుంబంలో కూడా అత్యంత సన్నిహితులు మాదక ద్రవ్యాలకు బానిసై ప్రాణాల మీదకు తెచ్చుకున్నారని సీపీ తెలిపారు. నగరంలో ఎవరైనా తీవ్ర సమస్యలతో బాధపడితే డి-అడిక్షన్ కేంద్రాలను అనుసరించాలని, సమస్య ఉంటే ఈగల్ టోల్ ఫ్రీ నెం.1972ను లేదా తన వాట్సాప్ నెం.7995095799ను సంప్రదించాలని సూచించారు. అనంతరం ఏయూ వీసీ జీపీ రాజశేఖర్, ఎన్.సి.బి. జోనల్ డైరెక్టర్ పంకజ్ కుమార్ ద్వివేదిలు యువతను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కవిత, ఐసీడీఎస్ పీడీ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అనంతుని దీపోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన సీపీ

**●ఏర్పాట్లపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం**

**●ప్రజలు కు ఎటువంటి ఇబ్బందులు కలిగిన ఉపేక్షించేది లేదన్న సిపి**

**పద్మనాభం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** ఈనెల 19 న జరగనున్న అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం కు సంబంధించిన ఏర్పాట్లను నగర పోలీసు కమిషనర్ శంఖబత్ర బాగ్చి మంగళవారం ఆలయం.. దిపోత్సవం ప్రాంతాల్లో పరిశీలించారు. తొలుత శ్రీ అనంత పద్మనాభస్వామి తొలి పావంచ దగ్గర ఏర్పాటులను క్షుణ్ణంగా పరిశీలించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం భక్తుల సంఖ్య ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్వామివారి దర్శనం చేసుకొని వెళ్లే దానికి అనుకూలంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పలు సూచనలు**

నవంబర్ నెలలో శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గలో జరిగిన తీవ్ర తొక్కిసలాట లో 10 మంది భక్తులు చనిపోయిన ఘటనను ఉదాహరణగా తీసుకొని, శ్రీ అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులకు తగు సూచనలు చేశారు. కొండమెట్లకు వెళ్లే మార్గం లో ఉన్న రోడ్డు వెడల్పు చిన్నదిగా ఉండడంతో తొక్కిసలాట జరిగే అవకాశం ఉందని, అందుకోసమనే స్వామివారి దర్శనం చేసుకున్న భక్తులు వేరే మార్గం గుండా వెళ్లడానికి తగు సూచనలు చేశారు. అంబులెన్స్ లు పెట్టడంతో సరిపోదని, అంబులెన్స్ లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని మండల వైద్యాధికారి కె లీలా ప్రసాద్ కు సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగేటట్లయితే అంబులెన్స్ వెళ్లే మార్గంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. అదేవిధంగా ఫైర్ ఇంజన్ కూడా అందుబాటులో పెట్టాలని సూచించారు. ప్రథమ చికిత్స కేంద్రంలో అవసరమైన అన్ని రకాల మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మెట్ల మార్గంలో కొండమీదకి వెళ్లే భక్తులకు ఎవరికైనా గుండె నొప్పి,మూర్ఛ రోగం లాంటివి వచ్చే పరిస్థితి ఎదురైనప్పుడు మెట్ల మార్గాన స్ట్రెక్చర్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. తొక్కిసలాట జరగకుండా ఉండేందుకు అనుకూలంగా అదనంగా అవసరమైన రోప్ పార్టీలను కూడా తీసుకోవాలని అధికారులకు సూచించారు.



**దీపోత్సవం ఏర్పాట్లపై తీవ్ర సంతృప్తి**

ఎంతో ఘనంగా నిర్వహించవలసిన దీపోత్సవం ఏర్పాటులను పరిశీలించిన సిపి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని ఏర్పాట్లను అసంపూర్తిగా విడిచిపెట్టారని నార్త్ ఏసిపి అప్పలరాజు పై మండిపడ్డారు. ముఖ్యంగా ఈ సంవత్సరం దీపోత్సవం కి హాజరయ్యే భక్తుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉండడంతో తొక్కిసలాట జరగకుండా తీసుకున్న జాగ్రత్తలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొండమెట్ల మార్గాన ఆనుకొని ఎండిపోయిన ఆకులు, చెత్త ఉండడంతో అగ్ని ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాటిని శుభ్రం చేయాలని ఆదేశించారు. ఉత్తరాంధ్ర నలుమూలల నుండి మాత్రమే కాకుండా వేరే ప్రాంతాల నుండి కూడా భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో తొక్కిసలాట జరగకుండా వీలైనంత ఎక్కువ ప్రాంతాన్ని భక్తులు నడవడానికి అనుకూలంగా శుభ్రం చేయించాలని అధికారులును ఆదేశించారు. ముఖ్యంగా నీల కుండీలు జంక్షన్ నుండి, విజయనగరం నుండి, తగరపువలస నుండి వచ్చే భక్తుల కోసం ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించిన సిపి తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరిచారు. సైనింగ్ బోర్డ్స్ అన్నీ కూడా ఇంగ్లీషులోనే రాశారని, ఇంగ్లీషు రాని భక్తుల పరిస్థితి ఏంటి అని అధికారులను ప్రశ్నించారు. సైనింగ్ బోర్డ్స్ అన్ని కూడా తెలుగులోనే ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మరీ ముఖ్యంగా పార్కింగ్ ప్రాంతాలను సరిగా చదును చేయలేదని, మొక్కలతో నిండిపోయి ఉందని, ఈ విధమైన ఏర్పాట్లతో దీపోత్సవం కు హాజరైన భక్తులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొనే పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. దీపోత్సవం కు చాలా తక్కువ సమయం ఉండడంతో త్వరత గతిన చెప్పినటువంటి మార్పులు చేర్పులు చేయాలని అధికారులకు తెలిపారు. మెట్ల మార్గాన కొన్నిచోట్ల వెలుతురు సరిగా లేకపోవడంతో సరిపడా లైట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధికారులందరూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భక్తులకు పూర్తి సహకారం అందిస్తారని ఆశిస్తున్నట్లు సీపీ తెలిపారు. అనంతరం ఘాట్ రోడ్ మార్గాన శ్రీ అనంత పద్మనాభ స్వామి గుడికి చేరుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు.




## సంబరంగా కార్తీక సమారాధన



**విజయనగరం టౌన్ నవంబరు 18, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం చివరి మంగళవారం కావడంతో పిక్నిక్ ప్రదేశాలు కిటకిటలా డాయి. ఆర్యవైశ్య సంఘం సుమారు 10 వేల మందితో సారిపల్లి గణపతి నీడ్ గార్డెన్స్‌లో ఉదయం 10 గంటల నుండి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు తరువాత ఆట పాటలతో, హౌసి, లక్కిడిప్ మొదలగు వినోద్ కార్యక్రమంలు నడుమ ఘనంగా కార్తీక వన సమారాధన జరిగింది. సంఘం గౌరవ అధ్యక్షులు కోలగట్ల వీరభద్రస్వామి హాజరయ్యారు. సంఘం అధ్యక్షులు రవ్వా శ్రీనివాస్, కార్యదర్శి కాపుగంటి రవి, కోశాధికారి ఆరిశెట్టి వేణుగోపాల్ కో చైర్మన్ కాపుగంటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల యజమానులకు నోటీసులు ఇవ్వండి

### – కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, నవంబర్ 28: మేజర్ న్యూస్ :** రోడ్లు పై విచ్చలవిడిగా పశువులను విడిచి పెడుతున్న యజమానులకు నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు మంగళ వారం కమిషనర్ ఎల్.రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మున్సిపల్ మార్కెట్, గౌడ వీధి, ఎన్టీఆర్ బొమ్మ, రామ టాకీస్ రోడ్డు మరియు బలిజిపేట రోడ్డు ఏరియాలలో పర్యటించారు. అనంరం గౌడ వీధి ఏరియాలో పశువుల పెంపకం దారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ మార్కెట్ ను పరిశీలించి ప్రతిరోజు బ్రష్షింగ్ చేయించాలని, కాంపాక్టర్ బిన్లు వచ్చేవరకు ట్రాక్టర్ ద్వారా చెత్తలను ఎత్తివేయించాలని ఆదేశించారు. రామ టాకీస్ రోడ్డులో ఖాళీ స్థలంలో ఉన్న చెత్తలను ఏరి వేయించాలని ఆదేశించారు. బలిజిపేట రోడ్డు ఏరియాలో త్రాగునీటి సరఫరా పరిశీలించి సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

## మొక్కజొన్న కొనుగోలుకు ప్రతిపాదనలు

### – జిల్లా మార్క్ఫెడ్ మేనేజర్ వెంకటేశ్వరరావు



**భోగాపురం, నవంబర్ 18: మేజర్ న్యూస్ :** జిల్లాలోని మొక్కజొన్న కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చిన వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని జిల్లా మార్క్ఫెడ్ మేనేజర్ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం భోగాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్.ఎస్.కె ల ద్వారా గాని, ఎఫ్.పి.ఓ, పి.ఐ.సి.ఎస్ ల ద్వారా కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొక్కజొన్న రైతులకు పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందని ఎవరు అధైర్య పడొద్దన్నారు. అలాగే ఇప్పటికే చాలా ప్రాంతాల్లో దళారులు మొక్కజొన్న వ్యాపారుల వద్ద మోసపూరితమైన మాటలు చెప్పి కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం అందిందని, ఎవరు కూడా దళారులను నమ్మొద్దని సూచించారు. దగా చేసే దళారులపై ప్రత్యేక నిఘా పెట్టామని ఎవరిని క్షమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవణమ్మ, ఎంపీడీవో స్వరూపారాణి పాల్గొన్నారు.

## కెల్ల శివాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న బొత్స అనూష



**గుర్ల,నవంబర్18మేజర్ న్యూస్ :** కెల్ల గ్రామంలోఉన్న శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ కుమార్తె అనూష మంగళవారం హాజర య్యారు. కార్తీకమాసం సందర్భంగా గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు గ్రామ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ,గ్రామస్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కాసేపు భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు.తరువాత మండల నేతలు కార్యకర్తలతో కాసేపు ముచ్చటించారు. మండల విషయాలని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి,రాజాం నియోజకవర్గ పరిశీలకులు కే.వి సూర్యనారాయణ రాజు, బెల్లాన బంగారు నాయుడు,తోట తిరుపతిరావు, జమ్ము స్వామి నాయుడు, మధుసూదన్, గ్రామ ముఖ్య నాయకులు, గ్రామ సర్పంచ్, వైస్ సర్పంచ్ కొంచాడ ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవల నాణ్యతపై రాజీ ప్రసక్తే లేదు

### జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

**బొబ్బిలి, నవంబర్ 18 : మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మంగళవారం బొబ్బిలి మండలం పారాది గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, సౌకర్యాలు, రికార్డు నిర్వహణపై ఆరా తీశారు.





తనిఖీలో భాగంగా, మంగళవారం మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంలో టమాట పప్పు వండవలసి ఉన్నప్పటికీ అది తయారు చేయకపోవడం గుర్తించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నిర్లక్ష్యానికి బాధ్యురాలైన అంగన్వాడి వర్కర్ ను తక్షణ చర్యగా సస్పెండ్ చేయాలని ఆదేశించారు.అదేవిధంగా, గత మూడు రోజులుగా అంగన్వాడి కేంద్రంలో హాజరు నమోదు చేయకపోవడం పట్ల కూడా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత సీడీపీఓ కు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో అంగన్వాడీ సేవల నాణ్యతపై ఎలాంటి రాజీ లేదని, పిల్లల ఆరోగ్యం మరియు పోషకాహారంపై నిర్లక్ష్యాన్ని అసలు సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కాసేపు సరదాగా గడిపి పిల్లలతో ముచ్చటించారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

# ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన



**బొబ్బిలి, నవంబర్ 18, మేజర్ న్యూస్ :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు ద్వారా అమ్మేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. బొబ్బిలి పట్టణంలో ఉన్న పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని" గౌరవ శాసనసభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన మాట్లాడుతూ,రైతులు తమ ధాన్యాన్ని దళారులకు కాకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు సకాలంలో డబ్బులు అందక ఎన్నో కష్టాలు పడ్డారని, పందులు, పందికొక్కులు బారిన పడకుండా ధాన్యాన్ని కాపాడుకునే పరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత, ధాన్యం మిల్లులకు వెళ్ళేలోపే రైతుల అకౌంట్ లో డబ్బులు వేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. గత ఏడాది కంటే, ఈ సంవత్సరం రైతులకు ప్రోత్సాహకం ఎక్కువ ఉంటుందని, సమర్ధవంతమైన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతిబాటలో నడుస్తుందని అన్నారు. అలాగే, మళ్లీ ఈ నెలలో మరొక తుఫాను వచ్చే సూచనలు ఉన్నందున రైతులంతా అప్రమత్తంగా ఉండి, తమ పంటకు సంబంధించిన కోతలను పూర్తిచేసుకోవాలని, అదేవిధంగా బడిపలను దృఢంగా వేసుకోవాలని సూచించారు.విశాఖలో జరిగిన %జ××% సమ్మిట్ వలన మన రాష్ట్రానికి ఎంత గొప్ప భవిష్యత్తు లభించబోతుందో అనేది ఒక సూచిక అని తెలిపారు. హైదరాబాదు వంటి మహానగరానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపుతెచ్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడు ది అని, మళ్ళీ ఇప్పుడు అలాంటి సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యత చేపట్టారని, వారికి తోడుగా నిజాయితీకి మారుపేరు అయిన డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ , పనినే దైవంగా భావించే శ్రీ నారా లోకేష్ ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో మన రాష్ట్రాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లి, యువతకు బంగారు భవిష్యత్తు కల్పిస్తారని తమకు పూర్తి విశ్వాసం ఉందనిలి అన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ శ్రీ రౌతు రామ్మూర్తి, బొబ్బిలి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ శ్రీ గిరడ అప్పలస్వామి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీ బేతనపల్లి శ్రీరామ్మూర్తి, బొబ్బిలి తహశీల్దార్ శ్రీ ఎం.శ్రీను, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ, బాడంగి మండల టీడీపీ అధ్యక్షులు శ్రీ తెంటు రవి, బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రీ ముగడ అనిల్, బీజేపీ నాయకులు శ్రీ జాగాన త్రినాథ, గోపాలరాయుడు పేట ఛానల్ కమిటీ చైర్మన్ శ్రీ నాగిరెడ్డి రామారావు, మాజీ ఎంపీపీ శ్రీ బొంతు త్రినాథ, బొబ్బిలి పట్టణం టీడీపీ అధ్యక్షులు శ్రీ గెంబలి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# తప్పుడు కేసులు పెట్టగలరు... కానీ.. ప్రజాగ్రహాన్ని కట్టడి చేయలేరు...!

- శాంతియుత నిరసన ర్యాలీ పై అక్రమ కేసులు పెట్టడం రాజ్యాంగ విరుద్ధం..
- పోలీసువారు వెంటనే అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలి
- నరసన్నపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద...
- ఎస్సీ విభాగం నాయుకులు ఆధ్వర్యంలో నిరసనలు..



**నరసన్నపేట, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వం పై అన్నీ వర్గాలు నుండి నిరసనలు వెల్లువెత్తుతున్నాయని... మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ యువ నాయకులు కృష్ణ చైతన్య పిలుపుతో ప్రజాగ్రహా జ్వాలలు కట్టలు తెంచుకుని అన్ని వర్గాల వారు శాంతియుత నిరసన ర్యాలీలో పాల్గొన్నాని... నిరసన ర్యాలీ విజయవంతం కావడంతో కూటమి ప్రభుత్వ నాయకులకు ఈ విషయం మింగుడు పడడం లేదని అందుకే యువ నాయకులు కృష్ణ చైతన్య దూకుడు కి అడ్డుకట్ట వేయాలని.. కూటమి ప్రభుత్వం పోలీసులు ముసుగులో అక్రమ కేసులు నమోదు చేయించారని నరసన్నపేట ఎస్సీ విభాగం నాయకులు తీవ్రంగా ఆరోపించారు. మంగళవారం నరసన్నపేట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని తప్పుడు కేసులు నమోదు చేయగలరు గాని.. అన్ని వర్గాల నుండి వస్తున్న ప్రజాగ్రహ జ్వాలను మాత్రం కట్టడి చేయలేరనే విషయం గుర్తించాలన్నారు. ఒక్క పిలుపుతో నిరసన బైక్ ర్యాలీని విజయవంతం చేసిన యువ నాయకులు కృష్ణ చైతన్య ను ఎలాగైనా కట్టడి చేయాలన్న ఉద్దేశంతోనే కూటమి నాయకులు పోలీస్ యంత్రాంగం చే అక్రమ కేసులు నమోదు చేశారని వీర అన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపడం రాజ్యాంగం కల్పించిన హక్కని.. తప్పుడు విధానాలతో హక్కులను అరించడం రాజ్యాంగ విరుద్ధమని వీరు ఆక్షేపించారు. ఇప్పటికైనా శాంతియుత నిరసన ర్యాలీపై నమోదు చేసిన అక్రమ కేసులు ఉపసంహరించాలని వీరు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ డైరెక్షన్లో జరుగుతున్న తప్పుడు విధానాలకు... పోలీసు యంత్రాంగం పావులు కావద్దని వీరు హితువు పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎస్సీ అనుబంధ విభాగం అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు,మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కోటిపల్లి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు నవిరి పోతయ్య, నాగవంశపు డేవిడ్, కోరుకొండ శంకర్, మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పల్లి గోపాల్ దివ్వవలస త్రినాథ తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సు ప్రభుత్వ ధ్యేయం

**: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

పలాస, నవంబర్ 18, మేజర్ న్యూస్: అందరి ఆకలిని తీర్చే రైతన్నల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పలాస ఎమ్మెల్యే గౌత శిరీష స్పష్టం చేశారు. పలాస మండలం రెంటికోటలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతే రాజు అనే నినాదానికి కట్టుబడి ఉందని అన్నారు.రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలో జరిగిన ఇబ్బందులు మరలా పునరావృతం కాకుండా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.గడిచిన వైసీపీ ప్రభుత్వం అన్నదాతలకు ఏటా 13 వేల రూపాయలు అందజేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా 20వేల రూపాయలు అందజేస్తుందని అన్నారు.రాష్ట్రంలో 46 లక్షల 20వేల మంది రైతుల ఖాతాలలో అన్నదాత సుఖీభవ పథకం జమ చేయడం జరుగుతుందన్నారు.గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రెంటుకోట గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి, ఏవో, పలాస తాసిల్దార్ కళ్యాణ చక్రవర్తి,ఎంపీడీవో వసంత కుమార్,పలాస పిఎసిఎస్ అధ్యక్షుడు వంకల కూర్మారావు, హెరియా మోహనరావు, పీరికట్ల విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు, తమ్మినాన. గంగారాం, గురుటి సూర్యనారాయణ, దువ్వాడ సంతోష్, శ్రీ హర్ష, కే ఢిల్లీ రావు, రాంబాబు, కృష్ణారావు తో పాటు స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# అటవీ భూముల్లో అక్రమ నిర్మాణం..!



**నరసన్నపేట, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం గుప్పెడుపేట పంచాయతీ చిన్న కొవిరిపేట అటవీ భూముల్లో అక్రమ ఇంటి నిర్మాణాన్ని అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన ఒకరు అటవీ భూముల్లో అక్రమ నిర్మాణం చేపడుతున్నారనే ఫిర్యాదు మేరకు పరిశీలించిన అధికారులు ఎటువంటి నిర్మాణము చేపట్టవద్దని నిర్మాణదారులను హెచ్చరించారు పని నిలుపుదల చేయాలని రెండు రోజుల క్రితం ఆదేశించారు. ఒక్కరోజు మాత్రమే పని నిలుపుదల చేసిన ఆక్రమణదారులు మరుసటి దినము నుండి ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నారు. అటవీ శాఖ అధికారులు కానీ గ్రామపంచాయతీ అధికారులు కానీ పనులు నిలుపుదల చేసేందుకు ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు. విలువైన ప్రభుత్వ అటవీ భూమి అన్యాక్రాంతమవుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రతి గ్రామపంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలి



**మెలియాపుట్టి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** సారవకోట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్, ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులకు ఎస్డీజీ గోల్స్ థీమ్ 5 పై మంగళవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మో పి .నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామ పంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు చేయవలసిన పనులు తదితర అంశాల గురించి శిక్షణ కార్యక్రమంలో వివరించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి అధికారులు సర్పంచులు కార్యదర్శులు పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.




# ప్రతి ధాన్యపు గింజ కొంటాం

**: ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి**



**నరసన్నపేట, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం,చల్లవానిపేట కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోకుండా,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.ధాన్యం కొనుగోలులో తేమశాతం, తూకాలను స్థానిక టెక్నికల్ అసిస్టెంట్ సాయంతో సరిచూసుకోవాలని రైతులకు సూచించారు.రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తారని తెలిపారు.ప్రతి రైతుకు కనీస మద్దతు ధర తక్షణమే అందించేలా ఎటువంటి విధాన పరమైన జాప్యాలు లేకుండా చూసుకోవాలని ఎలక్షన్ తో రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు వరి ధాన్యం సేకరణకు మొదలుపెట్టిందని తెలిపారు.ఈ సీజన్‌లో 51 లక్షల టన్నుల వరి ధాన్యాన్ని సేకరించాలని రాష్ట్రం ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ ప్రక్రియ కోసం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అంతటా 3,013 రైతు సేవా కేంద్రాలు, 2,061 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. నాణ్యతా ప్రమాణాల ఆధారంగా పారదర్శకంగా, ఇబ్బంది లేని విధంగా రైతుల నుండి ప్రతి వరి గింజను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.అమ్మకం జరిగిన 48 గంటల్లోపు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు జమ వుతాయని అన్నారు. గన్నీ బ్యాగులు, తేమ పరీక్ష యంత్రాలు, రవాణా సౌకర్యాలతో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన , సర్పంచ్లు ,ఎంపీటీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, తహశీల్దార్ ,ఎంపీడీవో ,వ్యవసాయ శాఖ అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన..



**శ్రీకాకుళం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గ రూరల్ మండలం వాకలవలస గ్రామంలో 5 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నుంచి కోనేరు వరకు సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు గొండు శంకర్ ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ముకళ్ళ శ్రీనివాసరావు , జామి నాగరాజు, పేడాడ రామారావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు ప్రజలంతా కలిసి పనిచేయాలి

- విశాఖలో అమలవుతున్న విధానాలు ఆదర్శం
- పనిచేసే స్థలంలో కూడా మహిళలకు బద్రత కల్పించాలి
- రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ

**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 18, మేజర్న్యూస్:** మహిళ భద్రతకు ప్రజలంతా కలిసి పనిచేయాలి. మహిళల భద్రత కల్పన కేవలం ఒక వ్యక్తిపైన వ్యవస్థపైన ఆధారపడి ఉండదని, వారి భద్రతకోసం అందరూ సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఏయూలో మంగళవారం మద్యాహ్నం సస్టైనింగ్ విమెన్ సిఫ్టీ బెంచ్మార్కింగ్ విశాఖప ట్నంమ్స్ సక్సస్ అండ్ ఫ్యూచర్-ప్రూఫింగ్ గవర్నెన్స్ అంశంపై రాష్ట్ర మహిళా కమీషన్, ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో



ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో మహిళా భద్రతపై నిర్వ హించిన నారీ 2025 ఇండెక్స్లో జాతీయ స్థాయిలో విశాఖ నగరం ప్రథమ స్థానంలో నిలచిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.విశాఖ నగరం మహిళా భద్రతకు ఎంతో సురక్షితంమైన నగరంగా నిలవడం పట్ల ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం విశాఖ ఎంతో సేఫ్ సిటీ అని అనేక సందర్భాలలో చెప్పారన్నారు. మహిళా బద్రత కోసం విశాఖలో అమలు చేస్తున్న విధానాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా బద్రత ఒక చర్చించే అంశం కాదని, అనేక మంది మహిళల బాధ దాని వెనుకు ఉంటుంద న్నారు. విశాఖకు నేడు జాతీయ స్థాయిలో లభించిన ఈ గౌరవం ఎంతో గర్వకారణమైన విషయమని. భవిష్యత్తులో సైతం ఇదేవిధమైన వ్యవస్థను అమలు చేసే విధంగా విధానాలు ఉండాలన్నారు. అధికారులను నేరుగా చేరుకుని ఫిర్యాధు చేసే భరోసా మహళలకు కల్పించడం ఎంతో అవసర మని, ఇది వారికి ఎంతో ధైర్యాన్ని కలిపిస్తుందన్నారు. అత్యుత్తమ విధానాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. నేడు విశాఖ మహిళలకు సురక్షిత నగ రంగా నిలవడం వెనుక అధికారుల కృషి, వారు తీసుకుంటున్న చర్యలు ఎంతో దోహదప డ్డాయన్నారు. పోష్ చట్టం, ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటి (ఐసిసి) లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం, పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు. ఈ దిశగా జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో పనిచేయాలన్నారు. ఐసిసిలో అంతర్గత సభ్యులతో పాటు, బయల వ్యక్తుల ను సభ్యులుగా ఏర్పాటు చేయడం ఎంతో మంచిదన్నారు. యుక్తవయస్సులో ఉన్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలని చెబుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న పలు స మస్యలను వివరించారు.జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ బద్రత అంటే కేవలం శారీరక బద్రత అందించడమే కాదని, సామాజిక, ఆర్ధిక, ఆరోగ్య బద్రత కూడా కల్పించడం ఎంతో అవసరమ న్నారు. విద్యతోనే ప్రతీ మహిళకు పూర్తి స్థాయిలో బద్రత, భరోసా లభిస్తాయన్నారు. ప్రతీ చిన్నారి పాఠశాలకు వెళ్లే విధంగా చూడటం, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించే విధంగా చూడాల్సిన అవసరమన్నారు. శిశుమరణాలు తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. చట్టపర మైన న్యాయ సహాయం అందించడం కూడా బద్ధతలో భాగమేనన్నారు. వృద్ధులను గౌర వంగా జీవించే విధంగా పెన్షన్ చేస్తోందన్నారు. యువతను, ముఖ్యంగా అబ్బాయిల పెంప కంలో ఎంతో బాధ్యతగా తల్లదండ్రులు ఉండాలన్నారు. మహిళలను గౌరవించడం వారికి నేర్పాలన్నారు. మహిళా సాధికారతకు ముందడుగు వేసే విధంగా స్త్రీ శక్తి పథకం నిలుస్తోంద న్నారు. వన్ స్టాప్ సెంటర్లు ఏర్పాటు చేసామని, మహిళలు ఎదుర్కొనే ఎటువంటి సమస్యనైనా ఇక్కడ తగిన సూచనలు, సలహాలు, సహాయం అందించడం జరుగుతుందన్నారు. వ ర్కింగ్ విమెన్స్ హాస్టల్స్ను మూడు ప్రాంతాలలో రూ. 150 కోట్ల వ్యయంతో నిర్మించడం జ రుగుతోందన్నారు.ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ మహిళావిద్యార్థినులకు బద్రత కల్పించే విధంగా ఏయూలో తొలిసారిగా మహిళా సెక్యూరిటీ గార్డ్ని నియమించామన్నారు. ఆరోగ్య వంతమైన సమాజం మహిళా బద్ధతతోనే సాకారం అవుతుందన్నారు. మహిళా గ్రీవెన్స్ సెల్ ఏయూ క్యాంపస్తో పాటు, అనుబంధ కళాశాలలకు సైతం సేవలు అందిస్తోందన్నారు. విద్యార్థి విభాగంలో ప్రత్యేకంగా అసోసియేట్ డీన్గా మహిళను నియమించడం, మూడు కీలక మైన డీన్ పదవుల్లో, ఏయూ క్యాంపస్ లోని మూడు కళాశాలలకు ప్రిన్సిపాల్స్ గా మహిళల ను నియమించి ఏయూలో వీరికి సంపూర్ణ ప్రోత్సాహం అందించడం




జరుగుతోందన్నారు. సీఫ్ క్యాంపస్ గా ఏయూను నిలుపుతున్నామన్నారు. త్వరలో ఒక అధ్యయనం చేసి పాలసీ డాక్యుమెంట్ తయారు చేసి ప్రభుత్వానికి అందిస్తామన్నారు. మహిళలు మౌనాన్ని వీడి స్వేచ్ఛగా తమ సమస్యను, సవాళ్లను వెల్లడించాలన్నారు.పోలీస్ కమీషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ ప్రతీ కార్యాలయంలో మహిళల బద్రత కల్పించే ప్రత్యేక కమిటీలు ఏర్పాటు కావాలన్నారు. తద్వారా పాష్ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలే పోలీసులకు కళ్లు, చెవులుగా నిలుస్తున్నాయన్నారు. నగరంలో శాంతి బద్రతల సమస్యలు వస్తాయని, విఘాతం క లుగుతుందని అనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మహిళలు పోలీసు స్టేషన్ కి వెళ్లడానికి కొంత ఆలోచిస్తారని, అందుకే ప్రత్యేకమైన ఫోన్ నంబర్ అందించి ఎప్పుడైనా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పించామన్నారు. ఆన్ లైన్ నేరాలు, వేధింపులు మహిళలపై అధికంగా జరుగుతున్నాయన్నారు. మహిళలు ఆర్ధికంగా బలోపేతం కావాలన్నారు. సమస్య ఎదురైన సందర్భాలలో ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు.దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఏ. పల్లవి సదస్సు నిర్వహణ, ప్రాధాన్యతను వివరించారు. మహిళా బద్రతకు తమ నిబద్దతను చాటే విధంగా ఈ కార్యక్రమం నిలుస్తుందన్నారు. ఇది కేవలం ఒక నగరానికి లభించిన గుర్తింపే కాదని, రాష్ట్రానికి లభించిన గౌరవమన్నారు. ముందుగా దుర్గాబాయి దేశముఖ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అతిధులకు జ్ఞాపికలు బహూకరించి, సత్క రించారు. కార్యక్రమంలో ఏయూ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధికారులు, ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ కార్మికులకు వస్త్రాల పంపిణీ చేసిన కార్పొరేటర్

- పారిశుద్ధ్యకార్మికుల సేవలు వెలకట్టలేనివి
- జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు.. కార్పొరేటర్ మొల్లి హేమలత



**మధురవాడ, నవంబర్ 18, మేజర్న్యూస్:** జీవీఎంసీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత కొనియాడారు. నగర పరిశుభ్రత కోసం వారు పడుతున్న కష్టం అసాధారణమైనదని ఆమె పేర్కొన్నారు. మంగళవారం, జీవీఎంసీ 5వ వార్డ్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జీవీఎంసీ అందించిన వస్త్రాల పంపిణీ కార్యక్రమాన్ని మధురవాడ స్వతంత్ర నగర్ వార్డు కార్యాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ హేమలత కార్మికులకు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులకు 3 చీరలు, 3బ్లౌజ్లు మరియు పురుష కార్మికులకు 3యూనిఫారాలు, 3టవల్స్ చొప్పున పంపిణీచేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ జీవీఎంసీ కార్మికులు మరింత ఉత్సాహంగా తమ సేవలను అందించేందుకు ఈ వస్త్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు మొల్లి లక్ష్మణరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ కాకర శ్రీనివాస్, వార్డ్అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ,ఈగల రవికుమార్,ఎండ అప్పారావు, జోగేశ్వరపాత్రో, కొత్తల శ్రీనివాసరావు,చలమూరి శ్రీనివాసరావు,గురయ్యా రెడ్డి,సుబ్బరాజు,సకల ప్రసాద్,రాగతి రాజు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పర్యటించిన పిళ్ళా వెంకటరావు



**మధురవాడ, నవంబర్ 18, మేజర్న్యూస్:** 7వవార్డు పరిధి మల్లయ్య పాలెంలో ప్రజా సమస్యల విషయమై టీడీపీ నేతలు పర్యటించారు. ఈ పర్యటనలో రాష్ట్ర టీడీపీ వాణిజ్య విభాగ కార్యదర్శి పిళ్ళా వెంకటరావు పాల్గొన్నారు. 7వ వార్డు కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ ఆదేశాల మేరకు మంగళవారం ఈ కార్యక్రమం 7వవార్డ్ టీడీపీ అధ్యక్షులు కానూరి అచ్చుత రావు నిర్వహించారు. ఈ పర్యటనలో కాలువలు రోడ్లు త్రాగు నీరు మరియు వీధి లైట్లు సమస్యల కోసం ఆయ సంబంధిత అధికారులు పాల్గొని పర్యటించారు. నూతన వేసిన సీసీ రోడ్లను పరిశీలించారు. మల్లయ్య పాలెంలో సమస్యల పరిస్తితులను చూసి తక్షణమే సమస్యలను పరిష్కరించెవిధంగా చూడాలని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిళ్ళా వెంకటరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొల్లి చిరంజీవి, కలివెలుపు బుజ్జి, జీవీఎంసీ 7వ వార్డు వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటిలో నీటి నాణ్యతా పరీక్షలు నిత్యం నిర్వహించాలి

- నీటి పంపింగ్ స్టేషన్ల నిర్వహణను మెరుగుపరచండి
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, నవంబర్ 18, మేజర్న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల అన్ని నీటి సరఫరా పంపింగ్ స్టేషన్ల నిర్వహణను మెరుగుపరచాలని, ప్రజలకు నిత్యం అందిస్తున్న తాగునీటి సరఫరా లో నీటి నాణ్యతా పరీక్షలు పంపింగ్ స్టేషన్లలో నిత్యం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ నీటి సరఫరా ఇంజనీర్లకు కమిషనర్ ఆదేశించారు. మంగళవారం ఆయన జోన్ - 6 గాజువాక సుందరయ్య కాలనీ లో గల 10 ఎమ్. జి . డి .కెపాసిటీ పంపింగ్ స్టేషన్ ను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.వి.వి.సత్యనారాయణ రాజు, జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్.శేషాద్రి లతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా పంపింగ్ స్టేషన్ అంతా కలియతిరిగి స్కాడా ( సూపర్వైజరి కంట్రోల్ అండ్ డాటా అక్విజిషన్ ) స్టేషన్ , పంపు ఆపరేషన్ సిస్టం, పవర్ కంట్రోల్ రూమ్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, వాటర్ సప్లై పంపింగ్ స్టేషన్ మ్యాప్ లను పరిశీలించిన అనంతరం 10 ఎమ్.జి.డి .కెపాసిటీ పంపింగ్ స్టేషన్ కు చేరుతున్న నీరు కెపాసిటీ, ఫిల్టర్ అనంతరం విడుదలవుతున్న నీటి కెపాసిటీ, వాటి నాణ్యత , గాజువాక తాగునీటి సరఫరా ప్రక్రియ తదితర వివరాలను పిపిటి ద్వారా ఇంజనీరింగ్ నీటి సరఫరా అధికారుల వివరించగా కమిషనర్ క్షుణ్ణంగా వాటిని పరిశీలించి పలు విషయాలపై చర్చించారు . ప్రజలకు నిత్యం అందించే నీటి సరఫరా కు సంబంధించి అన్ని పంపింగ్ స్టేషన్ల లో నీటి నాణ్యతా పరీక్షలు నిర్వహిస్తూ నీటి నాణ్యతా ప్రమాణాలను నిత్యం పాటించేలా చర్యలు ఇంజనీర్లు చేపట్టాలన్నారు . నీటి నాణ్యత పరీక్షలను స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ( ప్రామాణిక ఆపరేటింగ్ విధానం) పద్ధతిలో చేపట్టాలని ,నిత్యం శాంపిల్స్ జరపాలని, ల్యాబ్ లకు పంపించాలని సంబంధిత రికార్డులో ఆయా



వివరాలను నమోదు జరిగేలా చర్యలు చేపట్టాలని నీటి సరఫరా విభాగం ఇంజనీర్లకు కమిషనర్ ఆదేశించారు. పంపింగ్ స్టేషన్ల నిర్వహణలో చేపడుతున్న అన్ని ప్రక్రియలను తెలుసుకునేందుకు వార్డు ఎమినిటీస్ కార్యదర్శులకు శిక్షణను ఇచ్చి వారికి నీటి సరఫరా నిర్వహణ ప్రక్రియలో పూర్తి అవగాహనను కల్పించాలన్నారు.




## స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు నూకాలమ్మ ఆలయ పనుల పర్యవేక్షణ

- నిర్మాణంలో నాణ్యత లోపించకూడదు
- మేస్త్రీలకు సూచనలు చేసిన ఆలయ కమిటీ ఛైర్మన్ కోరుప్రోలు శ్రీనివాస్



**నర్సీపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు స్థానిక నూకాలమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులను మంగళవారం ఆలయ కమిటీ ఛైర్మన్ కోరుప్రోలు శ్రీనివాస్, కమిటీ సభ్యులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను పర్యవేక్షించిన ఆయన, మేస్త్రీలకు పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం కోరుప్రోలు శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. గతంలో 2019లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ఆలయ శంకుస్థాపన జరిగిందని, ఆ సమయంలో అయ్యన్నపాత్రుడు కుటుంబం అమ్మవారి ఆలయానికి రూ. 10 లక్షలు విరాళంగా అందజేశారని గుర్తు చేశారు. అయితే గత ప్రభుత్వం హయాంలో ఆలయ నిర్మాణం అస్తవ్యస్తంగా జరిగిందని, నాణ్యత లేని సిమెంట్, ఇటుకలతో వాస్తు లేకుండా నిర్మించారని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా గతంలో పనులు జరిగాయని విమర్శించారు. సీఎంఆర్ సంస్థ వారు ఇచ్చిన 10 లక్షల రూపాయలకు లెక్క పత్రం లేకుండా గత ప్రభుత్వం పాలకులు నిధులు కాజేశారని ఆరోపించారు. ప్రస్తుతం స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవతో, మరల వారి కుటుంబ సభ్యులు 10 లక్షల రూపాయలు విరాళం అందజేసి 40 లక్షల రూపాయలు దేవదాయ శాఖ వారి నుండి నిధులు సమకూర్చారు అని తెలిపారు. స్పీకర్ గారి ఆదేశాల మేరకు కొత్త కమిటీ పర్యవేక్షణలో ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా, పటిష్టంగా ఆలయాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. అమ్మవారి రాబోయే కొత్త అమావాస్య పండుగ నాటికి ఆలయ నిర్మాణం పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ దాడి శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు డాబాల శ్రీను, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓ ఆదేశాలతో ఉపాధ్యాయుడు సస్పెన్షన్...

**అనకాపల్లి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** జిల్లాలోని బుచ్చయ్యపేట మండలం కే.పి అగ్రహారం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల నందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న పి ఉమామహేశ్వర రావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారిచేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అతను భార్య ఆత్మహత్య కారణంగా ఈ నెల 13 న బుచ్చయ్యపేట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపారని, అరెస్ట్ చేసి 48 గంటలు దాటుతున్న కారణంగా సంబంధిత మండల విద్యాశాఖ అధికారి ఇచ్చిన నివేదికను ఆధారాన్ని బట్టి సదరు ఉపాధ్యాయుడుని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాల అక్రమ రవాణా దుర్వినియోగంపై సైకిల్ ర్యాలీ



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** అక్రమ రవాణా మరియు దుర్వినియోగం పై పోలీసుల శాఖ వారు విద్యార్థులకు అవగాహన కల్పించు కార్యక్రమం లో భాగంగా డి ఐ జి ఆఫ్ పోలీస్ వినూత్న .ఆలోచనతో పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు పోలీస్ వారు సైకిల్ యాత్రకార్యక్రమం మంగళవారం పట్టణ ప్రాంతానికి విచ్చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన మాదకద్రవ్యాల వ్యతిరేకత అవగాహన సదస్సు కు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు, సైకిల్ యాత్రలో పాల్గొన్న పోలీసు సిబ్బందికి అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఐదు జిల్లాలకు అవగాహన కల్పించే విధంగా ఇటువంటి మంచి కార్యక్రమం ఏర్పాటుచేసిన డీఐజీ కి అభినందన తెలుపుతూ ఇటువంటి కార్యక్రమం పోలీసు కార్యక్రమం కాకుండా సామాజిక బాధ్యత గా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డ్రగ్స్ అలవాటుకు గురు కాకుండా తల్లిదండ్రులు అలాగే తోటి విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని లేదంటే భవిష్యత్తు తరానికి ఇది చెడు వ్యసనంగా మారుతుందని అన్నారు. పిల్లలు డ్రగ్స్, మాదకద్రవ్యాల అలవాటు వల్ల తల్లిదండ్రులు రోడ్డున పడుతున్నారు ఒకరి నుంచి ఒకరు ఈ విచ్చలవిడితనం విస్తరిస్తుందని, గత ఐదు సంవత్సరాల ప్రభుత్వంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగం జరిగిందని, అధికారులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు సామాజిక మరియు సంయుక్తంగా, సమిష్టిగా బాధ్యతగా తీసుకుంటే మాదకద్రవ్యాల వినియోగం అరికట్టడంలో విజయవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం స్థానిక అనకాపల్లి బెల్లం మార్కెట్ నుంచి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు సుమారు 1000 మంది విద్యార్థులు తో మరియు పోలీసు వారి సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ న్, జిల్లా ఎస్పీ సిన్హా, డి.ఎస్.పి శ్రావణి, మరి ఇతర పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణం నడిబొడ్డున భారీ ఆక్రమణ

- కోట్లాది రూపాయల కాలువ స్థలం దర్జాగా కబ్జా
- మాయమైపోతున్న 42 అడుగుల కాలువ
- మామ్ముళ్ల మత్తులో జీవీఎంసీ అధికారులు





**- జోన్ కమిషనర్ చర్యలు తీసుకోగలరా?**

**అనకాపల్లి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** పట్టణం నడిబొడ్డున జీవీఎంసీ స్థలం దర్జాగా కబ్జా జరుగుతుంది. ప్రభుత్వ స్థలం ఏళ్ల తరబడి ఆక్రమణకు గురవుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న చర్చ ప్రజల మధ్య నడుస్తుంది. జీవీఎంసీ అనకాపల్లి జోన్ ఆధికారులు మామ్ముళ్ల మత్తులో తూలుతున్నారా?

**- మరెందుకు చర్యలు తీసుకోవడం లేదు ?**



జీవీఎంసీ కార్యాలయ ఆవరణ నుంచి మొదలైన ఈ ఆక్రమణల పర్వాన్ని ఓసారి పరిశీలిస్తే. అనకాపల్లి జీవీఎంసీ జోన్-7 కార్యాలయం ఆనుకుని ఊర్ల కాలువ ( ఎల్లయ్య గ్రోయిన్ లోని ఒక పాయ) అనకాపల్లి, ఉమ్మలాడ ప్రాంతాలలో సుమారు 1700 ఎకరాల సాగు విస్తీర్ణంలో పంట పొలాలకు నీరు అందిస్తూ ఉండేది. తుమ్మపాల నుంచి ఎల్లయ్య గ్రోయిన్ ప్రారంభంకాగా దాని నుంచి ఒక పాయగా వేల్పులవీధి సీతారామ కల్యాణ మండపం వద్ద విభజించబడి జీవీఎంసీ కార్యాలయం పక్కన నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల భూములకు సాగు నీరందిస్తూ ఉమ్మలాడ పంట పొలాలకు ప్రవహిస్తూ నీరందించేది. కాగా ఈ కాలువ ఆధునీకరణ నేపథ్యంలో ఇరిగేషన్ పరిధి నుంచి అనకాపల్లి జీవీఎంసీ అధికారులకు అప్పగించారు. వెనువెంటనే జీవీఎంసీ కార్యాలయం పక్క నుంచి కాలువను సమీపంలో ప్రవహిస్తున్న ఎల్లయ్య గ్రోయిన్ కు మళ్లించేసి కార్యాలయ పరిసరాల్లో కాలువను కప్పివేసి మొక్కలు నాటడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు ఊర్ల కాలువ స్థలం పర్యవేక్షణ భాధ్యతలు ఏళ్ల తరబడి మరుగున పడేశారు. ఫలితంగా ఇష్టానుసారం ఆక్రమణలు జరిగి 41 అడుగుల కాలువ వెడల్పు నేటికి 10 అడుగుల కూడా లేకుండా కుచించుకుపోయింది. గతంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంలో భాగంగా ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ లో చిరంజీవి బస్టాప్ పక్క నుంచి రాజా థియేటర్ పక్కకు రింగ్ రోడ్డు నిర్మాణం జరపాలని అప్పటి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం కూడా చేసింది. తర్వాత ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం, పురపాలక సంఘం కాస్తా జీవీఎంసీ లో విలీనం కావడంతో ఈ ప్రపోజల్ కాస్తా అటకెక్కింది. ఈ తరుణంలో జీవీఎంసీ అధికారులు ఈ స్థలాన్ని కాలువకు ఇరుపక్కలా ఉన్న వారికి గజాల చొప్పున బేరం పెట్టేసారు. ప్రస్తుత కమిషనర్ అయినా ఈ అంశంపై దృష్టిసారించి ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

# నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల

- జిల్లాలో 2,42,480 మంది రైతులకు వర్తింపు
- జిల్లావ్యాప్తంగా రూ.158.4 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం కింద జిల్లావ్యాప్తంగా రూ.158.4 కోట్ల నిధులు 2,42,480 మంది రైతుల ఖాతాల్లో నేడు జమ కానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు.అనకాపల్లి నియోజకవర్గంలోని 22,300 లబ్ధిదారులకు రూ.14.6 కోట్లు, చోడవరం నియోజకవర్గంలోని 51,260 లబ్ధిదారులకు రూ. 33.5 కోట్లు, మాడుగుల నియోజకవర్గంలోని 45,340 లబ్ధిదారులకు రూ.29.7 కోట్లు, నర్సీపట్నం నియోజకవర్గంలోని 35,040 లబ్ధిదారులకు రూ. 23.1 కోట్లు, పాయకరావుపేట నియోజకవర్గంలోని 39,300 లబ్ధిదారులకు రూ. 25.6 కోట్లు, పెందుర్తి నియోజకవర్గంలోని 33,760 లబ్ధిదారులకు రూ. 21.9 కోట్లు వెరసి జిల్లాలో మొత్తం 2,42,480 లబ్ధిదారులకు రూ. 158.4 కోట్లు 2వ విడత అన్నదాత సుఖీభవ, 21వ విడత కిసాన్ నిధులు విడుదల కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 19వ తేదీ బుధవారం మధ్యాహ్నం 02.00 గంటలకు పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగే అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ నిధులు విడుదల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతుల సమక్షంలో నిధులు విడుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు.




## అనధికారిక భవనాలను క్రమబద్ధీకరించుకోండి



పాలకొండ, మేజర్ న్యూస్ : పాలకొండ నగర పంచాయతీ పరిధిలో అనధికార భవనాలను క్రమబద్ధీకరణ చేసుకోవాలని కమి షనర్ రత్నరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ప్రభుత్వం జిఓ ఎంఎస్ నెంబర్ 225 ను విడుదల చేసింది. 1985 జనవరి నుంచి 2025 ఆగస్టు 31 వరకు నిర్మాణం పూర్తయిన నివాస, వాణిజ్య భవన నిర్మాణాలకు ప్లాన్ కు డివియేషన్ ఉన్న అన్ని భవన నిర్మాణాలకు రెగ్యులరైజేషన్ చేసుకొనేందుకు నవం బర్ 14 నుంచి 120 రోజులు 2026 మార్చి 11 వర కు పట్టుకొచ్చియట గేట్లో వేయట్లేదు ఆన్లైన్ ద్వారా గాని ఎల్ టి పి ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చని ఆ ప్రకటనలో వివరించారు. 120 రోజులు పాటు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పురపాలక సంఘ పరిధిలోని భవన యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతులే దేశానికి వెన్నెముక : ఎమ్మెల్యే విజయచంద్ర

## తాళ్ళబురిడీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర





**పార్వతీపురం, నవంబర్ 18, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని రైతుల కష్టాలను తెలుసుకున్న కూటమి ప్రభుత్వం రైతులే దేశానికి వెన్నెముకగా భావించి రైతుల సంక్షేమం కోసం ప్రతిచోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తూ వస్తోందని ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర అన్నారు. పార్వతీపురం మండలం తాళ్లబురిడీ గ్రామంలో రైతు సేవా కేంద్రంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. పంట పొలాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకు వెళ్లే బాధ్యతను ప్రభుత్వమే చేపడుతుందన్నారు. రైతులకు అవసరమైన గోనె సంచులను అందజేస్తూ, కేంద్రాలకు ధాన్యాన్ని తరలించేందుకు కళాసీ, రవాణా చార్జీలను, కూడా ప్రభుత్వమే చెల్లిస్తూ రైతు భారాన్ని మోస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించిన రైతులకు గతేడాది కొన్ని గంటల్లోపే రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేశారని, ఈ ఏడాది కూడా ఒకటి, రెండు గంటల్లోగా నగదు జమ అయ్యేటట్టు పిపిసి కేంద్రాల సిబ్బంది బాధ్యత వహించాలన్నారు. రైతులకు ఎలాంటి కష్టం కలగకుండా దళారుల నుంచి సంరక్షించేందుకు ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా ధాన్యాన్ని తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అందువల్ల ప్రతి రైతు వారు పండించిన ధాన్యాన్ని విధిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు అందజేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలన్నారు. ఈకార్యక్రమంలో గొట్టాపు వెంకట నాయుడు,బోను చంద్రమౌళి, గోరజాన చంద్రమౌళి, కోట శ్రీధర్, నాయకులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా తాళ్ల బురిడీ గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు.

## నాడు కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం



**బలిజిపేట నవంబర్ 18 మేజర్ న్యూస్ :** మండలంలో బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై అవగాహనా సమావేశం జరిగింది. ఈ సమావేశం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారిని డాక్టర్ క్రాంతి కిరణ్ మయి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 నుంచి 30 వ తేదీ వరకు ఆశా ఏ ఎన్ ఎమ్ లు ఇంటింటికి వెళ్లి కుష్ఠు వ్యాధి పై సర్వే నిర్వహించి ఇంటిలో ప్రతి ఒక్కరికి మచ్చలను పరిశీలించి తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది అని అనుమానిత కేసులను పి హె చ్ సి కి రిఫరల్ చేయాలి అని వైద్యా ది కారిణి డాక్టర్ క్రాంతి కీరణ్మయి తెలిపారు. అలాగే ఈ రోజు బలిజిపేట గొల్ల వీధిలో కుష్ఠు వ్యాధి సర్వే ని ఆమె పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో చిలకలపల్లి లెప్రసీ ఫౌండేషన్ డీపీఎం ఓ.మూర్తి హెల్త్ సూపర్ వైజర్ జి. నాని ఆరోగ్య సహాయకులు పి. ఉమామహేశ్వరరావు ఏఎన్ఎమ్‌లు వేద సుమలు ఆశాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీలం వలస జలపాతాలును పరిశీలించిన డిఆర్డిఏ పిడి సుధారాణి



**పాచిపెంట, నవంబర్ 18, మేజర్ న్యూస్ :** పాచిపెంట మండలం నీలం వలస గ్రామ సమీపంలో గుర్తించబడిన జలపాతంను పార్వతీపురం మన్యం జిల్లా డిఆర్డిఏ పీడీ ఏం.సుధారాణి, డిఆర్డిఏ సిబ్బందితో కలసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పర్యాటకాలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ పిడి మాట్లాడుతూ పర్యకటలకు సౌకర్యార్థం మహిళా లబ్ధిదారులను గుర్తించి రుణం మంజూరు చేసి పాన్ షాప్ పెట్టించాలని వెలుగు ఏటీఎం రెడ్డి శ్రీరాములుకు సూచించారు. గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా పర్యాటకులకు అవగాహన కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పాచిపెంట మండలంలో అన్ని జలపాతాలు పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి, వెలుగు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బివిజె పాత్రో, డిఆర్డిఏ డిపిఎంలు జయశ్రీ,, ధర్మారావు, రాజ్యలక్ష్మి, శ్రీనివాసరావు, బంగారమ్మ , స్త్రీ ఏజీఎం కామరాజు, వెలుగు ఏపీఎం శ్రీరాములు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు

## మత్స్యకారుల జీవనోపాధికే చేప పిల్లలు విడుదల – గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి





**మక్కువ, నవంబర్ 18, (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా , సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ మండలం సమీపంలో గల వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. మంగళవారం నాడు వెంగళరాయ సాగర్ ప్రాజెక్టులో మంత్రి చేతుల మీదుగా నాలుగు లక్షల చేప పిల్లలను మత్స్య శాఖ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ... ప్రకృతి అందాలు ఉట్టిపడే..వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు ను పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతామని ఆమె హామీ ఇచ్చారు. మత్స్యకారులకు జీవన ఉపాధి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని , ఇందులో భాగంగా నే వెంగళరాయ సాగర్ ప్రాజెక్ట్‌లో నాలుగు లక్షల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. గిరిజన మత్స్యకారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం సాలూరు నియోజకవర్గ పరిధిలో గల జలాశయాల్లో గత ఏడాది 34 లక్షల చేప పిల్లలను విడుదల చేసి తద్వారా గిరిజన మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించామని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టు లలో చేప పిల్లలు విడుదల చేసిన దాఖలాలు లేవని , గిరిజన మత్స్యకారులకు ఏ విధమైన సబ్సిడీలు లేవని ఆమె విమర్శించారు. కూటమి ప్రభుత్వం గిరిజన మత్స్యకారుల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తుందని ఆమె అన్నారు. ఇందులో భాగంగా మత్స్యకారులకు సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు, చేపలు నిల్వ చేసుకొనేందుకు ఐస్ బాక్స్ , వలలు వంటివి ఇవ్వడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణితో పాటు ప్రాజెక్ట్ చైర్మన్ మచ్చ గోదావరి, మక్కువ మండల పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయుడు, సాలూరు మండల పార్టీ అధ్యక్షులు ఆమదాల పరమేశ్వరరావు , సాలూరు పట్టణ టిడిపి అధ్యక్షులు నిమ్మ చిట్టి, మక్కువ, సాలూరు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. అలాగే సబ్ కలెక్టర్ వైశాలి, జిల్లా మత్య శాఖ అధికారి టిసంతోష్ , సాలూరు మత్స్య శాఖ అధికారిని శ్రీదేవి, ప్రాజెక్ట్ బిజీ ప్రాజెక్ట్ డిఈఈ సురేష్ , సాలూరు ఎంపీడీవో పార్వతి, ఎమ్మార్వో తదితర అధికారులు హాజరయ్యారు.

# గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలు



**తెర్లాం, నవంబర్ 18, మేజర్ న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక గ్రంథాలయములో విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలు ఏర్పాటు చేశారు. గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మాస్టారు కరణం శంకర్రావు మె రక. ముడిదాం మండల జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ తిరుపతి రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి వినియోగం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు.అలాగే పలుగురా రచించిన పద్యాలు గద్యాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన పోటీలను ఉద్దేశించి తెలుగు మాస్టారు శంకరరావు మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం ఉంటేనే భవిష్యత్తులో రాణించగలరని అందుకు తగిన మేధస్సును పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు అవసరమని అందుకు ఈ పోటీలను విద్యార్థులు సద్వి చేసుకోవాలన్నారు .అలాగే ప్రధానోపాధ్యాయులు తిరుపతి రావు మాట్లాడుతూ విద్యార్థులకు విజ్ఞానంతో పాటు లోకజ్ఞానం అవసరమన్నారు. అలాగే అంగన్వాడి కార్యకర్త వై శ్రీదేవి పిల్లలను ఉద్దేశించి పలు రకాల సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో జరిగిన పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈనెల 20న జరిగే ముగింపు సమావేశంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ప్రకటించారు.

# సెంచూరియన్‌లో నైపుణ్య శిక్షణలకు దరఖాస్తుల ఆహ్వానం



**నెల్లిమర్ల, నవంబరు 18, మేజర్ న్యూస్ :** సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో వివిధ రకాల నైపుణ్య శిక్షణలకు సంబంధించి దరఖాస్తులను ఆహ్వానిస్తొన్నట్టు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మహంతి తెలిపారు. మంగళవారం ఆయన తనను కలసిన విలేఖరులతో మాట్లాడుతూ నెల రోజుల నుండి మూడు నెలల కాల పరిమితి గల ఈ కోర్సులలో కొన్నింటికి ఉచితంగాను, మరి కొన్ని కోర్సులకు నామ మాత్రపు రుసుముతో శిక్షణ ఇవ్వబడుతొం దన్నారు. డ్రాపవుట్, పదో తరగతి, ఇంటర్మీడియట్ , డిగ్రీ, బి.టెక్/ ఎం.టెక్ అర్హత కలిగిన విద్యార్థులకు వివిధ రకాల అడ్వాన్స్ డ్ డిప్లమో కోర్సులను ఆహ్వానిస్తొన్నట్టు తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు డ్రైవింగ్, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, వెల్డర్, సెల్ ఫోన్ రిపైర్,ల్యాబ్ టెక్నిషియన్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు లాప్ టాప్ రిపైర్, సోలార్ ప్లాంట్ టెక్నీషియన్, నెట్ వర్కింగ్ అసిస్టెంట్, డిటిపి. ఫోర్ వీలర్ సర్వీసింగ్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే డిగ్రీ విద్యార్థులకు ఫొరెన్సిక్ విభాగంలో కెవైసీ ప్లాంట్, క్రైమ్ సీన్ ఫొటోగ్రాఫీ అండ్ వీడియోగ్రాఫి, ఫింగర్ ప్రింట్ అనాలిసిస్ వంటి కోర్సులు ఉన్నాయన్నారు. ఇదిలా ఉండగా ఇంజనీరింగ్ విద్యార్థులకు అడ్వాన్స్ డ్ డిప్లమో కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. వాటిలో సెమికండక్టర్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్ అండ్ కన్ స్ట్రక్షన్, ఏరో స్పేస్ అండ్ యుఎవి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, ఆటోమేటివ్, బ్లాక్ చైన్, క్లౌడ్ టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ అండ్ బిఎంఎస్, మైనింగ్, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ వంటి రంగాలో డిప్లమో కోర్సులు ఉన్నాయని వివరించారు.

## ఓపెన్ నేషనల్ తైక్వాండోలో గోల్డ్ మెడల్ సాధించిన గోబల్ వ్యూ స్కూల్ క్రీడాకారులు





**రామభద్రపురం, నవంబరు 18 మేజర్ న్యూస్ :** ఒడిషా రాష్ట్రం బరంపూర్లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఈ నెల 8,9 తేదీల్లో జరిగిన ఓపెన్ నేషనల్ తైక్వాండో ఛాం పియన్షిప్ పోటీల్లో గ్లోబల్వ్యూ స్కూల్ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారు. జాతీయస్థాయి పోటీల్లో 900 మంది క్రీడాకారులు పాల్గొనగా ఫైటింగ్, స్పీడ్ కిక్కింగ్ విభాగాల్లో గ్లోబల్ స్కూల్ విద్యార్థులు లిఖితారావు, తస్వికారావులు గోల్డ్ మెడల్స్ సాధించినట్టు స్కూల్ చైర్మన్ పోల వెంకటరమణ తెలిపారు. ఈ గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ చంద్రమోహన్, ప్రిన్సిపాల్ సంధ్య, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## పెద్దపల్లి హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్ట్



**బాడంగి, నవంబర్ 18 (మేజర్ న్యూస్) :** మండలంలోని పెద్దపల్లి గ్రామంలో తమ్ముడిపై కత్తితో దాడి చేసిన హత్యాయత్నం కేసులో నిందితుడు కోటపర్తి కృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఈ విషయాన్ని ఎస్సై జే. తారకేశ్వరరావు తెలియజేశారు.ఉమ్మడి ఇంటి వివాదం నేపథ్యంలో జరిగిన ఈ దాడి కేసులో బాధితుడు గురుమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన పోలీసులు, నిందితుడు కృష్ణను అదుపు లోకి తీసుకుని అవసరమైన పత్రాలను పూర్తి చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు సంబంధించి మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు.

## శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి రుద్రాక్షలతో విశేష అభిషేకం



**బొబ్బిలి, నవంబర్ 18: మేజర్ న్యూస్ :** పట్టణంలోని గొల్లపల్లి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి మంగళవారం రుద్రాక్షల తో అర్చనలి, విశేష అభిషేకం జరిగింది. ఈ రుద్రాక్షలు శ్రీసుబ్రహ్మణ్య షష్టి 26-11-2025 బుదవారం భక్తులు అందిరికీ ఉచితం గా ఇవ్వబడతాయి మరియు రుసుము చెల్లించినవారికి పూజ చేసిన కరుంగళి మాలలులి ఇవ్వబడతాయి అని అర్చకులు పిండిప్రోలు మణికుమార్ శర్మ తెలియజేశారు.

## సచివాలయ సిబ్బందికి ప్రజల పట్ల మర్యాద సేవా దృక్పథం తప్పనిసరి : కలెక్టర్



**బొబ్బిలి, నవంబర్ 18 : మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మంగళవారం బొబ్బిలి మండలంలోని సాయినగర్ సచివాలయాన్ని మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. సచివాలయంలో సిబ్బంది హాజరు, వివిధ శాఖల సేవల అమలు, రికార్డు నిర్వహణ, ప్రజలు పొందే సంక్షేమ పథకాల స్థితిగతులపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సచివాలయ సిబ్బందికి సేవా దృక్పథం తప్పనిసరి అని, ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. అలాగే సమయపాలన పాటించాలని ఆదేశించారు. సచివాలయ స్థాయిలో చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రజలకు పెద్ద ఇబ్బందులు కలిగించే అవకాశం ఉన్నందున, ప్రతి ఉద్యోగి తన బాధ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సేవలు అందజేయడంలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని, ప్రజలకు సమయానికి, పారదర్శకంగా సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

## నేడు పిఎం కిసాన్ నిధుల కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవి





**పూసపాటిరేగ, నవంబర్ 18, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి రాష్ట్రీయ ఖుషి భవన్ వ్యవసాయ ఉత్పత్తుల ఎమ్మెల్యే లాక్ నాగ మాధవి బుధవారం విచ్చేయునున్నట్లు మండల వ్యవసాయ అధికారిని నాగ మాధవి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేయబోయే పీఎం కిసాన్ నిధులు కార్యక్రమంలో రైతులతో ఇష్టాగోష్టిగా చర్చిస్తారు అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు, వాటి వినియోగంపై రైతులను ఎమ్మెల్యే మాధవి అడిగి తెలుసుకుంటారని ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని నీలిమ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఆమెటిలో విజయవంతంగా లేగ దూడల ప్రదర్శన

### ప్రదర్శనలో పాల్గొన్న జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ



**తెర్లాం నవంబర్ 18 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆమిటి గ్రామ పశు వైద్య శాల దగ్గర లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ లేగ దూడల ప్రదర్శనకు ముఖ్య అతిథిగా జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కె మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమ అత్యంత ఉన్నతమైనదని దానిని పాడి రైతులు సద్వి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పాడి పశువులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాలైన రాయితీపైన గడ్డి విత్తనాలు పశువుల దాన విలువైన మందులు అందించనున్నారని వాటినీ పాడి రైతులు వినియోగించుకోవాలని కోరారు కాగా పాడి పశువులు ఆరోగ్యకరంగా ఉండాలంటే మీ సమీపంలో ఉన్న పశువుల వైద్యాధికారి సేవలు వినియోగించుకోవాలని తద్వారా పాడి సంపదను పెంపొందించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. అదేవిధంగా డి. యల్.డి. ఏ. ఈ. ఓ. డాక్టర్.రాధాకృష్ణ మాట్లాడుతూ పా డి పశువుల సంపదపై ఆర్థిక భరోసా ఏ విధంగా కలుగుతుందో అన్న వాటిపైన. పలు సలహాలు సూచనలు అందించారు. అలాగే డాక్టర్ బి శ్రీనివాసరావు డాక్టర్ జె నరేంద్ర కుమార్ డాక్టర్ ఈ .అరుణ బాడంగి మండలం డాక్టర్ ఎం సత్యనారాయణ డాక్టర్ ఎం సతీష్ కుమార్ పలు విషయాలను రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 40 లేగ దూడలు ప్రదర్శనలో పాల్గొనగా గెలుపొందిన విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఆయా పాడి రైతులకు జిల్లా వైద్యాధికా రి డాక్టర్ మురళీకృష్ణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వారితోపాటు గ్రామ సర్పంచ్ ప్రతినిధి కే..లవణ కుమార్ ఎంపిటిసి ప్రతినిధి తెర్లి ఈశ్వరరావు స్థానిక పశు వైద్య సహాయకులు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాడంగి గ్రంథాలయంలో విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ఆటల పోటీలు





**బాడంగి నవంబర్ 18 మేజర్ న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా బాడంగి గ్రంథాలయంలో ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థిని-విద్యార్థులకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. రవి బాబు, వెంకటలక్ష్మి,కె. ఈశ్వరరావు, సత్యనారాయణ, గండి సరిత, రత్నాకర్ పాల్గొన్నారు. పరుగు పందెం, కుర్చీలాట, బకెట్ ఇన్ బాల్ వంటి ఆటలు నిర్వహించగా, విజేతలకు నవంబర్ 20న ముగింపు వేడుకల్లో బహుమతులు ప్రదానం చేయనున్నారు.

# నిరక్షరాస్యతను నిర్మూలన చేయాలి



### – భోగాపురం మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు

**భోగాపురం, నవంబర్ 18: మేజర్ న్యూస్ :** నిరక్షరాస్యతను నిర్మూలన చేయడమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి మంచి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని మండల ప్రత్యేకాధికారి ఎన్. వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం భోగాపురం మండల వెలుగు సమావేశ భవనంలో ఉల్లాస్ అక్షర ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ టీచర్స్ కు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి ఎ.వేణు గోపాల్ మాట్లాడుతూ సేవా భావంతో వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో వాలంటీర్ టీచర్స్ నిబద్ధతతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ స్వరూపారాణి, ఈఓపిఆర్డీ గాయత్రి, ఏఓ కామేశ్వరరావు, వయోజన విద్య శాఖ పర్యవేక్షకులు జి. జయరాం, రిసోర్స్ టీచర్ శ్రీనివాస్, వెలుగు ఏపీఎం పి.శ్రీనివాసరావు వెలుగు సీసీలు, వాలంటరీ టీచర్స్ పాల్గొన్నారు

# వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి



**చీపురుపల్లి సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, అవినీతి అక్రమ సంపాదనకు అలవాటు పడిన జగన్ అండ్ కంపెనీని 100 అడుగుల లోతులో పాతిపెట్టిన డబ్బులు వాసనకు ఆత్మలు బయటకు వస్తాయని స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి జంగిల్ రాజా పాలన సాగించారన్నారు. ఆటవిక పాలనతో ప్రజలను తప్పుతోవ పట్టించి ధనార్జనే ధ్యేయంగా వైసిపి జరిపిన పాలనకు ప్రజలు స్వస్తి పలికారన్నారు. పెద్దల నానుడు ప్రకారం ఆడ దెయ్యాన్ని 16 అడుగులు, మగ దెయ్యాన్ని 12 అడుగులు లోతులో పాతి పెట్టాలనే నానుడికి నిదర్శంగా వైసిపి అండ్ కంపెనీ దయ్యాన్ని 100 అడుగుల లోతులో పాతి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. 100 అడుగులు లోపల పాతిపెట్టినా డబ్బు కట్టల వాసన పీల్చే సరికి వైసిపి దెయ్యాలు మళ్లీ బయటకు వస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో పెట్టుబడులను పెట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి పారిశ్రామికవేత్తను వైసీపీ నాయకులు భయాందోళనకు గురి చేయడం వలన ఏ ఒక్కరూ ముందుకు రాలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విశ్వ ప్రయత్నాలను చేసి విదేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలతో విశాఖపట్నంను ఐటీ హబ్ గా మార్చి పలు పరిశ్రమలను ఏర్పాటు చేయుటకు కృషి జరపడాన్ని చూసి వైసిపి నేతలు ఆరోపణ చేయడం సరికాదన్నారు. పార్టీలకు అతీతంగా రూ.13 లక్షల కోట్లతో విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా చేసుకొని సుమారు 16 లక్షల ఉద్యోగాలు కల్పించుటకు ప్రపంచ రికార్డులను తిరగరాస్తు చంద్రబాబు నాయుడు పరిశ్రమల స్థాపనకు జరిపిన కృషిని ప్రతి ఒక్కరూ ప్రశంసించాలన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం లోని గుర్ల మండలంలో రూ.5వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న స్టీల్ ఫ్యాక్టరీ కి సంబంధించి స్థల సేకరణకు పార్టీలకు అతీతంగా రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గుర్ల మండలంలో ఏర్పాటు చేయనున్న ఐరన్ కంపెనీ ద్వారా పరువురికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసిన సిఐఏ సదస్సు కారణంగా ప్రపంచ స్థాయిలోనే ఆంధ్రప్రదేశ్ తో పాటు విశాఖపట్నంకి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగాన రామారావు, గరివిడి మండలం మాజీ ఎంపీపీ పైల బలరాం, ఆర్ ఇ సి ఎస్ మాజీ చైర్మన్ రామచంద్రుడు, గరివిడి నాయకులు సారేపాక సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముంజేరు సమస్య.. తెగే దాకా లాగుదామా..

### – కాలువ తగాదా.. తీవ్ర ఉద్రిక్తత – తగ్గితే పోయేదేముంది

### – మానవత్వంతో ఆలోచిద్దాం.. భవిష్యత్తును కాపాడుదాం





**భోగాపురం, మేజర్ న్యూస్ :** ఒకప్పుడు ఆ గ్రామమంతా శాంతియుతం.. కుల మతాలకు అతీతంగా.. ఒకరంటే ఒకరు ప్రాణం పెట్టుకునేవారు.. అభిప్రాయ భేదాలు లేకుండా హద్దు దాటకుండా ఎవరికి ఇవ్వాల్సిన గౌరవం వారికి ఇచ్చేవారు.. నేడు అదే గ్రామంలో ఒక వీధి కాలువ సమస్య రెండు వర్గాలను వీధిలోకి లాగుతోంది.. నువ్వా నేనా అంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తుకు పోసుకోవడం అక్కడ చూసేవారు నవ్వడం తప్ప సమస్య పరిస్కారానికి ఏ ఒక్కరు అడుగులు ముందుకెయ్యడం లేదు. ఆలా అని వారంతా సోదర భావంతోనే ఉండే వారి మధ్య ఈ విభేదాలకు ఎవరో ఒకరు తగ్గాల్సిందే.. ఇదే తగాదాతో ఉంటే భవిష్యత్తు తరాలను ఆలోచించే వారైతే కాలువ సమస్య త్వరితగతిన సమసి పోతుందనే ఆశిద్దాం. భోగాపురం మండలం ముంజేరు పంచాయతీలో సిద్దార్ధ నగర్ కాలనీ కి వెళ్లే కాలువ సమస్య ఏళ్లు గడుస్తున్నా పరిష్కారం లభించడం లేదు. ప్రధాన వీధి నుండి వెళ్లే నీరంతా సిద్దార్థ కాలనీ మీదుగా వెళ్లేందుకు కాలువ నిర్మాణం చేపట్టేందుకు గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, కాలనీవాసులంతా ఒప్పుకోవడం లేదు. ఈ సమస్య కిందిస్థాయి అధికారుల నుండి జిల్లా కలెక్టర్, ఎస్పీ స్థాయి వరకు వెళ్లిందంటే సమస్య ఏవిధంగా ఉందో ఒకసారి ఆలోచించాల్సిందే. అయితే ఎవరో ఒకరు తగ్గితే సమస్య పరిష్కారం దొరుకుతుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాలువ నిర్మాణం సంబంధించి హైకోర్టు ఉత్తర్వులు వచ్చాయంటూ ఒక వర్గం చెప్పగా, ఎవరు చెప్పినా మేము తగ్గేదేలే అంటూ మరో వర్గం మొండికేసుకూర్చున్నారు. ఇక భవిష్యత్తులో ఏం జరగబోతుందో చూడాల్సిందే.

## విరివిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి



**నెల్లిమర్ల, నవంబరు 18, మేజర్ న్యూస్ :** పట్టణాలు, గ్రామాల్లో విరివిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని గ్రంథాలయ సేవాసంఘం జిల్లా అధ్యక్షులు కొత్తలి ఎర్రినాయుడు కోరారు. నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పుస్తక హుండీ ద్వారా వచ్చిన 500 పుస్తకాలు గ్రంథాలయ సేవాసంఘం వితరణగా అందించింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కందుల రేఖ అధ్యక్షత వహించారు. ఎర్రినాయుడు మాట్లాడుతూ గ్రంథాలయాల ఏర్పాటు, అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని చెప్పారు అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. మొబైల్ వినియోగం తగ్గించి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వేముల చైతన్య బాబు, అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి రత్నాల బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డి అప్పారావు, ఐక్యూఎసీ కోఆర్డినేటర్ జివిఎస్ జైపాల్ రావు, ఎం రమా గీతాదేవి, రూపావాణి, బి సుభ, డి మాధురి పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు ప్రతీరోజూ 10 కంటే ఎక్కువ సర్వీసులు చేయాలి

### – సచివాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాంసుందర్రెడ్డి



**రామభద్రపురం, నవంబరు 18 (మేజర్ న్యూస్) :** సచివాలయ ఉద్యోగులు ప్రతీరోజూ 10కంటే ఎక్కువ సర్వీసులు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర్రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో ఉన్న సచివాలయం- 3ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రీవెన్స్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఈ సచివాలయం పరిధిలో ఎన్ని రేషన్కార్డులు ఉన్నాయి, రేషన్ షాపులు ఎన్ని ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ సచివాలయం పరిధిలో ఎంత రెవెన్యూ వస్తోంది అని సిబ్బందిని అడిగి తెలుసుక ఎన్నారు. కొంత మంది సచివాలయ సిబ్బంది నిర్దేశిత సమయానికి హాజరుకాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సచివాలయ హార్టికల్చర్ ఆఫీసర్ జి. వరలక్ష్మీ, సర్వేయర్ వరప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్ అరుణ్చంద్రకుమారిలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో రత్నంను ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు కూడా పాల్గొన్నారు.

## ఓపెన్ నేషనల్ తైక్వాండోలో గోల్డ్ మెడల్ సాధించిన గోబల్ వ్యూ స్కూల్ క్రీడాకారులు



**రామభద్రపురం, నవంబరు 18 (మేజర్ న్యూస్) :** ఒడిషా రాష్ట్రం బరంపూర్లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఈ నెల 8,9 తేదీల్లో జరిగిన ఓపెన్ నేషనల్ తైక్వాండో ఛాం ఫియన్షిప్ పోటీల్లో గ్లోబల్వ్యూ స్కూల్ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారు. జాతీయస్థాయి పోటీల్లో 900 మంది క్రీడాకారులు పాల్గొనగా ఫైటింగ్, స్పీడ్ కిక్కింగ్ విభాగాల్లో గ్లోబల్ స్కూల్ విద్యార్థులు లిఖితారావు, తస్వికారావులు గోల్డ్ మెడల్స్ సాధించినట్టు స్కూల్ చైర్మన్ పోల వెంకటరమణ తెలిపారు. ఈ గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ చంద్రమోహన్, ప్రిన్సిపాల్ సంధ్య, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## పారిశుధ్య రహిత గ్రామంగా తయారు చేసుకుందాం



**గుర్ల, నవంబర్ 18 మేజర్ న్యూస్ :** పారిశుధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి గుజ్జింగివలస గ్రామ ప్రజలంతా సహకరించాలని సర్పంచ్ ప్రతినిధి రెడ్డి అప్పల నరసయ్య కోరారు. ఈ మేరకు గత కొన్ని రోజులుగా గ్రామంలో పారిసుద్య పనులు చేపడుతున్నారు. మంగళవారం కూడా జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయనతో పాటుగా గ్రామ కార్యదర్శి కె లక్ష్మి పాల్గొని పర్యవేక్షించారు. గ్రామంలో కాలువలో పేరుకుపోయిన పూడుక పనులను కూలీలు సహాయంతో తొలగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి వీధిలో పనులను చేపడుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతినిధి మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా పారిశుద్ధ విషయంలో సహకరించాలని చెత్తాచెదా రాన్నీ కాలువలో వేయకుండా సుధీర ప్రాంతాలలో లేదా వీధి బల్లలో వేయాలని సూచించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని పారిశుధ్య గ్రామరహితంగా బాగు చేయడం జరుగుతుందని అన్నారు.

## చందులూరు విద్యార్థులకు 50 వేల రూపాయల విలువైన క్రీడా షూస్ అందజేత



**లక్క వరపు కోట నవంబర్ 18 (మేజర్ న్యూస్) :** ఎల్.కోట మండలం చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు శృంగవరపు కోట పట్టణానికి చెందిన చాంపియన్స్ స్పోర్ట్స్ హబ్ అధినేత వేమలి విద్యా సాగర్, వారి తండ్రి వేమలి అప్పారావులు మంగళవారం 50 వేల రూపాయలు విలువైన క్రీడా షూస్ ను అందించారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. సాగర్ అందించిన ఈ షూస్ ను మంగళవారం ఉదయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ ఇతర ఉపాధ్యాయుల చేతులు మీదుగా క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ మాట్లాడుతూ ఇదంతా వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీరాములు ఘనతని. ఆయన ఎస్ కోటలో గల ఛాంపియన్స్ స్పోర్ట్స్ యజమాని సాగర్ ను మా పాఠశాలలో పేదవారైనా మంచి క్రీడాకారులు ఉన్నారని వారు షూ కొనుక్కొనే స్తొమత లేని వారని చెప్పగానే సాగర్, వారి తండ్రి అయిన అప్పారావులు స్పందించి ఈ షూస్ ను అందించారని, అన్నారు. ఇంత పెద్ద మొత్తంలో షూస్ అందించిన వేమలి సాగర్‌కి వారి తండ్రిగారైన అప్పారావుకి పాఠశాల తరపున ధన్యవాదములు తెలియజేశారు.

## విశాఖ డైరీ రూరల్ పార్లర్‌లు .!



**మెరకముడిదాం, నవంబర్ 18 మేజర్ న్యూస్ :** మండలంలో గర్భాం, మెరకముడిదాం గ్రామాల్లో మంగళవారం విశాఖ డైరీ రూరల్ మార్కెటింగ్ పార్లర్ మరియు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఆ సంస్థ చైర్మన్ ఆడారి. ఆనందరావు మంగళ వారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు విశాఖ డైరీ పాల ఉత్పత్తులు చేరువ చేసేందుకు ఈ రూరల్ పార్లర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ పాల ఉత్పత్తులు ఉపయోగించుకొని అంతా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. గర్భాంలో చందక రవణమ్మ రూరల్ డైరీ పార్లర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తాడ్డి వేణుగోపాలరావు , తాడ్డి సన్యాసినాయుడు, చందక సాంబమూర్తి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సంస్థాగతంగా బలమైన పార్టీ తెదేపానే రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల



**రామభద్రపురం,నవంబర్ 19 (మేజర్ న్యూస్) :** దేశంలోనే ఏ రాజకీయ పార్టీకి సంస్థాగతంగా లేని కమిటీలతో కోటి మంది దాటి సభ్యులతో బలంగా ఉన్న రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీయేనని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామక్రిష్ణ అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షుడు మరియు కమిటీ,అనుబంధ విభాగాల నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రామక్రిష్ణ మాట్లాడుతూ దివంగత అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోనే కాదు దేశంలోనే గ్రామ కమిటీల నుండి రాష్ట్ర కమిటీల వరకు ఎన్నుకుంటూ జాతీయ పార్టీలను మించి పటిష్టమైన పార్టీగా గుర్తింపు పొందిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం చేపట్టిన తర్వాత పార్టీ మరింత అభివృద్ధి చెంది జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కార్యకర్తలే బలంగా పని చేస్తున్నారని చెప్పారు. యువ నాయకుడు మంత్రి లోకేష్ బాబు నాయకత్వంలో కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తూ కోటి దాటి సభ్యత్వ నమోదు చేయడమే కాకుండా వారి కుటుంబాలను కూడా ఆదుకుంటున్నారని కొనియాడారు. పార్టీ ఆదేశానుసారం గ్రామ,మండల కమిటీలను, క్లస్టర్,బూత్ ఇన్చార్జిలను నియమించి శాసనసభ్యులు బేబీనాయన ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసారని వారందరికీ అభినందనలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కర్ మాట్లాడుతూ బేబీ నాయన నాయకత్వంలో మరొక సారి నన్ను ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీలను సత్కరించారు. నూతన కమిటీతో పాటు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు పప్పల దాలినాయుడు, వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి నడిపల్లి రాజేష్,మండల తెలుగుయువత అధ్యక్ష, కార్యదర్శులు కొయ్యాన శ్రీను,బెవర సురేష్,మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు చొక్కాపు రమలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, కొత్తరేగ, కోటశిర్లాం,సోంపురం ,తారాపురం సర్పంచ్లు చొక్కాపు మురళి,తాడ్డి శ్రీనివాసరావు,చొక్కాపు అప్పలనాయుడు,బెవర సీతారాం మండల నాయకులు సిరిపురపు శ్రీనివాసరావు,యోగినాయుడు, లచ్చిపాత్రుని అప్పన్న,పల్ల చంద్రరావు,నల్ల కూర్మారావు స్థానిక నాయకులు,యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తప్పనిసరిగా విస్తారమైన సర్వీస్ రోడ్డును నిర్మించాలి



**చీపురుపల్లి నంబర్ 18 మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి రిక్షా కాలనీ, కొత్త అగ్రహారం తదితర ప్రాంతాలకు 20 అడుగుల వెడల్పుతో విస్తారమైన సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంతాల వాసులు శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావును కోరారు. పట్టణంలోని రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనుల వద్ద ఎమ్మెల్యే కళా వెంకటరావు వాహనాన్ని స్థానికులు మంగళవారం నిలుపుదల చేశారు. పేదలు, ధనికులు వ్యత్యాసం చూస్తూ పేదల ఇళ్లను కూలదోసి ధనికుల ఇళ్లను ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇరుకు రహదారిని ఏర్పాటు చేస్తున్నారంటూ పలువురు స్థానికులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే వాహనాన్ని నిలుపుదల చేస్తూ స్థానికులు సమస్యలను వివరించినప్పటికీ ఎమ్మెల్యే కళా వెంకట్రావు కార్యాలయానికి రావాలని సమస్యను చెప్పాలని వివరించారు. ఈ నేపథ్యంలో రిక్షా కాలనీ, కొత్త అగ్రహారం తదితర ప్రాంతాల మహిళలు కాలనీవాసులు స్థానిక పార్టీ కారణం చేరుకొని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు.

12 అడుగుల రహదారి కారణంగా అత్యవసర సమయాల్లో ఫైర్ ఇంజన్, 108 వాహనం తమ ప్రాంతాలకు రాలేవని ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. సుమారు 20 అడుగుల రహదారిని డైవర్షన్ రోడ్డులో ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు . ఈ సందర్భంగా వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కళా వెంకట్రావు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి జరుపుతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు రౌతు కాము నాయుడు, ఇజ్జిరోతు రాంబాబు, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## రంగరాయపురంలో వైభవంగా గౌరీ పార్వతుల సంబరాలు



**లక్కవరపుకోట, మేజర్ న్యూస్ :** మండలంలోని రంగారాయపురం గ్రామంలో కార్తీకమాసం ప్రారంభంలో ప్రతి ఏడాది నిర్వహించే కార్యక్రమంలో భాగంగా గౌరీపార్వతుల ప్రతిష్ట చేయడంతో పాటు గౌరమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. నాలుగవ సోమవారం పురస్కరించుకొని గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేయడంతో పాటు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాలు గ్రామ సర్పంచ్ మాజీ జడ్పీటీసీ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు ఇతర గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు గౌరి పార్వతులకు కార్తీక మాసం లో పూజలు నిర్వహించడం ద్వారా గౌరి పార్వతుల ఆశీర్వాదములతో గ్రామాలలోని ప్రజలు పాడి పంటలతో సమృద్ధిగా ఆనందంగా వుంటారు అనేది అనాదిగా వస్తున్న నమ్మకంగా ఆమె పేర్కొన్నారు. సాయంత్రం గౌరీ పార్వతుల విగ్రహ వూరే గింపు నిమజ్జన కార్యక్రమం మేళతాలాలు భక్తి నృత్యాలు నడుమ గౌరీ పార్వతుల నామ స్మరణ లతో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కలవలపల్లి సత్యవతి జగ్గన్న దొర దంపతులు మాజీ జడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలపై కూటమి నిర్ణయం తగదు

- వైకాపా మండల ఉపాధ్యక్షుడు బైరెడ్డి - బైరెడ్డిపాలెంలో కోటి సంతకాల సేకరణ



**భోగాపురం, నవంబర్ 18, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం ఎంతవరకు సబబుగా ఉందంటూ వైకాపా మండల ఉపాధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బైరెడ్డి యర్రప్పలనారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య విద్యను అమ్ముకోవడం కోసమే కూటమి ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని దుయ్యబట్టారు. విద్యా సామర్థ్యాన్ని గుర్తు చేసుకొని మన రాష్ట్రానికి అవసరమైన వనరులను ఇలా పరాయి పంచన వేసేందుకు చేసే కుట్రను తిప్పికొడతామని హెచ్చరించారు. భోగాపురం మండలం బైరెడ్డిపాలెం గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు, భోగాపురం వైకాపా మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆదేశాలు మేరకు సర్పంచ్ బైరెడ్డి రాజు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి లక్ష్మణ్ రెడ్డి, బోయి అన్నమయ్య, వైస్ సర్పంచ్, వార్డు మెంబెర్స్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ న్యూస్ కథనాలుపై డ్వామా పీడీ స్పందించారు

### – వీడియో కాన్ఫరెన్సింగ్ లో అధికారులకు ప్రశ్నలు వర్షం.! – తక్షణమే సమస్యను పరిక్ష రించాలని ఆదేశాలు

**మెరకముడిదాం నవంబర్ 18 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు అమలులో జరుగుతున్న అలసత్వం పైనా, ఆ శాఖ కార్యాలయం ఉద్యోగుల్లో చోటు చేసుకొన్న అంతర్గత కలహాల పైనా జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు పిడి మంగళ వారం సాయంత్రం జరిగే వీడియో కాన్ఫరెన్సింగ్ లో తీవ్రంగా స్పందించినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం ద్వారా తెలిసినది.ఇటీవల కాలంలో మండల ఉపాధి క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు కూలీలకు పనులు కల్పించలేదంటూ అనేక ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలకు అద్దంపట్టే విధంగా ఆధారాలతో కూడిన వరుస వార్తా వార్త కథనాలు" మేజర్ న్యూస్ "లో ప్రచురితం అయ్యాయి. ఇదిలా ఉండగా ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని జిల్లా కలెక్టర్ వారు అన్ని మండలాలకు ఆదేశాలను జారీ చేసి ఉన్నారు. జిల్లా కలెక్టర్ వారు ఆదేశాలు ఇస్తున్నా మండల ఉపాధి అధికారుల్లో చలనం రాలేదు. సాక్షాత్తు కలెక్టర్ వారి ఆదేశాలను మండల క్షేత్ర సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు బేఖాతరు చేశారు. వీరి నిర్లక్ష్యం పై "మేజర్ న్యూస్" లో ఈనెల 14న" కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు" ఈ నెల 16న "కలెక్టర్ ఆదేశించిన ఎఫ్ ఎలు తీరు మారలేదు" ఈనెల 17న "పనులు పరిశీలనలో అధికారుల విఫలం". అంటూ విమర్శనాత్మక వరుస కథనాలను "మేజర్ న్యూస్" ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ కథనాలపై జిల్లా జల నీటి యాజమాన్య సంస్థ పిడి తీవ్రంగా స్పందించారు. మంగళవారం జరిగే వీడియో కాన్ఫరెన్సింగ్ లో మెరకముడిదాం ఉపాధి అధికారుల పై ప్రశ్నలు వర్షం కురిపించునట్లు తెలిసింది. మేజర్ న్యూస్ సూర్య పత్రికలో వచ్చిన వార్తల్లో వాస్తవాలు ఉన్నాయి. ఆ వార్తలు వాస్తవాలు ప్రతి బింబించే విధంగా ఉన్నాయి కదా! వాటిని పరిష్కరించటంలో మీరందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ మండల ఉపాధి అధికారులను పీ డి ప్రశ్నించినట్లు తెలుస్తోంది. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని, రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని వీడియో కాన్ఫరెన్సింగ్ లో అదేశాలు జారీ చేశారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

# ఎంత నెగిటివ్ వార్తలు రాస్తే అంత మైలేజ్

### – మేము పట్టించుకోం..మీరు పట్టించుకోవద్దు – స్టాండింగ్ కమిటీ సభ్యుడు రాజేశ్





**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 18: మేజర్ న్యూస్ :** పత్రిల్లో వచ్చిన వార్తల గురించి మేము పట్టించుకోం. మీరు కూడా పట్టించుకోవద్దని, ఎంత రాస్తే అంత ఎగుతామని నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్.వి.వి.రాజేశ్వరరావు (రాజేశ్) అన్నారు. ఇటీవల పత్రికల్లో వచ్చిన వార్తల గురించి ప్రస్తావించిన ఆయన ఎంత నెగిటివ్ వార్తలు రాస్తే మాకు అంత మంచిదని,షాడో అని రాస్తున్నారని, దీనివల్ల మేము హైలెట్ అవుతున్నామని, మైలేజ్ పెరుగుతుందని ఆయనతోపాటు మరో స్టాండింగ్ కమిటీ సభ్యుడు సుంకరి నారాయణస్వామి అన్నారు. మంగళవారం సాయంత్రం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని అంతా తానై నిర్వహించిన రాజేశ్ అభివృద్ధిపనులు, ఇతర కార్యక్రమాలపై అధికారులకు దిశనిర్దేం చేశారు. అంతేకాకుండా కొన్ని పనులకు సంబంధి అధికారులను ప్రశ్నించిన ఆయన పనిలో పనిగా పత్రికల్లో వచ్చిన వార్తలపై కూడా మాట్లాడారు. నెగిటివ్ వార్తలు రాయడం వల్ల ఎదుగుతామని, పనులు చేయించుకోవడానికి ప్రజలు కూడా మా దగ్గరకు వస్తారని చెప్పిన ఆయనకు సుంకురి నారాయణస్వామి కూడా జత కలిశారు.

**32 అంశాలు ఆమోదం :** అజెండాలో పొందుపర్చిన 32 అంశాలను స్టాండింగ్ కమిటీ సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య, స్టాండింగ్ కమిటీ సభ్యులు అల్లు చాణక్య , జివి రంగారావు,రేగాన రూపాదేవి,అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, ఈఈ ప్రసాద్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పాడి రైతుల అభివృద్దే ధ్యేయం : విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** పాడి రైతుల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ఎల్లప్పుడూ కృషి చేయడం జరుగుతుందని విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనందరావు తెలిపారు. మండలంలో పెదమానాపురం పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన డెయిరీ పార్లర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పాడి రైతుల కోసం ఆరోగ్య సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే1500 కోట్లు వార్షిక టర్నోవర్ కలిగిన డైరీని మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరీ డైరెక్టర్ ఎర్ని సన్యాసినాయుడు, డైరీ సివో ప్రసాద్ రావు, గర్భాం, రామబద్రపురం ప్లాంట్ మేనేజర్లు, రామచంద్రరావు, సింహాద్రి నాయుడు బాబు, పార్లర్ ఏజెంట్ లక్ష్మి, పలు గ్రామాల డైరీ సెక్రటరీలు అధ్యక్షులు పాల్గొన్నారు.

## "అన్నదాత సుఖీభవ"విడుదల కార్యక్రమానికి నాయకులు తరలి రావాలి

### – మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు – కార్యక్రమంలో పాల్గొననున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి

**గరుగుబిల్లి, నవంబర్ 18, మేజర్ న్యూస్ :** కురుపాం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధ వారం అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు విడుదల సందర్భ ముగా నిర్వహించనున్న కార్య క్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో కూటమి నాయకులు తరలి రావాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు వెల్లడించారు.మండల కేంద్రంలో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.

రైతులకు పెట్టుబడి సహాయము కింద కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ తో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు విడుదల కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ శాసనస భ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి హాజరుకానున్నా రని ఎంపీపీ రామారావు తెలిపారు. ఈమేరకు మండలం నుంచి అధిక సంఖ్యలో కూటమి నాయకులు హాజరుకావాలని ఎంపీపీ రామారావు కోరారు.



## సత్యారావు మాస్టారును సన్మానించిన ఎంపీ కలిశెట్టి



**మెరకముడిదాం నవంబర్ 17 మేజర్ న్యూస్ :** మరడాన.సత్యారావు మాస్టారుకు విద్యార్థులు అంటే ఎనలేని మక్కువ. ఆయన ఉపాధ్యాయ వృత్తిలో చేరినప్పటినుండి విద్యార్థుల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఆయన కృషి అభినందనీయం. విద్యాభివృద్ధికి ఆయన చేస్తున్న సేవాదృక్పదాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం విజయనగరం పార్ల మెంటు సభ్యులు కలిశెట్టి.అప్పలనాయుడు మరడాన అప్పలనాయుడు మాస్టారును అభినందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. సత్యారావు మాస్టారు నియోజక వర్గం లోని నాలుగు మండలాల లో గల పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణులైన వారందరు కూ, విమానం ఎక్కిస్తానని మాట ఇచ్చి విద్యార్థుల్లో పోటీతత్వం పెంచారు. దీంతో విద్యార్థులు పోటీ పడి ఎక్కువ మంది ప్రథమ శ్రేణి లో పాసై మంచి ప్రతిభను కనబరిచారు. ఈ పోటీ తత్వం వలన అందురు విద్యార్థులు ప్రతిభ కనబరచినా, విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రథమ శ్రేణి విద్యార్థులకు మాత్రమే విమాన ప్రయాణం ఎక్కించారు. 2024-25 విద్యా సంవత్సరానికి పదవతరగతి విద్యార్థులను విమానం ఎక్కించినందుకు గాను విజయనగరం పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు కలిశెట్టి అప్పలనాయుడు గోపన్నవలస ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మరడాన. సత్యారావుని సోమవారం శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా సత్యారావు మాస్టారు 2025-26 విద్యా సంవత్సరానికి గాను చీపురుపల్లి నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న విద్యార్థుల్ని విమానం ఎక్కిస్తానని ఎంపీ గారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం పూర్వపు టిడిపి ఇంచార్జి కుచర్లపాటి. త్రిమూర్తులు రాజు, సోమలింగాపురం టిడిపి నాయకులు ముదునూరు. బంగార్రాజు, రాష్ట్ర ఏపీటీఎఫ్ మాజీ అధ్యక్షులు దుమ్మెద టిడిపి నాయకులు సత్యం మాస్టారు, కొండ దాడి టిడిపి నాయకులు సాయిరాజు, వెదుల్లవలస మాజీ సర్పంచ్ సూర్యనారాయణ బిల్లలవలస రాజు పాల్గొన్నారు.

## ఎల్.కోటలో పలు భక్తి కార్యక్రమాలు





**లక్క వరపు కోట నవంబర్ (మేజర్ న్యూస్ 18) :** లక్క వరపు కోట మండల కేంద్రంలో మంగళవారం వేద పండి తులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో పలు పూజలు అభిషేకాది భక్తి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఉదయం వీరబద్ర స్వామి ఆలయంలో సామూహిక రుద్రాభిషేకాలు సాయంత్రం పట్టా లమ్మ తల్లి ఆలయంలో అమ్మ వారికి సామూహిక కుంకుమ పూజలు అలాగే బిసి కాలనీలో అయ్యప్ప స్వామి పూజలు తదితర భక్తి కార్య క్రమాలు శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో భక్తులు నిర్వహించడం జరిగింది.

# 32 వరి కుప్పలు దగ్నం



**బలిజిపేట నవంబర్ 18 మేజర్ న్యూస్ :** మండలంలో చిలకలపల్లి రెవెన్యూ గ్రామం లో 32 వరికుప్పలు దగ్నం . మండల తహసిల్దార్ బాల మురళి అందించిన వివరాలు ప్రకారం రంగుముద్రి గౌరు నాయుడు భూమి బౌరుబిల్లి .సాంబయ్య చెందిన సుమారు మూడు ఎకరాల పొలాల్లో వరి కుప్పలకు ప్రమాదవశాత్తు పక్కనున్న పొలాల్లో నిప్పు రవ్వలు వరికుప్పలపై పడడంతో మంటకి ఆహుతిని అయ్యాయని. సుమారు మూడు లక్షల రూపాయల ఆస్తి నష్టం అంచనాలు వేయడం జరిగిందని నివేదికను పై అధికారులకు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. తహసిల్దార్ తో పాటు మండల వ్యవసాయ శాఖ అధికారి శివ గణేష్. వీఆర్వో దేవా తదితరులు పరిశీలించారు.

## విద్యార్థినులకు పోషకాలతో వున్న ఆహారం అందించాలి





గరుగుబిల్లి, నవంబర్ 18, మేజర్ న్యూస్:రక్తహీనత నివారణే ధ్యేయం గా గురుకుల పాఠశాల మరియు కళాశాలలో చదువుతున్న విద్యార్థి నులకు పోషకాలతో కూడిన ఆహార మును అందించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు.మండల కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరి యు కళాశాలను మంగళవారం ఎంపీడీవో జి పైడితల్లి పరిశీలిం చారు.ఈసందర్భంగా గురుకుల పాఠశాల మరియు కళాశాలను పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించిన అనం తరం రుచి చూశారు.అదే విధంగా మధ్యాహ్నం అక్కడే విద్యార్థినులు తో పాటు గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి, ఇతర ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి ఎంపిడివోజి పైడితల్లి భోజనం చేశారు.విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సి పాల్ అరసాడ రజనీకుమారికి ఎంపీడీవో పైడితల్లి సూచించారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు విద్యార్థులకు అందించే ఆహారంలో పోషక విలువలు ఉండేలా చూసుకోవాలని తెలిపారు.ఆహారంలో ఆకుకూరలు తప్పని సరిగా వేయాలని పేర్కొ న్నారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనము ను అందజేయాలని ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారికి తెలియజే శారు.ఈపరిశీలనలో ఎంపీడీవో కార్యాలయం సీనియర్ సహాయ కులు పాండ్రంకి శ్రీనివాసరావు, గురుకుల పాఠశాల మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశానికి దిశా నిర్దేశం కల్పించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

– డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహానీయులు – డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో మాట్లాడిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర





**సీతానగరం నవంబర్ 18 మేజర్ న్యూస్ :** భారతదేశానికి దిశా నిర్దేశం కల్పించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఈ రోజుల్లో దళిత కుటుంబాలన్నీ ఆనందంగా గడుపుతున్నాయి అంటే దానికి ప్రత్యేక కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితమేనని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సీతానగరం మండలం నిడగల్లు గ్రామంలో గల కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిగా పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర విచ్చేశారు. ముందుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముందుగా ఎమ్మెల్యే కు గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహానీయులని, ఆయన పోరాట ఫలితంగానే మనకు రాజ్యాంగం వచ్చిందని అన్నారు. జై భీమ్ అన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు మనసులో ఉంచుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వారికే ఓటు వేయాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాజపు శ్రీను. రౌతు వేణుగోపాల్ నాయుడు. తేలు శేఖర్. కంకణపల్లి అరవింద్ తో పాటు పలువురు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై అవగాహన

రోగ క్రిమినాశక మందుల వినియోగంలో మార్గదర్శకాలు అనుసరించాలి : డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు




**పార్వతీపురం, నవంబర్18, మేజర్ న్యూస్ :** యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) యాంటీ బయోటిక్స్ మందులకు స్పందించకుండా వాటి సామర్థ్యాన్ని నిర్వీర్యం చేస్తూ, అంటువ్యాధుల చికిత్సను మరింత కష్టతరం చేస్తున్నదని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు పేర్కొన్నారు. వరల్డ్ యాంటీ మైక్రోబియల్ అవగాహన వారోత్సవం సందర్భంగా ఆరోగ్య కార్యాలయ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యశాఖ అధికారులు,సిబ్బందితో డిఎమ్.హెచ్ఓ పాల్గొని ఏఎంఆర్ పై అవగాహన కల్పించి తగు సూచనలు చేశారు. సరైన సూచనలు,నిర్దేశించిన ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారం యాంటీబయాటిక్స్ వాడకం వల్ల రోగకారక సూక్ష్మజీవులపై ఆ మందుల ప్రభావం క్రమేణా తగ్గి నిష్ఫలమౌతాయని అన్నారు.ఇలా కొనసాగితే రోగుల ఆరోగ్య భద్రతకు గణనీయమైన ముప్పు వాటిల్లుతుందని ఈ సవాలును ఎదుర్కోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు.యాంటీ బయోటిక్స్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని,అందరూ భాగస్వాములు కావాలన్నారు. నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించకుండా, ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఒక స్థాయి మించి యాంటీ బయోటిక్స్ వాడకంపై నియంత్రణ ఉండాలన్నారు.అనంతరం ఏఎమ్ఆర్ కు సంబంధించి వర్తమానాన్ని కాపాడుకోండి – భవిష్యత్తుని భద్రపర్చుకోండి స్లోగన్స్ నినదించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా వై. విజయ్ మోహన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.విజయపార్వతి,ప్రోగ్రాం అధికారులు డా టి.జగన్మోహన రావు, డా.రఘుకుమార్,డా.కౌశిక్,వై.మణి, సూపరింటెండెంట్ కామేశ్వర రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

– మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు – కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన పూర్ణచంద్రరావు



గరుగుబిల్లి, నవంబర్ 18, మేజర్ న్యూస్:ధాన్యం కొనుగోలు కేంద్రాల ను రైతులు సద్వినియోగం చేసు కోవడంతో పాటు ప్రభుత్వం ప్రకటిం చిన మద్దతు ధరను పొందాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ కార్యాలయం ఆవరణలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులు పండించిన ధాన్యమును సేకరించేం దుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రమును మంగళవారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు పెద్దింటి పూర్ణచం ద్రరావు ప్రారంభించారు.అనంతరం జరిగిన సమావేశంలో మండల పరి షత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు కేంద్రాలకు దాన్యమును విక్రయించి మద్దతు ధరను పొందాలని ఈ సం దర్భంగా ఎంపిపి రామారావు కోరా రు.రైతుల కష్టాలను తెలుసుకున్న కూటమి ప్రభుత్వం రైతులే దేశానికి వెన్నెముకగా భావించి రైతుల సంక్షే మం కోసం పండించిన ధాన్యము విక్ర యించేందుకు ఎటువంటి ఇబ్బందు లు లేకుండా ఉండేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రైతులు పండించిన ధాన్యమును కొనుగోలు కేంద్రాలకు విక్రయించాలన్నారు. రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమ%శీ% మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యమును కొనుగోలు కేంద్రాలకు విక్రయించి మద్దతు ధరను పొందా లన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తమునాయుడు, టిడిపి బి సి సెల్ కార్యదర్శి మరడాన తవిటినాయుడు, మండల టి డి పి కన్వీనర్ మరడాన నారాయణ స్వామి, తెలుగుదేశం పార్టీ నాయ కులు ముదిలిబాబు విజయ వాంకుసం, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాసరావు, రావు పల్లి సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు(మహేష్), నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపినాయుడు, రౌతు రామినాయుడు,పెద్దింటి శ్రీధర్, నల్ల శ్రీరాములునాయుడు, పెదిరెడ్డి శ్రీనివాసరావునాయుడు, బోను చంద్రశేఖరరావు,అక్కేన రామక్రిష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి టి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నా రు.

## ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించిన శక్తి టీం బృందం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ డీఎస్పీ రాంబాబు ఆదేశాలమేరకు శక్తి టీం బృందం పాలకొండలోని పలు కూడళ్లవద్ద ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించారు. భవిష్యత్తులో పాలకొండ నగరంలో ఈవ్ టీజింగ్ లు జరగకుండా, మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే కఠినమైన శిక్షలు ఉంటాయని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మహిళలు, బాల బాలికల రక్షణ కొరకు రూపొందించబడిన శక్తి యాప్ యొక్క ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాన్ని పాలకొండ శక్తి టీమ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీరామ డిగ్రీ కాలేజ్ పాలకొండ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఏఎస్ఐ ఝాన్సీ బాయి, మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని చెప్పారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మంచి, చెడులను గుర్తించి, తల్లితండ్రులను, పెద్దవారిని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచి నడవడికతో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాక్షించారు.

**బాలబాలికల రక్షణ కోసం 1972 :** సైబర్ క్రైమ్ కొరకు 1930 నంబర్లను సంప్రదించాలని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు , మహిళా ఏఎస్ఐ జి ఝాన్సీ భాయ్ , ప్రకృతంబ కానిస్టేబుల్స్, ఏ.రాము, గణపతి, గణేష్ బాబు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వ్యాస రచన చిత్ర లేఖన పోటీలు



**సీతంపేట నవంబర్ 18 మేజర్ న్యూస్ :** 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 5వ రోజు పిల్లలకు వ్యాస రచన,మరియు చిత్ర లేఖనంపై పోటీ పెట్టడం జరిగింది.స్థానిక గవర్నమెంట్ హై స్కూల్ లో సుమారు 40 మంది విద్యార్థిని, విద్యార్దులు వ్యాస రచన అంశం, చిత్ర లేఖనం" యువతపై మాదక ద్రవ్యాల ప్రభావం" పోటీ పెట్టడం జరిగింది. విజేతలకు 20వ తేదీన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు జి.పార్వతి, స్కూల్ అసిస్టెంట్లు ఎం శివకుమార్, ఫాణి గ్రహి, వి ఎస్, ఏ గౌరీశంకర్,జి భారతి పాల్గొన్నారు.గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు సహాయకుడు రామకృష్ణ పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, నవంబర్ 18, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం తాళ్లబురిడి గ్రామంలోని బంగారమ్మ తల్లి గుడి వద్ద గ్రామస్థులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి మంగళవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర హాజరయ్యారు. ఈ మార్గంలో ఉన్న ఏరును దాటుతూ ఎమ్మెల్యే అమ్మవారి గుడి కి చేరుకున్నారు. అక్కడ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కొంతమంది భక్తులకు ఎమ్మెల్యే స్వయంగా వడ్డించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# హిందీ భాషాభివృద్ధికి సి.ఎల్. నాయుడు కృషి అభినందనీయం

**– హిందీ మంచ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం – సి. యల్. నాయుడు సేవలను ప్రశంసించిన హైకోర్టు న్యాయవాది నరసింహారెడ్డి**



**పాలకొండ, మేజర్ న్యూస్ :** గత మూడు దశాబ్దాలుగా జాతీయ భాష హిందీ అభివృద్ధికి సి.ఎల్ నాయుడు (పాలకొండ) విశేష కృషి చేస్తున్నారని హిందీ ప్రచార సభ కేంద్ర ప్రధాన కార్యదర్శి ఎస్. గైబువల్లి అన్నారు. హిందీ మంచ్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం విశాఖపట్నంలోని మధురవాడలో జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల హిందీ సదస్సులో సిఎల్ నాయుడు ను హిందీ మంచ్ సంస్థ ద్వారా ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రముఖ న్యాయవాది జే.వి. నరసింహారెడ్డి మాట్లాడుతూ, వందలాదిమంది ప్రభుత్వ హిందీ ఉపాధ్యాయులను తయారు చేసిన ఘనత సీ. ఎల్. నాయుడుది అని అన్నారు. హిందీ మంచ్ వ్యవస్థాపకులు కోనే శ్రీధర్ మాట్లాడుతూ, ఏపీ హిందీ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న సి. ఎల్. నాయుడు రాష్ట్రమంతటా హిందీ భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. సదస్సులో భాగంగా సి.ఎల్ నాయుడును ప్రతినిధులు శాలువ కప్పి, జ్ఞాపిక, పుష్పగుచ్ఛములతో సత్కరించారు. ఈ సందర్భంగా సీ. ఎల్. నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో హిందీ పండిట్ ట్రైనింగ్ కాలేజీల పునరుద్ధరణకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కే. రామ్మోహన్ నాయుడులు రాష్ట్రంలో హిందీ భాష అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మన్మధరావు సిద్ధాంతి, హిందీ ప్రచార సభ కన్వీనర్ చొంగ శివానంద్, ఉపాధ్యాయ పండిత పరిషత్తు నాయకులు ఏలూరి శ్రీనివాసరావు, హిందీ మంచ్ శ్రీకాకుళం జిల్లాశాఖ అధ్యక్షులు కనుగుల సత్యం, విజయనగరం జిల్లాశాఖ అధ్యక్షురాలు పి.ఉమాబాల, మూడు జిల్లాల కమిటీల ప్రతినిధులు, హిందీ భాషాభిమానులు పాల్గొన్నారు.

# నేడు రైతులు ఖాతాల్లోకి "అన్నదాత సుఖీభవ"నగదు జమ

**– మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు – రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం... ఎంపీపీ రామారావు**



**గరుగుబిల్లి, నవంబర్ 18, మేజర్ న్యూస్ :** రైతులకు అవసరమైన వ్యవసాయ పెట్టుబడుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పీఎం కిసాన్ తో పాటు అన్నదాత సుఖీభవ పథకం కు సంబంధించిన నిధులు బుధ వారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీలు విడుదల చేయడం జరుగుతుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు తెలిపారు.మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయమును 14 వేల రూపాయ లు అంద జేయడం జరుగుతుంద న్నారు.అదే విధంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద మూడు విడతలుగా ఆరు వేల రూపాయలను అందించడం జరుగు తుంద న్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు పలు పథ కాలు అమలు చేయడం జరుగుతుం దని ఎంపీపీ రామారావు పేర్కొన్నా రు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందన్నా రు.అర్హులైన ప్రతి ఒక్క రైతుకు అన్న దాత సుఖీభవ పథకం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్నదాత సుఖీభవ పథకమును మంజూరు చేయడం జరుగుతుంద న్నారు.

## రైతు పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు : కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు



**గరుగుబిల్లి, నవంబర్ 18, మేజర్ న్యూస్ :** రైతు పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు అన్నారు.మండల పరిధిలోని నాగూ రు గ్రామంలో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.పి ఎం కిసాన్ రెండు వేల రూపాయలతో పాటు అన్నదాత సుఖీభవ అయిదు వేల రూపాయలు కలిపి ఈనెల 19వ తేదీన రైతులు ఖాతాకే జమ చేయ డం జరుగుతుందని రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ప్రకటించడం జరిగిందన్నా రు.కూటమి ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతు పక్షపాతి అని చెప్పటానికి నిదర్శనమని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక రెండవ విడత నిధులను ప్రకటించడం ఆనందంగా ఉందని రైతు కష్టాలను తీర్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు ఎల్లప్పుడూ ముందుంటారన్నా రు.ఈసందర్భంగా రైతుల తరపున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబునాయుడుకు, వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చం నాయుడుకు, కురుపాం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గురుకుల విద్యార్థులకు వ్యాసరచన,క్విజ్ పోటీలు

**పరిశీలించిన కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి – గ్రంథాలయ నిర్వాహకులు మధు,గ్రంథాలయ అధికారి కె.శ్రీదేవి**



**గరుగుబిల్లి, నవంబర్ 17, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చక్కగా చదువు కుని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని గరుగుబిల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి అన్నారు.గరుగుబిల్లి శాఖ గ్రంథాల యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరి యు కళాశాల విద్యార్థులకు గురు కుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల అరసాడ రజనీ కుమారి సహాయ సహకారాలతో వ్యాసరచన మరియు క్విజ్ పోటీల ను నిర్వహించారు.ఈసందర్భంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న క్విజ్ మరియు వ్యాసరచన పోటీలను ప్రిన్సిపాల్ రజనీకుమారి పరిశీలిం చారు.అనంతరం గురుకుల పాఠ శాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ రజనీకుమారి మాట్లాడుతూ గ్రంథా లయాలను విద్యార్థులు ఉపయోగిం చుకోవాలని కోరారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠ శాల మరియు కళాశాల వైస్ ప్రిన్సి పాల్ గర్భాపు లక్షుమమ్మ మాట్లా డుతూ గ్రంధాలయాల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం వల్ల ఎంతో ఉపయోగమని పేర్కొన్నా రు.శాఖా గ్రంథాలయం నిర్వాహకు లు నల్ల మధుసూదనరావు మాట్లా డుతూ విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట కేటాయించుకుని గ్రంథాలయా లకు వచ్చి పుస్తకాలను చదువుకో వాలని కోరారు.ఈకార్యక్రమంలో కళాశాల గ్రంధాల అధికారి కె మాధవి తదితరులు పాల్గొన్నారు.

# దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులు అరికట్టాలి...

**- జనగణనలో కులగణన చేపట్టాలి...**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్ డిమాండ్...**




**నరసన్నపేట, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళిత, గిరిజన, మైనారిటీల పై దాడులు విపరీతంగా పెరిగాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్ అన్నారు.మంగళవారం సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా సారవకోట మండల తహాసిల్దార్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మగౌరవం కోసం దేశవ్యాప్త ఆందోళన చేయాలని సిపిఐ జాతీయ సమితి పిలుపును ఇచ్చిందని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత గిరిజన మైనారిటీల వర్గాలపై దాడులు మితిమీరిపోయాయని అన్నారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతోందని, అణిచివేత, అంటరానితనం, కులాల మతాల మధ్య విద్వేష సాగుతుందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు , సామాజిక న్యాయం, సమానత్వాన్ని పాతర వేస్తున్నారని అన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం షెడ్యూల్ కులాలు ఎస్సీ,ఎస్టీ, మహిళలపై అనేకమైన నేరాలు మోపడం విచారకరమని అన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై సనాతనవాదే దాడికి పాల్పడిన ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని, మోదీ పాలనలో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రక్షణ ప్రశ్నార్థకరమైనదని , అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయని అన్నారు. గిరిజనుల పొట్ట కొట్టేలా, అడవి బిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారని ఈ విధానాలు సమాజానికి దేశానికి అత్యంత ప్రమాదకరమని అన్నారు. ఈ పరిస్థితులలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామిక హక్కులను హరించే శక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడేందుకు ముందుకు కదలాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని, గత స్థానిక సంస్థలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారని, తెలంగాణలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి అందుకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందని, అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా జన గణనలో కుల గణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిరుపతిరావు, ch.లవ కుమార్, భాస్కర్ రావు, వసంత్, కుమార్, ధర్మారావు, చిన్న, యోశోద తదితరులు పాల్గొన్నారు.

# యువతను చైతన్య పరిచే కార్యక్రమాలతో ముందుకువెళ్ళాలి

**- జోన్ చైర్మన్ లయన్ రమణ సాహూ**




**శ్రీకాకుళం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** ప్రజలకు, ముఖ్యంగా యువతను దిశానిర్దేశం చేస్తూ, చైతన్య పరిచే కార్యక్రమాలతో ముందుకువెళ్ళాలని, లయన్స్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ లయన్ రమణ సాహూ అన్నారు. స్థానిక రామ లక్ష్మణ జంక్షన్ కూడలిలోగల హోటల్ గ్రాండ్ లో, జోనల్ అడ్వైజరీ సమావేశం నిర్వహించారు. జోన్ చైర్మన్ లయన్ రమణ సాహూ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నామని, వారితోపాటు ప్రజలకు, ముఖ్యంగా యువతకు దిశానిర్దేశం చేసే కార్యక్రమాలను నిర్వహించి, వారిలో మార్పు తీసుకురావాలని, పర్యావరణం, మొక్కలను నాటించి, వాటి పరిరక్షణ బాధ్యతను అందించటం, డ్రగ్స్, క్యాన్సర్ పై అవగాహన, ప్లాస్టిక్ నివారణ, వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, అవయవదానంపై అవగాహన, నేత్రదానంతోపాటు, లయన్స్ ఇంటర్నేషనల్ ముఖ్య స్తంబాల కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని మంగళవారం పిలుపునిచ్చారు. ముఖ్యంగా మెంబర్షిప్ పెరుగుదల, లయన్స్ క్లబ్ అభివృద్ధి, ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ కు మనం ఇచ్చే దన్ను పై ప్రత్యేక దృష్టిసారించి, ఇందులో భాగముగా లయన్స్ గవర్నర్ డి. సూర్యప్రకాష్, వైస్ గవర్నర్ కె.వి.సుబ్బరాజు, జీఎంటీ కోఆర్డినేటర్ డి.ఎస్.ఎస్.వి. వర్మ, డిసి వి.ఎం. రావు లు, జిల్లా లయన్స్ క్లబ్ సేవలను కొనియాడారు. అనంతరం లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ డిసి పొన్నాడ.రవి కుమార్, హర్షవల్లి డిసి హరికాప్రసాద్, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం బరాటం.లక్ష్మణ రావు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ కార్యదర్శి టెక్కం రామ్ గోపాల్, కోశాధికారి బరాటం.కృష్ణ చైతన్య, హర్షవల్లి కార్యదర్శి లక్ష్మణ రావు, కోశాధికారి నాయుడు, లయన్స్ క్లబ్ ఆమదాలవలస , నరసన్నపేట,పొందూరు, సభ్యుల బృందం పాల్గొన్నారు.

# బుధవారం ఎమ్మెల్యే డైరీ - పలాస



**పలాస, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** బుధవారం పలాస శాసనసభ్యులు గౌతు శిరీష కార్యక్రమాల వివరాలు. ఉదయం 9:30 గంటలకు నువ్వలరేవు లో అప్రోచ్ రోడ్ నిర్వాసితులతో సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1.00 గంటకు పలాస మండలం గోదావరి పురం గ్రామంలో అయ్యప్ప స్వామి భిక్ష కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు మందస మండలం భోగాపురంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండవ విడత కార్యక్రమంలో పాల్గొంటారు.

# శీతాకాలం లో వచ్చే వ్యాధులు పై ఆర్ఎంపి వైద్యులకు అవగాహన సదస్సు




**టెక్కలి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం మెడికవర్ ఆసుపత్రి వైద్యులుప్రముఖ న్యూరాలాజిస్ట్ డాక్టర్ సందీప్ గ్రామీణ వైద్యులకు.టెక్కలి కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు ఆర్ ఎల్. రాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో సీతాకాలం లో వచ్చే వ్యాధులు పై శ్రీకాకుళం మెడికవర్ ఆసుపత్రి వైద్యులుఎమర్జన్సీ డా, కోట బాల సూర్య ప్రకాష్ ప్, తండ్యాల నరేష్, డా శ్యాం ప్రసాద్ వంశీ, డా ఎస్ మనోజ్ కుమార్, పిల్లలు వైద్యనిపుణులు డా మొదలవలస రంగా పిల్లలు కు పెద్దలకు ఈ టైం లో వచ్చే వ్యాదులు పై అనగా మలేరియా, డెంగూ, టైఫాయిడ్ వచ్చే వ్యాదులు పై అవగాహన కల్పించారు. రాష్ట్ర అధ్యక్షులు తర్లా భాస్కరరావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ప్రధమ చికిత్స మాత్రమే చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రదా న కార్యదర్శి సత్తారు రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు తర్లా భాస్కరరావు.ఏరియా కమిటీకార్యదర్శిటీయాదవరావు.దీనబందు, మెడికవర్ ఆసుపత్రి సిబ్బంది మూర్తి, శ్రీనివాసరావు, తవిటి రాజు చిరంజీవులు,మరియు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**అరకులోయ, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి సూచించారు. మండలంలోని కొత్తభల్లుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు సైబర్ నేరాలపై పోలీసులు మంగళవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల బారినపడి మోసపోవద్దన్నారు.సైబర్ నేరగాళ్ల మోసాలకు బలి కావొద్దంటూ తల్లిదండ్రులు, బంధువులకు తెలియపరచాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాలరావు,కొత్తభల్లుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. పద్మావతి,ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో హౌసింగ్ సందడి:పేట నియోజకవర్గ కన్వీనర్ వెంకటేష్



**నక్కపల్లి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో హౌసింగ్ సందడి మొదలైందని పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు.మంగళవారం నక్కపల్లి పార్టీ కార్యాలయమ లో కన్వీనర్ వెంకటేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ సమయంలో హౌసింగ్ రంగంలో అనేక అవకతవకలు చోటుచేసుకోవడంతో పాటు, లబ్ధిదారుల ఇళ్లకు సంబంధించిన బిల్లులు పూర్తిగా చెల్లించలేదని ఆయన గుర్తు చేశారు. ఎన్డీయే ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తరువాత, గత పాలనలో అసంపూర్తిగా మిగిలిన ఇళ్లను పూర్తి చేయడానికి ప్రతి ఇంటికీ అదనంగా ?50,000 మంజూరు చేసి, వేలాది కుటుంబాలకు పూర్వ గృహ స్వప్నం నెరవేర్చిందని వెంకటేష్ తెలిపారు. ఇప్పటికే పూర్తి అయిన ఇళ్లకు రాష్ట్రవ్యాప్తంగా అత్యంత వైభవంగా గృహ ప్రవేశాలు నిర్వహించబడినట్లు కూడా ఆయన పేర్కొన్నారు. 2029 వరకు ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులు తమ వివరాలను సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నెల చివరి వరకు నమోదుకు అవకాశం ఉన్నందున, ఇల్లు నిర్మించుకోవాలనుకునే లబ్ధిదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కూటమి నాయకులు కూడా హౌసింగ్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టి, గ్రామాల్లో ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని కొప్పిశెట్టి వెంకటేష్ సూచించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు. గింజాల లక్ష్మణరావు, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు దార్ల కృష్ణ, నెల్లిపూడి సర్పంచ్. సురేష్ వర్మ, అమలాపురం సర్పంచ్ శంకరరావు, కొండబాబు, గరికిన సూకరాజు, తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



**టెక్కలి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. హెచ్ ఎం శోభారాణి నేతృత్వంలో ఉపాధ్యాయులు న్యాయనిర్ణేతలుగా ఉన్నారు. 'మానవ సంబంధాలు' అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థుల వాగ్ధాటిని, విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. లైబ్రేరియన్ బి. రూపవతి పాల్గొన్నారు.

# పరామర్శించిన వైసిపి నాయకులు

**డుంబ్రిగుడ, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలోని గుంట గన్నెల పంచాయతీ లక్క గ్రామానికి చెందిన వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామచందర్ తాత లైకోన్ (102) మంగళవారం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేగం చాణక్య తో పాటు సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కే హరి,అపార్టీ మండల అధ్యక్షుడు పి పరశురాం తో పాటు పలువురు నాయకులు ఆ గ్రామము సందర్శించి వారి కుటుంబీకులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ భూతి ఇంచార్జి విజయ్, అరమ పంచాయతీ ఎంపీటీసీ తుమ్ నాథ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన కోరుతూ పోలీస్ శాఖ వారు సైకిల్ ర్యాలీ అవగాహన సదస్సు

**- అచ్చుతాపురం సిఐ చంద్రశేఖర రావు**

**అచ్చుతాపురం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** డ్రగ్స్ నిర్మూలన కోరుతూ పోలీస్ శాఖ వారు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నుండి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు చేపడుతున్న సైకిల్ ర్యాలీని ఎలమంచిలి నియోజవర్గంలో అచ్చుతాపురంలో ఎంపీడీవో చిన్నారావు సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రావు ఎంఈఓ వైద్య అధికారిని ఎస్సై వెంకట్రావు డిటి శ్యాము ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర రావు ఎంపీడీవో చిన్నారావు మాట్లాడుతూ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర రావు ఎంపీడీవో చిన్నారావు డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల నిర్మూలనకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ యువ నాయకులు మరియు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ , రాష్ట్ర హెూం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు డి ఐ జి గోపిశెట్టినాథ్ ఎనలేని కృషి చేస్తున్నారని. దానికి అనుగుణంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల నిర్మూలనకు క్యాబినెట్ ఉప సంఘం ఏర్పాటు చేసి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారని. ఈగల్ టీం అనే ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి, గంజాయి మరియు డ్రగ్స్ అమ్ముతున్న మరియు వినియోగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారని, డ్రగ్స్ నిర్మూలించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, దీనికి ఎవరు సహకరించిన ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని, విద్యార్థులు మరియు యువత ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండి, గ్రామాల్లో చైతన్యం కల్పించి, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చుతా కాలేజ్ కరస్పాండెంట్ పల్లె శేఖర్రావుఅచ్చుతా కాలేజ్ కరస్పాండెంట్ పల్లె శేషగిరిరావు కాలేజీ విద్యార్థులు క్రైట్స్ విద్య విద్యాసంస్థలు కస్పాండెంట్ రెడ్డి చిరంజీవి రెడ్డి గణేష్ విద్యార్థులు ప్రశాంతి పాలిటెక్నిక్ కాలేజ్ విద్యార్థులు అధికారులు తదితరులు పాల్గొన్నారు అచ్చుతాపురం నవంబర్ 18 మేజర్ న్యూస్..డ్రగ్స్ నిర్మూలన కోరుతూ పోలీస్ శాఖ వారు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నుండి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు చేపడుతున్న సైకిల్ ర్యాలీని ఎలమంచిలి



నియోజవర్గంలో అచ్చుతాపురంలో ఎంపీడీవో చిన్నారావు సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రావు ఎంఈఓ వైద్య అధికారిని ఎస్సై వెంకట్రావు డిటి శ్యాము ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర రావు ఎంపీడీవో చిన్నారావు మాట్లాడుతూ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర రావు ఎంపీడీవో చిన్నారావు డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల నిర్మూలనకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ యువ నాయకులు మరియు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ , రాష్ట్ర హెూం శాఖజెట్టి మంత్రివర్యులు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు డి ఐ జి గోపినాథ్ జెట్టి ఎనలేని కృషి చేస్తున్నారని. దానికి అనుగుణంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల నిర్మూలనకు క్యాబినెట్ ఉప సంఘం ఏర్పాటు చేసి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారని. ఈగల్ టీం అనే ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి, గంజాయి మరియు డ్రగ్స్ అమ్ముతున్న మరియు వినియోగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారని, డ్రగ్స్ నిర్మూలించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, దీనికి ఎవరు సహకరించిన ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని, విద్యార్థులు మరియు యువత ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండి, గ్రామాల్లో చైతన్యం కల్పించి, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చుతా కాలేజ్ కరస్పాండెంట్ పల్లె శేఖర్రావుఅచ్చుతా కాలేజ్ కరస్పాండెంట్ పల్లె శేషగిరిరావు కాలేజీ విద్యార్థులు క్రైట్స్ విద్య విద్యాసంస్థలు కస్పాండెంట్ రెడ్డి చిరంజీవి రెడ్డి గణేష్ విద్యార్థులు ప్రశాంతి పాలిటెక్నిక్ కాలేజ్ విద్యార్థులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గంజాయి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**- నర్సీపట్నంలో డిఐజి వార్షిక తనిఖీలు**

**- సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- ఏజెన్సీ అభివృద్ధి కోసమే మావోయిస్టుల ఏరివేత**

**- విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి**

**నర్సీపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గంజాయి రహిత సమాజాన్ని నిర్మించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ఏఎస్పీ కార్యాలయాన్ని రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి. అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా సందర్శించి వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరును సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పలు కీలక విషయాలను వెల్లడించారు.



**- గంజాయిపై ఉక్కుపాదం - 'అభ్యుదయం' ప్రారంభం**

ఒడిశా నుంచి ఏజెన్సీ ప్రాంతాల ద్వారా జరుగుతున్న గంజాయి రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని డిఐజి గోపీనాథ్ జెట్టి తెలిపారు. గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు 'అభ్యుదయం' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని సబ్ డివిజన్ పరిధిలో వారం రోజుల క్రితం ప్రారంభించినట్లు చెప్పారు. గత ఏడాది కాలంలో సుమారు 870 కేసుల్లో 2,500 మందిని అరెస్టు చేశామని, అక్రమ ఆస్తుల జప్తులో భాగంగా ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ ద్వారా 14 మంది ఆస్తులను ఫ్రీజ్ చేశామని వివరించారు. 'సంకల్పం' కార్యక్రమం ద్వారా 12 లక్షల మంది ప్రజలకు, 4 లక్షల మంది విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు.

**- మావోయిస్టుల ఏరివేత నిరంతరం కొనసాగుతుంది అని తెలిపారు**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్ గురించి ప్రస్తావిస్తూ, అభివృద్ధికి ఆటంకంగా మారుతున్న మావోయిస్టుల ఏరివేత చర్యలు కొనసాగుతాయని డిఐజి గోపీనాథ్ జెట్టి స్పష్టం చేశారు. శాంతిభద్రతలు ఉన్నచోటే అభివృద్ధి సాధ్యమని, గిరిజన ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. కూంబింగ్ ఆపరేషన్లు నిరంతర ప్రక్రియ అని ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి మావోయిస్టులు మన ప్రాంతం వైపు వస్తున్నారని వారిని గమనించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**- సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం**

ఇటీవల కాలంలో సైబర్ నేరాలు, సోషల్ మీడియా మోసాలు, రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని డిఐజి ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టులు, జాబ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద మెసేజ్ లు, ఫోన్ కాల్స్ వస్తే నమ్మవద్దని, వెంటనే 1930 హెల్ప్ లైన్ కి లేదా 100 కి కాల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి పి శ్రీనివాసరావు. నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ రేవతమ్మ. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు. సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న. సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణయ్య సబ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టులో జాతీయ దత్తత అవగాహన అవగాహన కార్యక్రమం

**- చట్టవ్యతిరేక దత్తత వద్దు చట్టపరమైన దత్తత ముద్దు**

**-జిల్లా మిషన్ కోఆర్డినేటర్ మేరీ సువార్త**



**నర్సీపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** సమగ్ర శిశు అభివృద్ధి పథక కార్యాలయం నర్సీపట్నం వేదికగా జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ద్వారా "జాతీయ దత్తత అవగాహన మాసోత్సవం" నవంబర్ 1వ తేదీన నుండి 30 వరకు అనేక రకాల కార్యక్రమాలు పెట్టటం జరుగుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ రమణి తెలిపారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం జిల్లాలో గల "ప్రత్యేక అవసరాలు" గల పిల్లలను గుర్తించి వారిని అధికారిక దత్తత ప్రక్రియ ద్వారా దత్తత ఇచ్చే విధంగా చేయటం దీని ముఖ్య ఉద్దేశ్యం. దీనికి ముఖ్య అతిథిగా కె. మేరీ సువార్త, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ వచ్చి మాట్లాడుతూ ప్రత్యేక అవసరం పిల్లలను గుర్తించి వారిని దత్తత ఇచ్చేవిధంగా అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిశు అభివృద్ధి పథక అధికారిని జి.వి. రమణి రమణి మాట్లాడుతూ చట్టవ్యతిరేక దత్తత వద్దు చట్టపరమైన దత్తత ముద్దు అని తెలిపారు. ఎమ్. రమేష్, జిల్లా బాలల సంరక్షణ అధికారి మాట్లాడుతూ పిల్లలకు సంబంధించి ఏదైనా అవసరమైతే వీటికి సంబంధి 24 గంటలు అందుబాటులో 1098,181,112,100 ఉన్నాయని తెలిపెను. కె.ఎల్.మనోహార్, రక్షణ అధికారి మాట్లాడుతూ దత్తత ప్రక్రియ కేంద్ర దత్తత వనరుల విభాగం ద్వారా ఏ విధంగా చేయాలనే అంశాన్ని తెలిపెను. ఈ కార్యక్రమంలో ఎ. రూప, సామాజిక కార్యకర్త, మహాలక్ష్మి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, సూపర్వైజరస్ మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాచారచన పోటీలు

**నర్సీపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** గ్రంథాలయాల వారోత్సవాలు సందర్భంగా మంగళవారం నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులకు "స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర" అన్న అంశం మీద వ్యాసరచన పోటీని గ్రంథాలయ అధికారిని పి దమయంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ ఇంటర్మీడియట్ కాలేజీలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలకు చెందిన అధ్యాపకులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి ప్రభాకర్ పర్యవేక్షించారు. రేపటి దినాన జరగనున్న రంగవల్లి పోటీ కార్యక్రమానికి విద్యార్థినిలు వచ్చి పాల్గొనవలసిందిగా గ్రంథాలయ అధికారిని కోరారు.



# భారతదేశపు మొట్టమొదటి, అతిపెద్ద 3డీ కాంక్రీట్ ప్రింటెడ్ మిలిటరీ ఇన్సిగ్నియా ప్రవేశ ద్వారం ఆవిష్కరణ

**విశాఖపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** భారతదేశ సైనిక వారసత్వానికి, డిజిటల్ నిర్మాణ రంగ భవిష్యత్తుకు అద్భుతమైన నివాళిగా, హైదరాబాద్‌కు చెందిన డీప్‌టెక్ సంస్థ అయిన సింప్లిఫోర్జ్ (Simpliforge) సంస్థ, ఐఐటీ హైదరాబాద్‌తో కలిసి దేశంలోనే మొట్టమొదటి, అతిపెద్ద మిలిటరీ ఇన్సిగ్నియా ప్రవేశ ద్వారాన్ని(ఆర్చ్) అభివృద్ధి చేసింది. ఈ అద్భుతమైన నిర్మాణం కేవలం ప్రవేశ ద్వారం మాత్రమే కాదు, ఇదొక గొప్ప సందేశం. దీని కొలతలు 5.7 మీటర్ల పొడవు, 3.2 మీటర్ల వెడల్పు, 5.4 మీటర్ల ఎత్తు ఉన్నాయి. సింప్లిఫోర్జ్ కంపెనీకి చెందిన అత్యాధునిక రోబోటిక్ ఆర్మ్ ఆధారిత 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ సాంకేతికతతో దీన్ని నిర్మించారు. రక్షణ రంగ నిర్మాణాలలో కొత్త ఆవిష్కరణలకు ఇది చాలా ముఖ్యమైన మెట్టు. పులి బొమ్మతో (టైగర్ థీమ్) ఉన్న ఈ ప్రవేశ ద్వారం కంటోన్మెంట్ లోపల ఉండే ఇండోర్ స్పోర్ట్స్ అరేనాలోకి దారి తీస్తుంది. అంటే, ఇది అవసరమైన నిర్మాణాన్ని (ఫంక్షనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) చిహ్న రూపకల్పనతో (సింబాలిక్ ఆర్కిటెక్చర్) చక్కగా కలిపింది. ఈ ప్రాజెక్టును కల్నల్ అఖిల్ సింగ్ చారక్ దార్శనికతతో రూపొందించారు. దీని నిర్మాణం, డిజైన్ అభివృద్ధిని ఐఐటీ హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ కె.వి.ఎల్.సుబ్రమణియం (హెచ్‌ఏజీ), సింప్లిఫోర్జ్ కంపెనీ భాగస్వామ్యంతో చేపట్టారు. ఫైజాన్ చౌదరి (ఫౌండర్ & సీఓఓ, సింప్లిఫోర్జ్) ఈ ప్రాజెక్టుకు అభివృద్ధి భాగస్వామిగా వ్యవహరించారు. ఈ ద్వారం మొదలుపెట్టిన ఆలోచన నుంచి పూర్తి అయ్యే వరకు, దాని గుండా వెళ్లే అందరిలో గౌరవం, సొంతం అనే భావం, గర్వం పెంచడానికి చాలా శ్రద్ధగా తయారు చేశారు. చూడటానికి చాలా అద్భుతంగా ఉన్న దీని రూపం కేవలం ఒక గుర్తు మాత్రమే కాదు. స్వదేశీ సాంకేతికత, అందరి సహకారం ద్వారా మన భారత రక్షణ రంగం నిర్మాణాలలో ఎలాంటి అద్భుతాలు చేయగలదో చెప్పే ఒక భవిష్యత్తు నిదర్శనం.



## అతివైభవంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ



ఎల్ ఎన్ పేట / హిరమండలం, నవంబర్ 17, మేజర్‌న్యూస్: హిరమండలం, గొట్టా బ్యారేజీ జంక్షన్ లో మంగళవారం సాయంత్రం సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, జనసేన సీనియర్ నాయకురాలు కొరికాన భవాని దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమాన్ని అతి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేరళ రాష్ట్రం నుంచి అయ్యప్ప స్వామి దేవాలయ అర్చకులు యం యన్ రేజికుమార్ సంబ్రాది హాజరై మేళతాళాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలతో మహా పడి పూజా మహోత్సవాన్ని ప్రారంభించారు.పాతపట్నం నియోజకవర్గ పరిధిలో ఉన్న పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి దీక్ష చేస్తున్న భక్తులు,భవాని భక్తులు,స్థానిక ప్రజలు ఈ పూజలో పాల్గొన్నారు. విద్యుత్ అలంకరణ నడుమ భజన పాటలు, శరణుగోషాలతో అత్యంత వైభవంగా పడి పూజా మహోత్సవాన్ని నిర్వహించారు.అయ్యప్ప స్వామి పూజ కోసం వేసిన ఆలయ నిర్మాణపు పూల అలంకరణలు,లైట్ సెట్టింగ్ లు ప్రతీ ఒక్కరికి ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కొరికాన రవికుమార్, భవాని మాట్లాడుతూ అయ్యప్ప స్వామిపై అంకితభావంతో ఈ మహా పడిపూజను నిర్వహించామని,ఈ నియోజకవర్గ ప్రజలు అష్ట ఐశ్వర్యాలు లు, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవితం సాగించాలని స్వామి వారిని ప్రార్థించామని వారు తెలియజేశారు. పూజానంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ మహాపడి పూజా మహోత్సవానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లీడ్ బ్యాంక్ జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం

### – జిల్లా స్థాయి సమీక్ష సమావేశం



శ్రీకాకుళం, నవంబర్ 18, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా స్థాయి లీడ్ బ్యాంక్ కమిటీ సమావేశాను నిర్వహించారు. జిల్లాలో వున్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల అధికారులతో వివిధ సంక్షేమ పథకాలు అమలులో బ్యాంకుల ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రధానంగా రైతులకు వ్యవసాయ ఋణం, విద్యార్థుల ఎడ్యుకేషన్ ఋణాలు మంజూరు మరియు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన లావాదేవీలు సకాలంలో జరిగేటట్లు చూడాలని బ్యాంక్ అధికారులతో అన్నారు. ఈ సందర్భంగా బ్యాంకులతో అనుసంధానమైన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధికి కారణమైన అన్నిటిపైన వివరంగా అడిగారు. యం.యస్.యం.ఇ ఋణాలు, కిసాన్ వికాస్ యోజన, పి.యం.ఇ.జి.పి. మరియు పి.యం.ఎఫ్.యం.ఇ. ఋణాలు, యస్.సి, యస్.టి. కులాలకు లోన్లు, క్లస్టర్ క్యాంపుల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. మత్స్య శాఖ అధికారులతో మెరైన్ ఫిషర్మెన్లకు లోన్లు, మిల్లర్ల సమస్యలపై చర్చించారు. మెప్మా, డి.ఆర్.డి.ఎ. శాఖ అధికారులతో బ్యాంకుల నుంచి సకాలంలో పనులు జరుగుతున్నాయా తదితర విషయాలను అడిగి బ్యాంక్ అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఎల్.డి.యం. పి.శ్రీనివాసరావు, రీజనల్ హెడ్. పి.రాజా, వ్యవసాయ శాఖ జె.డి, యస్.సి. కార్పోరేషన్ ఈ.డి, విద్య, వ్యవసాయ, మత్స్య,మెప్మా,డి.ఆర్.డి.ఎ. నాబార్డు తదితర శాఖాధికారులు మరియు జిల్లాలో వున్న అన్ని బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షులు ని కలసిన కొత్తూరు నేతలు



కొత్తూరు, నవంబర్ 17, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ను విశాఖపట్నం లోని ఆయన క్యాంపు కార్యాలయం లో పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల నేతలు మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. స్థానిక సమస్యలను పరిష్కారం కొరకు చర్యలు చేపట్టాలని ఆయనను కలసిన నేతలు పేర్కొన్నారు. కొత్తూరు మండల కేంద్రం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరైందని, ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదని కొత్తూరు నేతలు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. అదేవిధంగా కొత్తూరు సామాజిక ఆసుపత్రి భవనాలు నిర్మాణం నత్తనడక గా నడుస్తుందని, పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఇవి కాకుండా మండలం లోని పలు సమస్యలు ఆయన దృష్టికి తీసు కొని వెళ్లారు. మొదటి నుంచి పార్టీ లో కొనసాగుతున్న మీరు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు ని కలసిన వారిలో కొత్తూరు మండల నేతలు మండల పార్టీ అధ్యక్షులు ఆగతముడి మాధవరావు , మాజీ సర్పంచ్ లు ఆగతముడి అరుణ్ కుమార్, నూలు వీరభద్ర స్వామి, ముగిత్ కృష్ణారావు, బూరాడ నీలం నాయుడు, మోహనరావు , బర్రె గోవిందరావు, అదపాక శంకరరావు ,పిన్నింటి మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు



శ్రీకాకుళం, నవంబర్ 18, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం రూరల్ మండలం పరిధిలోని లంకాం గ్రామంలో సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం శ్రీకాకుళం శాసనసభ్యులు గోండు శంకర్ ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. రైతుల ధాన్యాన్ని లారీలకు ఎత్తిన తర్వాత వారికి ఎలాంటి సంబంధం ఉండదని ఎలాంటి సమస్యలున్నా నిర్వాహకులు, అధికారులు చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులందరూ తమ ధాన్యాన్ని దళారులకు కాకుండా, కొనుగోలు కేంద్రాల్లోనే క్రయవిక్రయాలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు , అధికారులు పాల్గొన్నారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ఆమదాలవలస, నవంబర్ 18, మేజర్‌న్యూస్: ఆమదాలవలస మండలం సైలాడ రైతు సేవా కేంద్రంలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ రెండవ విడత నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం నియోజకవర్గంకు సంబంధించి బూర్జ మండలం పెద్దపేట గ్రామంలో ఎమ్మెల్యే ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## ఎస్ ఎస్ సి లో శత శాతం ఫలితాలు సాధించాలి



మెలియాపుట్టి, నవంబర్ 18, మేజర్‌న్యూస్: మెలియాపుట్టి మండలంలోని చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అసిస్టెంట్ కమిషన్ ఎగ్జామినర్ చంద్రభూషణ్, సంతోష్ కుమార్ , శ్రీనివాస్ రావు లు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల పరీక్షల నిర్వహణ, బుక్ లెట్స్, ప్రగతి కార్డ్స్, వాటి లో నమోదు అయిన మార్కులు, వారి గ్రేడింగ్, విద్యార్థుల ప్రగతి, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, పాఠశాల మరియు తగతిగదుల పరిశుభ్రత తదితర అవసరాలను పరిశీలించారు. ఉత్తమ బోధనలు చేసి, SSC-26 లో మంచి ఫలితాలు సాధనకై కృషి చేయాలని హెచ్ఎం ఎస్. వ్యాసగీత , ఉపాధి సిబ్బందికి సూచించారు. వారితో పాటు ఎంఈఓ లు ఎస్. దేవేంద్రరావు, ఎం . పద్మనాభరావు, శ్రీను , సంతోష్ ఉన్నారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



ఆమదాలవలస, నవంబర్ 18, మేజర్‌న్యూస్: పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస మండలం శైలాడం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కుమ్మరిపేట గ్రామానికి చెందిన గొంటి రమేష్ కుటుంబానికి రూ. 51వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం పంపిణీ చేశారు. రమేష్ కు ఇటీవల అనారోగ్యం కారణంగా చికిత్స నిర్వహించడంతో వారి కుటుంబానికి ఈ చెక్కును పంపిణీ చేసినట్లు తెలియజేశారు. వైద్య పరంగా చాలా కుటుంబాలకు ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత భరోసా కల్పిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఎన్నో కుటుంబాలకు వైద్య ఖర్చుల కోసం విడతల వారీగా పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ జోగి చంద్రశేఖర్, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### – కళాశాల ప్రిన్సిపల్ నరసింహమూర్తి

పలాస, నవంబర్ 18, మేజర్‌న్యూస్: విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. నరసింహమూర్తి కోరారు. మాదకద్రవ్య రహిత భారత్ ను సాధించేందుకు ఏర్పాటయిన నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా



పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమం లో ప్రిన్సిపల్ కె.నరసింహమూర్తి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు,తమ్మినాన పాపారావు,అధ్యాపకుడు బి.ప్రసాదరావు తో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామకంఠంలోని ఇళ్లకు హక్కులు కల్పించేందుకే స్వామిత్వ సర్వే



**రావికమతం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** గ్రామకంఠంలోని నిర్మించుకున్న ఇళ్లకు హక్కులు కల్పించేందుకు స్వామిత్వ సర్వే చేసామని ఎండిఓ మహేష్ డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామిలు తెలిపారు.కె బి పి అగ్రహారం, కోమీర పంచాయతీ కేంద్రాల్లో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామ కంఠంలోని నిర్మించుకున్న ఇళ్లకు ఇంతవరకు సంబంధిత యజమానులకు ఎటువంటి హక్కులు లేవన్నారు. వీటిని అమ్ముకోవడానికి బ్యాంకులనుంచి రుణాలు తెచ్చుకునేందుకు నిబంధనలు అనుకూలించేవి కాదన్నారు. ఈ విషయం గుర్తించిన ప్రభుత్వాలు గ్రామ కంఠంలోని నిర్మించుకున్న ఇళ్లకు కూడా హక్కులు కల్పించాలని స్వామిత్వ సర్వే చేసిందని చెప్పారు. దీనిలో గృహ యజమాని పేరు, ఎంత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకున్నది ఇంటి సరిహద్దులు గుర్తించమన్నారు. దీనికి సంబంధించి వివరాలు తెలుపు నోటీసులను గతంలో ఇళ్ల యజమానులకు వ్యక్తిగతంగా పంపిణీ చేయడం కూడా పూర్తయిందన్నారు. ఈ సర్వే లో పేర్కొన్న వివరాలు పై అభ్యంతరాలు లేనియెడల సర్వే ప్రకారం హక్కులు కల్పిస్తూ ధ్రువీకరణ పత్రం జారీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవికుమార్, టిడిపి నాయకుడు కరణం ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## వరి పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**అచ్యుతాపురం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండకర్ల,అందలాపల్లి, ఎర్రవరం, పంట పొలాల్లో రీజనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్, బిసిటీ శాస్త్రవేత్తలు మంగళవారం వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్త భవాని, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వాన ప్రసాద్ వరి పొలాలను పరిశీలించి వరిలో జింక్ లోపం ఎక్కువగా ఉందని, నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్, 5 గ్రాముల యూరియా కలిపి ఐదు రోజుల వ్యవధిలో 2,3సార్లు పిచికారీ చేయాలన్నారు. అలాగే వరి నాటేటప్పుడు ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల కాలిబాటలు తీసుకోవాలని,తద్వారా ఎరువులు వేసుకోవాలన్నా, మందులు పిచికారీ చేయాలన్నా, కలుపులు తీయించాలన్నా తేలికగా ఉంటుందన్నారు. అలాగే చీనీ తోటల్లో సూక్ష్మ ధాతు లోపాలు ముఖ్యంగా జింక్, మెగ్నీషియం, జనుము లోపాలు కనిపిస్తున్నాయని, ఇందుకోసం సూక్ష్మపోషకాల మిశ్రమం లీటరుకు పది గ్రాములు కలిపి పిచికారీ చేయాలన్నారు. రసం పీల్చే పురుగులు ఆశించిన మొక్కలకు వేప నూనె 3 లీటర్లు ఇమిడాక్లోఫిరిడ్ 0.5 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే మంచి ఫలితం ఉంటున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కేవీ సూర్యనారాయణ రైతులు కాంద్రేగుల ఈశ్వరరావు,నెట్టి ఈశ్వరరావు, కంఠం రెడ్డి సన్యాసిరావు గొన్నబత్తుల రమణ తదితరులు పాల్గొన్నారు.



## నేడు కైట్స్ విద్య వీహార్ స్కూల్ వద్ద భారీ అంబలం పూజా

**అచ్చుతాపురం, నవంబర్ 18, మేజరున్యూస్:** మండలంలో అచ్చుతాపురంలో . భాగపురం రోడ్ లో ఉన్న కైట్స్ విద్య సంస్థల సంస్థల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి రెడ్డి గణేష్ ఆధ్వర్యంలో నేడు భారీ అమలం పూజ ఏర్పాటు చేయడం జరిగింది కావున స్వామీలు భవానీలు శివ స్వాములు అందరూ ఆహ్వానితులే అని పూజ దాతలు రెడ్డి గణేష్ చిరంజీవి తెలిపారు.




## పాఠశాల శిథిల భవనాలను పరిశీలించిన ఎండిఓ

**రావికమతం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో కుమ్మరి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనాలను ఎండిఓ మహేష్ మంగళవారం పరిశీలించారు. ఈ గ్రామంలోని రెండు పాఠశాల భవనాలకు ఒక భవనం కూలిపోగా రెండవ భవనం శిథిలావస్థకు చేరుకుంది. తప్పనిసరి పరిస్థితిలో శిథిలావస్థలో ఉన్న భవనంలోనూ పక్కనే ఉన్న రామాలయంలోనూ ప్రస్తుతం తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని ఇటీవల రావికత మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం దృష్టికి సర్పంచ్ రవికుమార్ తీసుకొచ్చారు. దీనికి స్పందించిన ఎండిఓ ఎంఈఓ బ్రహ్మజితో కలిసి పాఠశాల భవనాలను పరిశీలించి ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం శిథిలావస్థ భవనంతో పాటు, కూలిన భవనం స్థానంలో కొత్త భవనాలు మంజూరు చేయాలని ఉన్నంత అధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు. పాఠశాలలో త్రాగునీటి సదుపాయం కూడా లేదన్న నివేదిక తెలియజేస్తారని సర్పంచ్ కు గ్రామస్తులకు తెలియజేశారు.



## ప్రశాంతి పాలిటెక్నిక్ విద్యార్థి స్త్రీతు ప్రాజెక్ట్ జాతీయ స్థాయిలో తృతీయ స్థానం




**అచ్యుతాపురం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** ఐఐటీ భువనేశ్వర్లో శనివారం జరిగిన రిఫ్లో-2025 మినిస్టీరియల్ హెల్త్ ఇన్నోవేషన్ హేక తాన్లో ప్రశాంతి పాలిటెక్నికికి చెందిన స్త్రీతు ప్రాజెక్ట్ తృతీయ స్థానం పొందిందని ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు తెలిపారు. స్త్రీతు ఆవిష్కరణతో కౌమారదశలో ఉన్న బాలికలు, మహిళలకు రుతుక్రమ సమయంలో ఎదురవుతున్న సమస్యలకు మొబైల్ యాప్ ద్వారా పరిష్కారం చూపే విధంగా ప్రాజెక్ట్ రూపకల్పన చేసినట్టు ఆయన తెలిపారు. కంప్యూటర్స్ అధ్యాపకుడు పవన్ కుమార్ నల్లూరి ఆధ్వర్యంలో జరిగిన యాప్ రూపకల్పనకు జాతీయ స్థాయిలో తృతీయ స్థానం దక్కటం పట్ల ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ అభినందనలు తెలిపారు.

## గౌరీ పంచాయతనలో మహా రుద్రాభిషేకం



**నకాపల్లి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో కార్తీక మాసం బహుళ త్రయోదశి మంగళవారం మాసశివరాత్రి సందర్భంగా కర్రి రమేష్ కళావేదిక ప్రాంగణంలో అంపోలు గోపాలకృష్ణ శర్మ, పొందూరు సూర్యనారాయణశాస్త్రి అర్చకులచే 400 మంది సామూహిక దంపతులచే శ్రీ మహన్యాస పూర్వక మహా రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ (పెద్దబాబు)దంపతులు, జోనల్ కమిషనర్ చక్రవర్తి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ల మహాలక్ష్మి నాయుడు, మళ్ల సూర్య ప్రకాష్ రావు, పెంటకోట సుబ్రమణ్యం, పాలకవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పాయకరావుపేట నుండి శ్రీకాకుళం వరకు సైకిల్ ర్యాలీ

### - ర్యాలీ చేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు



**అచ్చుతాపురం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** డ్రగ్స్ నిర్మూలన కోరుతూ పోలీస్ శాఖ వారు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నుండి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు చేపడుతున్న సైకిల్ ర్యాలీని ఎలమంచిలి నియోజవర్గంలో మునగపాకలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మరియు స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల నిర్మూలనకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ యువ నాయకులు మరియు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ , రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత ఎనలేని కృషి చేస్తున్నారని. దానికి అనుగుణంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల నిర్మూలనకు క్యాబినెట్ ఉప సంఘం ఏర్పాటు చేసి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారని. ఈగల్ టీం అనే ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి, గంజాయి మరియు డ్రగ్స్ అమ్ముతున్న మరియు వినియోగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారని, డ్రగ్స్ నిర్మూలించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, దీనికి ఎవరు సహకరించిన ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని, విద్యార్థులు మరియు యువత ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండి, గ్రామాల్లో చైతన్యం కల్పించి, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, దాడి ముసలి నాయుడు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పలనాయుడు, మునగపాక గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ,ఆడారి జగన్నాథరావు, బిలా లక్ష్మణరావు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు,క్లస్టర్ ఇన్చార్జి యాంద్ర అప్పలనాయుడు, లాలం రాజు,కట్టుమూరి చిత్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల తెలుగు యువత అధ్యక్షులుగా చందక నర్సింగరావు

**అనకాపల్లి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** పట్టణలోని గవరపాలెం లక్ష్మి సత్యా గ్రాండ్ లో అనకాపల్లి తెలుగుదేశం పార్టీ మండల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనల్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ సమక్షంలో అనకాపల్లి మండలం సుందరయ్య పేటకు చెందిన చందక నర్సింగరావు (నర్సింగ్) ను మండల తెలుగు యువత అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా చందక నర్సింగ్ మాట్లాడుతూ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని రానున్న రోజుల్లో అనకాపల్లి మండలంలోని యువత అందరికి చేరువుగా ఉంటూ పార్టీ బలుపేతానికి మరింత కృషి చేస్తానని తెలియజేస్తూ నాకు ఈ అవకాశం కల్పించిన నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, యువ నాయకులు డాక్టర్ పీలా శ్రీకాంత్ కు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్రకి, అనకాపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి బాబికి, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు.



# నషాముక్త భారత్ పై ర్యాలీ




**ఆమదాలవలస, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నష ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అందులో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ బి. శ్యామసుందర్ విద్యార్థిని విద్యార్థులచే నషాముక్త భారత్ ప్రతిజ్ఞ చేయించారు. కె.రాజారావు మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసు కోవడమే కాకుండా, సమాజానికి, తల్లిదండ్రులకు తీరని లోటు చేస్తున్నారని అందుచే మనమందరం నడుం బిగించి మత్తు పదార్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. డ్రగ్స్ రహిత భారతదేశంగా రూపొందించాలని సూచించారు. జాతీయ సేవా పథకం అధికారి జలుమూరు రవిబాబు విద్యార్థినీ విద్యార్థులతో పలు నినాదాలు చేశారు. మత్తు పదార్థాలకు బానిసలు కాకండి అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలతో మెరుగైన సమాజం

### – కళాశాల ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి



**పలాస, నవంబర్ 18, మేజర్ న్యూస్:** సహకార సంఘాలతో మెరుగైన సమాజాన్ని చూడగలమని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జే వెంకటలక్ష్మి అన్నారు. ఐక్యరాజ్యసమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంస్థగా ప్రకటించిన నేపథ్యంలో కళాశాల లో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో సహకార సంఘాలతో మెరుగైన సమాజం అనే అంశంపై మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ సహకార సంఘాలు సామాజిక ఆర్థిక అభివృద్ధికి పునాది అని,ఇవి లక్షలాది మందికి విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంక్ వంటి సంస్థల ద్వారా మంచి అవకాశాలు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.విద్యార్థులు సహకార వ్యవస్థల ప్రాధాన్యతను తెలుసుకొని వాటి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతగా నిలిచిన విద్యార్థులు ఐ చామంతి,ఎస్ అను,పి పావని లకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణ, జోనల్ మేనేజర్ శ్రీనివాస్, స్థానిక బ్యాంక్ మేనేజర్ కనక మహాలక్ష్మి, వాణిజ్య విభాగ అధ్యక్షులు పి వెంకటరమణ,సైన్స్ విభాగ అధ్యక్షులు శ్రీనివాస్ పట్నాయక్ తో పాటు అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్ ఇన్స్పెక్టర్ ను కలసిన దేశం నేతలు

**కొత్తూరు, నవంబర్ 17, మేజర్‌న్యూస్:** కొత్తూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కె వెంకటేష్ ను దేశం పార్టీ జిల్లా కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు వాలిపల్లి వెంకట రమణ, కోపరేటివ్ డైరెక్టర్ అరుబోలు దశరథరావు లోతుగెడ్డ రాంబాబు,మఠం రంగారావు, జనార్ధన రావు,పూర్వకంగా కలశారు. స్థానిక పరిస్థితులను ఆయనకు వివరించారు.



# ఉపాధ్యాయులకు టీచ్ టూల్ శిక్షణా తరగతులు



**మెలియాపుట్టి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యా యులకు టీచ్ టూల్ శిక్షణ తరగతులను రెండు రోజులు ఏర్పాటు చేశామని ఎంఈఓ లు. ఎస్ .దేవేందర్ రావు ,ఎం పద్మనాభరావు లు తెలిపారు. మంగళవారం మెలియాపుట్టి మండలంలోని చేపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణా తరగతులను ప్రారంభించారు. పాఠశాలల్లో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా బోధన సామర్థ్యాలను తెలియజేయడం . జరుగుతుందని పేర్కొన్నారు. బోధనలో మెలకువలు కూడా వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం. సలాన వ్యాస గీత, ఉపాధ్యాయులు, సిఆర్ఎం టీలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ కమిషనర్ తో వీడియో సమావేశం



**నరసన్నపేట, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం సిఎస్సి కమిషనర్ తో వీడియో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు, క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు. ఈనెల 30 నాటికి అపార్ డేటా అన్ని పాఠశాలలో 100% పూర్తవ్వాలని, 10వ తరగతి విద్యార్థుల నామినల్ రోల్స్ తప్పులు లేకుండా ఆన్లైన్లో ఎంటర్ చేయాలని, 10వ తరగతి విద్యార్థుల మెరుగైన ఉత్తీర్ణతకు 100 డేస్ యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకొని ఉండాలని కమిషనర్ ఆదేశించారు.క్లస్టర్ మీటింగ్ లు ఈ నెలలో ఉంటాయని, జాగ్రత్తగా నిర్వహించాలని కమిషనర్ తెలియజేశారు.

# రబీ డ్రై షోయింగ్ పై అవగాహన



**మెలియాపుట్టి, నవంబర్ 18, మేజర్ న్యూస్:** మెలియాపుట్టి మండలం గంగరాజపురం, పెద్దపద్మాపురం క్లస్టర్స్ ని ఆర్టిఎల్.ప్రకాష్ ఆర్టీవో హేమసుందర్ , ఎన్ ఎఫ్ ఏ.గోవిందరెడ్డి మంగళవారం నాడు రబి డ్రై సోయింగ్, కిట్లను ను పరిశీలించారు,రైతులతో కలిసి ఆరుతడి పంటలైన అపరాల పంటలలో అంతర పంటలగా కట్టెజనుమ, బొబ్బర్లు, జొన్నలు, గోరుచిక్కుడు, తోటకూర, గోంగూర మొదలైన పంటలను అంతర పంటలుగా వేసుకోవాలని అన్నారు, రైతులకు అవసరమైన రబీ డ్రై సోయింగ్ విత్తన కిట్స్ ను క్షేత్రస్థాయిలో సిబ్బంది ద్వారా సిద్ధం చేసి రబీ డ్రై సోయింగ్ పద్ధతులను రైతులతో వేయించడానికి అవసరమైన ప్రణాళికను చేసుకోమన్నారు. రైతులకు రబీ డ్రెస్ షోయింగ్, ఇట్లు పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మురళీధర్ జయలక్ష్మి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం లో చిత్రలేఖనం పోటీలు



**నందిగాం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** శాఖా గ్రంథాలయం నందిగాంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మంగళవారం నాడు గ్రంథాలయఅధికారి ఎస్.ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు మెసేజ్ ఓరియెంటెడ్ ( సందేశ ఆధారిత)విషయం మీద "చిత్రలేఖనం పోటీలు" నిర్వహించడం జరిగింది. అదే విధంగా మధ్యాహ్నం 02 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయం ఉపయోగాలు, రకాలు కోసం వివరణ మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పర్యావరం పరిశుభ్రత విషయం కొరకు "వ్యాసరచన పోటీలు" నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు 64 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# థీమ్ :5 క్లీన్ అండ్ గ్రీన్ పై శిక్షణ

### – మండల పరిషత్ ఆవరణ లో అవగాహన సదస్సు




**నందిగామ, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ ఆవరణలో థీమ్ 5 – క్లీన్ అండ్ గ్రీన్ పై శిక్షణ పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్లకు, ఉప సర్పంచ్లకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.హరికృష్ణ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగినది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనలో భాగంగా ఒకటైనటువంటి క్లీన్ అండ్ గ్రీన్ థీమ్ తీసుకుని దీనిపై అవగాహన కల్పించడం జరిగింది. ఎంపీడీఓ టి.హరికృష్ణ,ఎంఓటి గోపీనాథ్, డిపిఆర్సి మెంబర్ పి ఆనంద్ రావు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కొండకర్ల లో అక్రమంగా గ్రావెల్ తరలింపు పట్టించుకోని అధికారులు



**అచ్చుతాపురం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో కొండకర్ల గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములు అక్రమంగా గ్రావెల్ వరాసగా పది రోజుల నుండి తరలిస్తున్నారు కొండకర్ల గ్రామానికి చెందిన జనసేన నాయకులు తరలిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

# కాపు సంక్షేమ భరోసా సంఘం

### – రాజకీయాలకతీతంగా ఐక్యత, అభివృద్ధి, సంక్షేమం ,భద్రత కొరకు భరోసా ఇచ్చే సంఘం శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ భరోసా సంఘం

**అచ్చుతాపురం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** ప్రతి గ్రామానికి భరోసా కేంద్రం ఏర్పాటు చేయండి, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్న మన కుటుంబ సభ్యులను సమీకరించి ,బోధించి సంక్షేమ ఫలాలు అందించండి వెనుకబడి ఉన్న మన కుటుంబ సభ్యుల అభివృద్ధికి మార్గం చూపండి కాపు సంక్షేమమే ధ్యేయం అభివృద్ధే లక్ష్యం గా పనిచేద్దాం సభ్యత్వం కొరకు 8500635995 కు ఫోన్ చేయండి కర్రి వెంకటరమణ శ్రీ కృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకులు కోరారు.



# అన్నదాత సుఖీభవ పథకానికి అవసరమైన ధ్రువీకరణలు సరి చూసుకోవాలి



### : డిప్యూటీ ఎం డి ఓ సీతారామస్వామి

**రావికమతం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం రెండవ దఫా లబ్ధికి కోసం అవసరమైన ధ్రువీకరణలు సరి చేసుకోవాలిని డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి కోరారు. మండలంలో కె బీపీ అగ్రహారంలో వరి కోతలు కోస్తున్న రైతులతో ఆయన మంగళవారం మాట్లాడారు. ఈకేవైసీ, బ్యాంక్ ఎకౌంట్ కు ఆధార్ కార్డు లింక్, పట్టాదారు పుస్తకాల్లో తప్పులు సవరణ తదితర ధ్రువీకరణలు సక్రమంగా ఉన్నదీ లేనిది తనిఖీ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి సందేహాలు ను నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు.

# విధుల పట్ల నిబద్ధతతో పనిచేయండి

### – ఐటీడీఏ పివో తిరుమణి శ్రీ పూజ

**కొయ్యూరు, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** కొయ్యూరు బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కి గురి అయిన ఘటనలో ఐటీడీఏ పివో తిరుమణి శ్రీ పూజ నేడు పాఠశాలను తనిఖీ చేసారు. ముందుగా హెచ్ఎమ్ గోపాల్, వార్డెన్ జ్యోతి ని ఘటన వివరాలు అరా తీశారు. హెచ్ఎమ్, వార్డెన్ పొంతనలేని సమాధానాలుకు పిఓ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. అనంతరం పాఠశాల స్టోర్ రూమ్ తనిఖీ చేసి అక్కడ కాలం చెల్లిన సరుకులు, ఉల్లిపాయలు, కాబేజి మరియు వడలిన కూరగాయను చూసి మరింత ఆగ్రహం వ్యక్తం చేసారు. తరచూ నీటి ట్యాంక్ క్లోరినేషన్ చేస్తున్నారా లేదా అని రికార్డులు తనిఖీ చేసారు.అలాగే తరగతి గదులలో వున్న విద్యార్థులదగ్గర ఏకాంతంగా మాట్లాడి వివరాలు సేకరించారు. అలాగే కేజీబీవీ పాఠశాలలో వున్న మురికి గుంటను సందర్శించి, వార్డెన్ ని ప్రశ్నించి, తాసిల్దారు నీ మురుగు బైటకు పోవడానికి స్థల సేకరణ చేయమని ఆదేశించారు. అనంతరం విద్యార్థులు చికిత్స పొందుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి చికిత్స పొందుతున్న విద్యార్థుల దగ్గర వివరాలు సేకరించారు. కూటమి నాయకులయిన మాజీ ఎంపిపి గొలిసింగి సత్యన్నారాయణ, కోర్రు పొల్లయ్య, పోటుకూరి సన్యాసిరావు, బాచి... వైద్యాధికారులు ఆరోగ్యకేంద్రంలో ఉండడం లేదనే అభియోగం పై స్పందించి వైద్యాధికారులను ప్రశ్నించి పాడేరు తన కార్యాలయానికి వచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ విధులలో అలసత్వం వహించి జరిగిన సంఘటనకు కారణం అయిన పాఠశాల అధికారులపై కఠిన చర్యలకు తీసుకుంటామని హెచ్చరించారు.

# హెటిరో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ మోహనరెడ్డి సత్కరించిన కోపరేటివ్ చైర్మన్ బుజ్జి

**నక్కపల్లి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** హెటిరో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ మోహనరెడ్డి ని నక్కపల్లి కోపరేటివ్ చైర్మన్ బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా చైర్మన్ బుజ్జి మట్లాడుతు ఉపమాక శివాలయం కు రంగులు, గ్రిల్స్ చేపించి మెదటి మూడు సోమవారం అన్నసమారాధన కు పులిహొూర, బియ్యం మొత్తం అందించి, ఆఖరి సోమవారం రోజు సంస్థ ద్వారా మొత్తం అన్నసమారాధన జరిపించారు. ఈ కార్యక్రమమ్ లో కొప్పిశెట్టి జగదీశ్వరరావు, హరి,నరిసే దయానంద్, వంగలపూడి నాని, అర్చకస్వామి సంతోష్ పోల్గొన్నారు.



# నూకాలమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ చిరంజీవి తదితరులు



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 18 ,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర దేవత గా గుర్తింపు పొందిన నూకాంబిక అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు,రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు, పురోహితులు వీరిని అశ్విరిదించి శ్రీ నూకాంబిక అమ్మవారి చిత్ర పటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మారిశెట్టి శంకర్రావు, సూరే సతీష్, మరియు ఎస్. భానుచందర్ (అఖి), గణేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్వారీ తవ్వకాలు వద్దే వద్దు ప్రజల ముక్తకంఠంతో ప్రజాభిప్రాయ సేకరణలో తిరస్కరించారు

**పరవాడ, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో దేశ పాత్రని పాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమం శ్రీ లక్ష్మీ నరసింహ మినరల్ క్వారీ తవ్వకాలకు 9. 709 హెక్టార్లు స్టోన్, గ్రావెల్ మైనింగ్ నిమిత్తం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ క్వారీ తవ్వకాల వలన ఈ ప్రాంతం తీవ్రమైన కాలుష్యంలో నెట్ట వేయబడుతుందని అన్నారు. ఈ క్వారీ తవ్వకాల వలన భూగర్భ జలాల నాశనం అయ్యే ప్రమాదం ఉందని పచ్చని పర్యావరణం నాశనం అవుతుందని, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే తవ్వకాలు చేపట్టవద్దని డిమాండ్ చేశారు. ఇప్పటికే మంచినీటికి మంచి గాలికి మంచి నేలకి ఈ ప్రాంత ప్రజలు కష్టాలు అనిపిస్తున్నారని అన్నారు. హిందూజా బొగ్గు లారీలు కాలుష్యం, ఎన్ టి పి సి ధూళి కాలుష్యం, ఫార్మా వాయు కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలు అల్లాడిపోతున్నారని విలువైన వృక్షాలు వివిధ జాతుల వనమూలికలు కలిగిన అటవీ ప్రాంతం నాశనం అవుతుందని ఈ ప్రాంత పర్యావరణం నాశనం అవుతుందని జీవన ప్రమాణాలు నాశనం అవుతాయని గనికి పది సంవత్సరాలు పాటు అనుమతిస్తే ఈ ప్రాంత ప్రజల నాశనం అవుతారని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ క్వారీ తవ్వకాలకు అనుమతి ఇవ్వద్దని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వివి రమణ, ఐద్వా జిల్లా పి మాణిక్యం, సిపిఎం నాయకులు పిడి నాయుడు, గ్రామస్తులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కాలుష్య కుంపటి పెట్టొద్దని ప్రశాంతమైన జీవనం ఇప్పటికే గడపలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తవ్వకాలకు అనుమతి ఇవ్వద్దని స్నేహం పూరి కాలనీ ప్రజలు వేడుకున్నారు. అనంతరం సమస్యలతో కూడిన మెమొరాండం ఆర్డీవో, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కి అందజేశారు.



# ఎన్టీఆర్ ఆసుపత్రిలో సదరన్ క్యాంపును పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 18 , మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వికలాంగులకు నూతన పించిని మంజూరు కొరకు స్థానిక అనకాపల్లి జిల్లా ఏరియా ఎన్టీఆర్ హాస్పిటల్ నందు నిర్వహించిన సదరన్ క్యాంప్ కి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ సదరన్ క్యాంప్ ఏర్పాట్లపై హాస్పటల్ సూపరిండెంట్ తో సమీక్ష జరిపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎన్టీఆర్ హాస్పిటల్ ని వివిధ విభాగాలను పరిశీలించారు . ఈ సందర్భంగా కొణతాల మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యశాల జిల్లా హాస్పిటల్ గా ఉంది కాబట్టి ఆధునికరణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో భాగంగా మొదట్లో సిటీ స్కాన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెఫ్రాలజీ గా ఎక్కువ మంది ఇబ్బంది పడుతున్న సందర్భంగా డయాలసిస్ యూనిట్లు ఐదు బెడ్లు ఇచ్చారు అలాగే అదనంగా రెండు ఇచ్చారు మళ్లీ ఇప్పుడు మూడు బెడ్లు కు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అదే కాకుండా నెఫ్రాలజీ కి సంబంధించి వెయిటింగ్ లిస్ట్ ఎక్కువగా ఉండకుండా ఉండే విధంగా త్వరితగతనే వైద్యం అందించే విధంగా ఉండాలని వేరే బ్లాక్ సమకూర్చాలని ఆలోచనతో ఉన్నామన్నారు. అలాగే సిఎస్ఆర్ గ్రాండ్ కింద నవఫర్ కంపెనీ ద్వారా 80 లక్షల రూపాయలతో 3 ఆపరేషన్ థియేటర్ల ఆధునీకరణ చేయి కార్యక్రమం జరుగుతుందన్నారు. నాచురల్ డెలివరీ ఎక్కువ అయ్యేది ఎన్టీఆర్ జిల్లా హాస్పిటల్ కాబట్టి అది గొప్ప విషయంగా భావిస్తూ దానికి సహకరిస్తున్న డాక్టర్లు అందరికీ అభినందనలు తెలియజేశారు. సిఎస్ఎస్ గ్రాంట్ కింద, గైనిక్ సంబంధించి వచ్చిన పేషంట్లకి వెయిటింగ్ హాలు ఉండాలని ఉద్దేశంతో 68 లక్షల రూపాయలతో సంస్థలతో మాట్లాడుతున్నాం అది కార్యరూపణ జరుగుతుందని, అలాగే మార్చురీ విషయానికి వస్తే అది పురాతనంగా ఉన్నది, అక్కడ మార్చురీలో డెడ్ బాడీ పెట్టడానికి సరైన సదుపాయాలు లేదు కాబట్టి దాన్ని కూడా సి ఎస్ ఆర్ గ్రాండ్ సుమారు 58 లక్షల రూపాయలతో అది త్వరలోనే ఆధునికరం చేయడానికి ప్రయత్నాలు జరుగుతుందన్నారు. అల్టిమేట్ గా జిల్లా హాస్పిటల్ 400 బెడ్స్ ఆసుపత్రిగా ఈ ఐదు సంవత్సరాలలో రూపొందించాలని ప్రణాళికతోనే ముందుకు వెళ్తున్నాము దీనికి సహకరిస్తున్నటువంటి డాక్టర్లకు అదే విధంగా ఎన్టీఆర్ హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ క నిత్య పర్యవేక్షణలో మరియు ప్రత్యేకంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి చేయాలన్నటువంటి ఆలోచనతో ఉన్న వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# వైద్య సిబ్బందికి ఇక్విపు ప్రాజెక్టుపై శిక్షణ

**డుంబ్రిగుడ, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఇక్విపు అనే ప్రాజెక్ట్ పై ఇండియన్ కౌన్సిల్ మెడికల్ రీసెర్చ్ ప్రోత్సాహంతో అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రిన్సిపల్ ఇనిస్టిగేటర్ డాక్టర్.వై యస్ కుసుమ ఆధ్వర్యంలో డుంబ్రి గుడ వైద్య సిబ్బందికి శిక్షణ కల్పిస్తున్నట్లు పీహెచ్ సీ వైద్యాధికారి పి రాంబాబు తెలిపారు. దీనికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య బంధం వారి సహకారంతో జిల్లా వైద్య బృందం వారి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్. కిరణ్ కుమార్ గారు ఆధ్వర్యంలో విడతలవారీగా 12 సీపీహెచ్ సి సేవల పైన శిక్షణ తరగతలను నిర్వహిస్తున్నారన్నారు. కొంతమంది టి.ఓ.టీ లను తయారు చేసి వాళ్ళతో జిల్లా మొత్తం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ యొక్క సిబ్బందికు ఈ శిక్షణను అందిస్తున్నారన్నారు.ఇందులో భాగంగా హుకుంపేట, అరకు వ్యాలీ, చింతపల్లి, డుంబ్రిగుడ నాలుగు కేంద్రాలు వద్ద ఒక్కో బ్యాచ్ కి మూడు రోజులపాటు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రాజెక్ట్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ జి వర్మ, కన్సల్టెంట్ దిలీప్ కుమార్,ఇక్విపు ప్రాజెక్టు సిబ్బంది,మెడికల్ ఆఫీసర్స్, సిహెచ్ఓలు ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.



# దత్తతపై అవగాహన సదస్సు

**– మాతృత్వం వరం దత్తత ఒక మార్గం**

**కోటబొమ్మాళి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా ఈరోజు కోటబొమ్మాళి మండలం కోటబొమ్మాళి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ హైమావతి ఆధ్వర్యంలో కోటబొమ్మాళి సంతబొమ్మాళి మండల పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు సూపర్వైజర్లతో దత్తతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది ఈ అవగాహన సదస్సుకు. జిల్లా బాలల రక్షణ విభాగం నుంచి ముఖ్యఅతిథిగా వచ్చిన కౌన్సిలర్ డి సీతారాములు మాట్లాడుతూ చట్ట పరమైన దత్తత వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేస్తూ అనాధికార దత్తత చట్టరిత్యా నేరమని తెలియజేస్తూ దత్తతపై అవగాహన కల్పించడం అయినది మరియు గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన బాల రక్షణ కమిటీలు మరియు బాల్య వివాహాల నిరోధక కమిటీలు గ్రామస్థాయిలో బలోపేతం చేయవలసిన అవసరం ఉన్నదని అప్పుడే గ్రామస్థాయి నుండి బాల్య వివాహాల నిర్మూలించడం జరుగుతుందని తెలియజేస్తూ బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలు గురించి తెలియజేస్తూ చట్ట పరమైన చర్యలపై అవగాహన కల్పించడమైనది బాలల హక్కులు వారోత్సవాల సందర్భంగా సమాజంలో బాలల హక్కులు ఉల్లంఘన జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలియజేస్తూ ఎక్కడైనా బాలల హక్కులు ఉల్లంగన జరిగినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1098కి సమాచారం అందించినట్లయితే సమస్య పరిష్కారమార్గం అవుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి సిబ్బంది చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ ఎం సునీత హాజరవ్వడం జరిగింది.



# గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు



**మెలియాపుట్టి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి శాఖా గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన ,చిత్రలేఖన,పోటీలు నిర్వహించారు. మంగళవారం గ్రంథాలయ అధికారిని అనురాధ మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో జీఎస్టీ.2.0 అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించామన్నారు. విజేతలైన విద్యార్థులకు 20వ తేదీన బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు. ఎస్. దేవేంద్రరావు, ఎం పద్మాపురం, హెచ్ఎం .మహాలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మేలు రకం పశువులతోనే అధిక ఆదాయం

**కోటబొమ్మాళి, నవంబరు 18, మేజర్‌న్యూస్:** స్వయం సహాయక సంఘ సభ్యులు మేలి రకమైన పశువులు కొనుగోలు చేసి తద్వారా అధిక ఆదాయము సంపాదించి కుటుంబ జీవన ప్రమాణ స్థాయి పెంచుకోవాలని పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లోకనాథం అన్నారు. మండల సమైక్య కార్యాలయంలో 517 జీవో పై పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు ఎస్ ఈ ఆర్ పి వెలుగు సిబ్బందికి మంగళవారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పశువులు ఇన్సూరెన్స్ మరియు కొనుగోలులో పాటించవలసిన ప్రమాణాలు గూర్చి అసిస్టెంట్ డైరెక్టర్ మరియు వెటర్నరీ డాక్టర్స్ కిరణ్, ప్రజ్ఞ చైతన్య వివరించారు. గ్రామ స్థాయిలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు వెలుగు సిబ్బంది సమన్వయంతో పని చేసినట్లయితే పశుసంపద పెరిగి కుటుంబ ఆదాయం పెరుగుటకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం టి సూర్యనారాయణ, మండల సమైక్య సెక్రటరీ బి అన్నపూర్ణ, సీసీలు, సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్లు, మరియు వివోఏలు పాల్గొన్నారు.




# ముగిసిన నవచండీ యాగ మహోత్సవాలు

**– బంగారమ్మ తల్లి అమ్మవారికి భక్తులు పూజలు**



**ఎల్ ఎన్ పేట, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** కార్తీక మాస పర్వదినం సందర్భంగా లక్ష్మీనర్సుపేట గ్రామంలో వంశధార నదీ తీరాన వెలిసిన కోర్కెలు తీర్చే కల్పవల్లి బంగారమ్మ తల్లి గ్రామ దేవత అమ్మవారి గుడి ఆవరణలో మూడు రోజులు పాటు అంగరంగా వైభవంగా నిర్వహించిన నవచండీ సహిత రాజ శ్యామలా యాగ మహోత్సవాలు మంగళవారం ముగిసాయి. గ్రామానికి చెందిన వైశ్యరాజు. చంద్రశేఖరరాజు, వైశ్యరాజు. పాండురంగనాధరాజు, శ్రీనివాసరాజు సౌజన్యంతో వేదమూర్తులైన బ్రహ్మశ్రీ గోపినంబాళ. లక్ష్మణాచార్యులు ఆధ్వర్యంలో లక్ష్మీ నర్సు పేట గ్రామ పురోహితులు నాగవరపు క్రిష్ణ శర్మ పర్యవేక్షణలో వనమాలి రామకృష్ణ శర్మ, బ్రహ్మశ్రీ జాడ.సతీష్ శర్మ, బ్రహ్మశ్రీ గోపి నాంబాళ శరత్ చంద్రాచార్యులు నేతృత్వంలో వేదపండితుల చే పూజ కార్యక్రమాలు నిర్వహించారు.సామూహికం గా మహిళలు కుంకుమ పూజలు చేశారు.బంగారమ్మ తల్లి గ్రామ దేవతని సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ ప్రత్యేక పూజలు చేశారు, గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పూజలు వీక్షించేందుకు గ్రామంలోని పలు కూడళ్లలో మైక్ సెట్లు ఏర్పాటు చేశారు.యాగ నిర్వహణ ప్రాంతం భారీ సెట్టింగులు,విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.భారీ మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అన్న ప్రసాదం స్వీకరించారు.యాగ మహత్సవం విజయ వంతానికి సహకరించిన ప్రజలకు నిర్వాహకులు చంద్రశేఖర రాజు, పాండు రంగనాధ రాజు ధన్యవాదాలు తెలియజేశారు

# వైఎస్ జగన్‌తో ధర్మాన కృష్ణ దాస్ భేటీ



**నరసన్నపేట, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ మంగళవారం సాయంత్రం తాడేపల్లిలోని నివాసంలో పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సమకాలీన రాజకీయ పరిస్థితులు, జిల్లాలో పార్టీ కార్యక్రమాల నిర్వహణపై ఇరువురూ కొద్దిసేపు చర్చించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జిల్లాలో చేపట్టిన 'కోటి సంతకాల రచ్చబండ' సేకరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు కృష్ణదాస్‌ను జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమాన్ని ఇలాగే విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ముఖ్యంగా, పార్టీ అనుబంధ విభాగాలు, అన్ని స్థాయిల పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ కలుపుకుంటూ, ప్రజల్లోకి కార్యక్రమాల నిర్వహణను మరింత వేగవంతం చేయాలని ఆయన ధర్మాన కృష్ణదాస్‌కు సూచించారు.

# నేడు విద్యుత్తు ఉండని గ్రామాలు

**అచ్చుతాపురం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** వెదురువాడ జి. ధర్మవరం లంక ధర్మవరఓ ఏం ధర్మవరం లంక ధర్మవరం సాయి ప్రియ లేఔట్ ఇందిరమ్మ కాలనీ పైడిమాంబ కాలనీ ఆర్ ఆర్ కాలనీ వెంకటాపూర్ ఆర్ ఆర్ కాలనీ వెంకటాపూరంజంక్షన్ ఎస్ టి బి ఎల్ భోగపురం చోడపల్లి రామన్నపాలెం కొత్తూరు ముసాయిపేట కరెంటు ఉండదని అచ్చుతాపురం ఎ ఇ శ్రీనివాస్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# పరవాడలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీకి అపూర్వ స్వాగతం

**– సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఏర్పాటులు**



**పరవాడ, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు సాగుతున్న డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్ర మంగళవారం పరవాడలో ప్రవేశించింది. డి.ఎస్.పిఆధ్వర్యంలో, సిఐ మల్లికార్జున రావు సినిమా హాల్ జంక్షన్ వద్ద సైకిల్ ర్యాలీ బృందానికి సంప్రదాయ పద్ధతిలో భారీ స్వాగతం పలికారు. కోలాటం, డీజే, డప్పు కార్యక్రమాలతో ఆ ప్రాంతం ఉత్సాహభరితంగా మారింది.మొత్తం 25 మంది సైకిల్ ర్యాలీ సభ్యులు డ్రగ్స్-గంజాయి వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లోకి చేర్చుతూ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు, దాదాపు 200 మంది ప్రజలు పాల్గొని ర్యాలీతో పాటు నడుచుకుంటూ తమ మద్దతు తెలిపారు. అదేవిధంగా పరవాడ సంత బయలు వద్ద ర్యాలీ బృందాన్ని వర్తక సంఘ సభ్యులు, వ్యాపారులు మరియు స్థానిక ప్రజలు ఆహ్వానించి ప్రోత్సహించారు. ర్యాలీ ప్రధాన మార్కెట్ ప్రాంతం గుండా సాగుతూ డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించింది.సిఐ మల్లికార్జునరావు యువతతో కలిసి డ్రగ్స్ వద్దు బ్రో…" అని నినాదాలు చేయించి, సమాజం డ్రగ్స్ నుంచి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పరవాడ ఎస్సైలు భీమ రాజు, కళ్యాణ్ రాజు, మరియు వుమెన్ ఎస్సైలుమహాలక్ష్మి, వుమెన్ ట్రెనింగ్ విజయ కుమారి పాల్గొన్నారు.సైకిల్ ర్యాలీ సభ్యులకు పరవాడ సీఐ మంగళవారం రాత్రి పరవాడలోనే బస ఏర్పాట్లు చేసి, వారికి పూర్తి సహకారం అందించారు. రేపు ఉదయం ర్యాలీ బృందం పరవాడ నుంచి బయలుదేరి, లంకెలపాలెంలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం అన్ని వర్గాల ప్రజల చురుకైన పాల్గొనడంతో అత్యంత ఉత్సాహంగా, విజయవంతంగా కొనసాగుతోంది.

# మతిస్థిమితం కోల్పోయిన వారిని ఆదరిస్తాం

**– మనో బంధు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బి. శశిధర్**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** మతిస్థిమితం కోల్పోయి రోడ్లపై తిరుగుతున్న వారి జాడ మాకు తెలపండి వారిని ఆసుపత్రిలో చేర్పించడానికి సహకరించండి అంటూ మనోబంధుఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ శశిధర్ కోరారు. మంగళవారం అనకాపల్లి జివిఎంసి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ చక్రవర్తితో కలిసి మనోబంధు ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలపై ప్రత్యేక కరపత్రాన్ని విడుదల చేశారు. మనో బంధు ఫౌండేషన్ ద్వారా మతిస్థిమితం కోల్పోయిన వారికి అండగా నిలిచి వారికి వైద్య సహాయము అదే విధంగా చూడడమే తమ సంస్థ ధ్యేయమని అన్నారు.మతిస్థిమితంతో పట్టణాల్లోనూ పల్లెల్లోనూ తిరుగుతున్న మానసిక రుగ్మతలతో కలిగిన వారిని ఆదరించే వారు లేకపోవడం నిరాశ్రయులైన రోడ్డుపై తిరుగుతున్న మనుషులు కనిపిస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరుతున్నామన్నారు. మానవ సేవలో మనోబంధు సంస్థ పనిచేస్తుందని తెలిపారు. ఫౌండేషన్ 2021 లో ప్రారంభించామని అప్పటినుండి నిరాశ్రయ మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వారిని వెతికి స్థానిక వైద్యశాలలో చేర్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. వీటికి స్థానిక అధికారులు రైతులు మున్సిపల్ సిబ్బంది పోలీస్ అధికారులు స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. మానసిక రుక్మతులతో బాధపడుతున్న వారిని ఆదరించడానికి తమకు సహాయ సహకారాలు అందించాలని ప్రజలను కోరుతున్నామని అన్నారు.

# ఆంధ్రా విశ్వకళాపరిషత్ తెలుగు శాఖ గ్రంథ ఆవిష్కరణలు



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** ఆంధ్రా విశ్వకళాపరిషత్ తెలుగుశాఖలో సమావేశమందిరం లో మంగళవారం మూడు గ్రంథాలు ఆవిష్కరించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రా విశ్వకళాపరిషత్ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ రచయితల సామాజిక దృక్పథాన్ని గురించి కొనియాడారు. సందువ కవిత్వంలో శ్రీకాకుళం జిల్లాలో ఉన్నటువంటి అణగారిన పేద ప్రజల జీవితాన్ని గురించి, ఉద్దానము సమస్యలని గురించి, కిడ్నీ బాధితుల సమస్యల గురించి ఇందులో ప్రస్తావించారు. మత్స్యకారులు అమ్ముకునేటువంటి చేపలలో ఒకదాని పేరు' సందువ'. ఆ పేరుని పుస్తక గ్రంథానికి పెట్టడం ఉచితంగా ఉందని శాఖాధ్యక్షులు అభినందించారు. యుద్ధము కవిట సంపుటిలో భారతదేశంలో ఉన్న కుల, మత వ్యవస్థలు గూర్చి చర్చించటం ద్వారా రచయిత ధైర్యాన్ని మెచ్చుకున్నారు.ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య అడ్డాడ నరసింహారావు మాట్లాడుతూ తెలుగు శాఖలో ఈ పుస్తకావిష్కరణ చేయడం ఆనందంగా ఉంది అని, వేమన శతకంలా భీమరాయ శతకం కూడా గొప్పదని తన అభిప్రాయం తెలియజేశారు. ఆచార్య గజ్జా యోహాను బాబు గారు మాట్లాడుతూ, బాల సుధాకర్ మత్స్యకారుల జీవిత చిత్రాన్ని, మత్స్యకారుల కళింగ జీవితాన్ని చక్కగా ఆవిష్కరించారు. అంతేకాకుండా భారతదేశంలో ఉన్నటువంటి సామాజిక పరిస్థితులను కళ్ళకు కట్టినట్లుగా కవిత్వీకరించారు అన్నారు. ఆచార్య వెలమల సిమ్మన్న గారు మాట్లాడుతూ, తెలుగు శాఖలో ప్రముఖమైన గ్రంథాలు ఆవిష్కరించబడ్డాయి. ఈ మూడు గ్రంథాలలో సామాజిక చైతన్యం ప్రతిబింబిస్తుంది. ఈ ఆవిష్కరణలు తెలుగు శాఖ గొప్పతనం గురించి తెలియజేస్తాయి.అందుకు రచయితలకు అభినందనలను సిమ్మన్న తెలియజేశారు. భీమకవి చోడగిరి చంద్రరావు "సమగ్ర కవిత్వము " గ్రంథము డాక్టర్ కోయ కోటేశ్వరరావు సంపాదకత్వంలో వెలువరించబడుతుంది.ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య అడ్డాడ నరసింహారావు ఈ గ్రంథాన్ని ఆవిష్కరించారు.పరిశోధక విద్యార్థి ఎల్.మురళీధర్ ఈ గ్రంథాన్ని సమీక్షించారు.బాల సుధాకర్ మౌళి రాసిన ' సందువ ' గ్రంథాన్ని ఆచార్య గజ్జా యోహాన్ బాబు గారు ఆవిష్కరించారు. ఈ గ్రంథము పై అతిథి అధ్యాపకురాలు డాక్టర్ ఎం.ఎన్. కృష్ణవేణి గారు సమీక్షించారు.బాల సుధాకరమౌళి రాసిన "యుద్ధములో" అనే గ్రంథాన్ని ఆచార్య వెలమల సిమన్న ఆవిష్కరించారు. సందువ యుద్ధంలో' గ్రంథాలు రాసిన బాల సుధా కర్ మౌళి మాట్లాడుతూకళింగ అస్తిత్వానికి సంబంధించిన విషయాలను ప్రస్తావిస్తూ సందువ గ్రంథాన్ని రాశానని చెప్పుకొచ్చారు.రాజకీయ సామాజిక విశ్లేషణలను యుద్ధము కవిత సంపుటి ద్వారా తెలియపరిచారు.ఈ గ్రంథాన్ని అతిథి అధ్యాపకులు డాక్టర్ ఎం.ప్రతాప్ సమీక్షించారు. ఎన్. బాలరాజు చోడగిరి చంద్రరావు సాహితీ జీవితం గూర్చి పరిచయం చేశారు.

# జాతీయ సమైఖ్యత శిభిరంలో గీతం ఎన్‌సిసి కేడెట్



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 18 మేజర్ న్యూస్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎన్.సి.సి కేడెట్ ఆకాంక్ష ఇటీవల మేఘాలయ ఎన్.సి.సి బెటాలియన్ అఖిలభారత స్థాయిలో నిర్వహించిన ప్రత్యేక జాతీయ సమైఖ్యత శిభిరంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు ప్రాతినిద్యం వహించి ప్రతిభను చాటారు. దేశంలోని 17 ఎన్.సి.సి డ్కెరక్టరేట్‌ల నుంచి నేవి, ఆర్మి, ఎయిర్‌ఫోర్స్ విభాగాలకు చెందిన 400 మంది ఎన్‌సిసి కెడెట్‌లు ఈ శిభిరంలో పాల్గొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ద్వారా బి.ఫార్మశీ మూడవ సంవత్సరం అభ్యసిస్తున్న ఆకాంక్ష జాతీయ సమైఖ్యత శిభిరంలో పాల్గొని వివిధ రాష్ట్రాల సంస్కృతులను అధ్యయనం చేయడంతో పాటు క్రీడా పోటీలు, చిత్రలేఖనం, బృందగాన పోటీలలో ప్రతిభను చాటారు. ఇటీవలే గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి చెల్లా శివశంకర్ జాతీయ స్థాయిలో లోనావాలా లో జరిగిన నౌ సైనిక్ శిభిరంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఎన్‌సిసి డ్కెరక్టరేట్‌లకు ప్రాతినిద్యం వహించగా, ఒరిస్సాలోని భారత నౌకాదళ స్థావరం ఐఎన్‌ఎస్ చిల్క లో జరిగిన అఖిలభారత యాటింగ్ రెగెట్టా పోటీలలో గీతం ఎన్‌సిసి కేడెట్‌లు విశాఖ సింగ్, అడబాల దీపక్ ప్రతిభను చాటారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయడంలో గీతం ఎన్.సి.సి. విభాగం ప్రత్యేక శ్రద్ద చూపుతోంది. కాగా గీతం విద్యార్థుల ప్రతిభను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం ఎన్.సి.సి అధికారులు అభినందించారు.

# అక్రమ గో మాంసం ఎగుమతిపై గంటా హెచ్చరిక



**ఆనందపురం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** అక్రమంగా ఆవు మాంసాన్ని ఎగుమతి చేసిన నిందితులతో పాటు వారి వెనుక ఉన్న ఎవరినైనా వదిలిపెట్టేది లేదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శొంట్యాం సమీపంలోని దిబ్బడిపాలెం శ్రీ మిత్రా మెరైన్ కోల్డ్ స్టోరేజ్‌ను ఆయన మంగళవారం సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. కోల్డ్ స్టోరేజ్‌లోని కొంత భాగాన్ని లీజుకు తీసుకున్న తెలంగాణాకు చెందిన 'మిష్ ఓవర్సీస్' సంస్థ ఎగుమతి చేస్తున్న మాంసం కంటైనర్‌లో ఆవు మాంసం కూడా కలిసివున్నట్లు తనిఖీల్లో బయటపడిందని తెలిపారు. మొత్తం 189 టన్నుల మాంసం నుంచి తీసుకున్న ఆరు శాంపిల్స్‌ను పరీక్షల కోసం పంపగా, అందులో 87 టన్నులు ఆవు మాంసంగా నిర్ధారణ అయినట్టు వెల్లడించారు.దేశంలో తల్లితో సమానమైన గోవధను మహాపాపంగా పరిగణిస్తారని, హిందువుల భావోద్వేగాలను దెబ్బతీసేలా వ్యవహరించిన వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇప్పటికే మిష్ ఓవర్సీస్ సంస్థ యజమానులను అరెస్ట్ చేసినట్లు గుర్తుచేశారు.కోల్డ్ స్టోరేజ్‌ను లీజుకు ఇచ్చిన యాజమాన్యం తమ ప్రాంగణంలో జరుగుతున్న కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సంఘవిద్రోహ శక్తులు నమ్మబలికి ఇక్కడ పేలుడు పదార్థాలైనా ఉంచి ఉంటే ఎలాంటి పరిస్థితి వచ్చేదో?" అని ప్రశ్నించారు.బాపట్ల ఎమ్మెల్యేతో కోల్డ్ స్టోరేజ్ యజమానులకు ఉన్న పరిచయం కారణంగా వారి ఫోటోలను కొందరు వ్యాప్తి చేయడాన్ని ఆయన ఖండించారు. అనంతరం స్టోరేజ్ లోపల పర్యటించి వివరాలు సేకరించారు. ఈ సందర్శనలో ఎసిపి అప్పలరాజు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, ఘట్టమనే సుభాష్ చంద్రబోస్, శాఖారి శ్రీనివాస్, తాట్రాజు అప్పారావు, బీఆర్‌బీ నాయుడు, మహంతి శివాజీ, ఎర్ర రాము. గండ్రెడ్డి స్వామి బంటు చిన్నా. నాయుడు, బలిరెడ్డి మల్లిఖార్జునరావు, ఎర్ర రాజు, కె.శ్రీకాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా బాలిక విద్యాలయంలో ఎమ్మెల్యే గంటా ఆకస్మిక పరిశీలన



**ఆనందపురం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం లోడగలవానిపాలెం గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న సమయానికి పాఠశాలకు చేరుకున్న ఆయన, ముందుగా అక్కడి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. భోజనం ఎలా ఉన్నదని అడిగి తెలుసుకున్నారు. తరువాత పాఠశాల ఆఫీస్ రూమ్, తరగతి గదులు సహా పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం ఘట్టమనే సుభాష్ చంద్రబోస్ నిర్మిస్తున్న కొత్త లైబ్రరీ భవనం నిర్మాణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ప్లే గ్రౌండ్ నిర్మాణ పనుల పురోగతిని కూడా సమీక్షించారు.అన్ని నిర్మాణాలు పూర్తయిన తర్వాత ఆనందపురం కస్తూరిబా పాఠశాలను రాష్ట్రంలో ఆదర్శ పాఠశాలగా రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎమ్మెల్యే గంటా తెలిపారు. నిర్మాణ పనులు ముగిశాక గౌరవ ముఖ్యమంత్రివర్యులను పాఠశాల సందర్శనకు తీసుకువస్తామని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణ పనుల వివరాలను సుభాష్ చంద్రబోస్ ఎమ్మెల్యేకు వివరించారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ నాగమణి పలు విషయాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిక్కాల విజయబాబు, టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ తాట్రాజు అప్పారావు సోంబాబు, టి ఆదినారాయణ, సర్పంచ్. బి ఆర్ బి నాయుడు మహంతి శివాజీ పాల్గొన్నారు.

# స్వర్ణ భారతి స్టేడియం పునర్నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేయండి

## - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్





**విశాఖపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పునర్నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పునర్నిర్మాణ పనులు జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పివివి సత్యనారాయణ రాజు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పునర్నిర్మాణ పనులు మందకొడిగా సాగడంపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై, గుద్దేదారునిపై ఆగ్రహంతో అసంతృప్తిని వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సివిల్ వర్క్ లు, ఎయిర్ కండిషన్, ఫ్లోర్ వర్క్, పెయింటింగ్, విద్యుత్తు, క్లీనింగ్, తదితర అన్ని పనులు 20 రోజుల్లో పూర్తి అయ్యేలా సంబంధిత గుత్తేదారులను ఆదేశించాలని ప్రధాన ఇంజనీరును ఆదేశించారు. స్వర్ణ భారతి స్టేడియంలో ఉన్న వేస్ట్ మెటీరియల్ వ్యర్థాలను వెంటనే తొలగించి పరిశుభ్రపరచాలని, గదులలో పెయింటింగ్ లు రోడ్డు పనులు ల్యాండ్ స్కేపింగ్ పనులను త్వరగా పూర్తిచేసేలా గుత్తేదారులకు సూచించాలని ప్రధాన ఇంజనీరును ఆదేశించారు. ఇప్పటికే పనుల పర్యవేక్షణ సరిగా చేయడం లేదని అందుకే పనులు ఆలస్యం అవుతున్నాయని ఏపీయుఐఎంఎల్ - పిఎంసి ప్రతినిధి నారాయణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత జీవీఎంసీ స్పోర్ట్స్ విభాగం ఉద్యోగులతో స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియాన్ని క్షుణ్ణంగా కలియతిరిగి ఇంకా పూర్తి కావలసిన పెండింగ్ పనులు ఏమున్నాయో ఒక నివేదికను తయారు చేసి వారం రోజుల్లో అందించాలని డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఇ.ఏ. రాజును కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టి.డి.ఆర్ ప్రక్రియ వేగవంతం చేయండి



– జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధిలో గల అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణలో ఆస్తులకు సంబంధించి టి డి ఆర్ జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గారు ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ అక్కయ్యపాలెం ప్రధాన రహదారి 80 అడుగుల రహదారిలో ఉన్న బాబా తాజుద్దీన్ అవులియా ఆశ్రమం (మసీదు) సంబంధించిన టి.డి.ఆర్ జారీకి సంబంధించి స్వయంగా స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్ లో బాబా తాజుద్దీన్ అవులియా ఆశ్రమం(మసీదు) నకు సంబంధించిన ఆస్తి ఎంతవరకు కోల్పోయారు, అందుకు సంబంధించిన పత్రాలు, వారు జీవీఎంసీ కి చెల్లించిన ఆస్తి పన్ను వివరాలు అన్నీ క్షుణంగా పరిశీలించి మసీదు ప్రతినిధులతో మాట్లాడుతూ పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. టిడిఆర్ జారీకి సంబంధించి టిడిఆర్ కమిటీ కు సమర్పించేందుకు ముందుగా బాబా తాజుద్దీన్ అవులియా ఆశ్రమం (మసీదు) యొక్క అన్ని వివరాలు పత్రాలుతో సమర్పిస్తూ టి.డి.ఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. తర్వాత మసీదు ప్రతినిధులు 80 అడుగుల రోడ్డు లో ఉన్న దుకాణాలను మేము స్వచ్ఛందంగా తొలగించుకున్నామని, కానీ టీడీఆర్ చాలా కాలం నుండి పెండింగ్ లో ఉందని కమిషనర్ కు తెలపగా, టిడిఆర్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరలోనే అందిస్తామని వారికి కమిషనర్ తెలిపారు. ఈ పరిశీలనలో జోనల్ కమిషనర్ బి.రాము, డిసిపి రామ్మోహనరావు, ఏసీపీ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు విద్యార్థులకు అరుదైన అవకాశం..



**విశాఖపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** తగరపువలసలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం కోసం స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. పి. శ్రీవాణి తెలిపారు. ఈ ప్రక్రియ నవంబర్ 15 నుండి ప్రారంభమై నవంబర్ 28ను చివరి తేదీగా ఆమె నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిగ్రీ ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని, ప్రస్తుతం కళాశాలలో కొద్దిపాటి సీట్లు మాత్రమే మిగిలి ఉండటంతో ఆసక్తి ఉన్న వారుత్వరితగతిన దరఖాస్తుచేసుకోవాలని, కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు బీఎస్సీ హానర్స్,మ్యాథమెటిక్స్, జువాలజీ, కెమిస్ట్రీ, బోటనీ, కంప్యూటర్ సైన్స్, అలాగే బీఏ హానర్స్ హిస్టరీ, బీకాం హానర్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ వంటి కోర్సులకు అడ్మిషన్లకు సంబంధించిన మరిన్ని వివరాలకు బి. సీతన్నాయుడు (897883125) మరియు ఎ. విజయలక్ష్మీ (8522975829) నెంబర్లను సంప్రదించవచ్చని కళాశాల ప్రిన్సిపల్ డా. శ్రీవాణి తెలియజేశారు.

# సీఐఐ సదస్సు విజయంపై తప్పుడు ప్రచారాలు

### టీ ఎన్ ఎస్ ఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు రతన్ కాంత్..



**విశాఖపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయాన్ని చెడగొట్టడానికి తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయన్నారు టీ ఎన్ ఎస్ ఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు రతన్ కాంత్.ఆంధ్రప్రదేశ్‌కు భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉద్యోగాలు వచ్చే ఈ సమయంలో ప్రతిపక్షం దారి మళ్లించే ప్రయత్నాలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.సమ్మిట్‌లో భారీ పెట్టుబడులు –భారీ అవకాశాలు వస్తాయన్నారు. ఈ సదస్సులో మొత్తం 13.25 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు,సుమారు 16 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే అవకాశం ఉందని రతన్ కాంత్ తెలిపారు.పెట్టుబడులు ముఖ్యంగా పోర్టులు, ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఐటీ, ఎనర్జీ రంగాల్లో ఉండనున్నాయని తెలిపారు.అంతర్జాతీయ స్థాయి పాల్గొనటం సమ్మిట్‌కు 4971 మంది ప్రతినిధులు, 30 దేశాలు, 300 కంపెనీలు పాల్గొనడం రాష్ట్రానికి గౌరవకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల మ్యాప్‌లో మళ్లీ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నట్లు అన్నారు. యువజన శ్రామిక శాఖ, పరిశ్రమ శాఖ కలిసి సదస్సు విజయవంతం కావడానికి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు రతన్ కాంత్ పేర్కొన్నారు.పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం ముఖ్య కారణమని అన్నారు. గత ప్రభుత్వంపై తీవ్రమైనా విమర్శలు చేసారు. గత ప్రభుత్వ కాలంలో పెట్టుబడి వాతావరణం బలహీనపడటం, విద్యుత్ కొరత, లా అండ్ ఆర్డర్ లోపాలు పరిశ్రమలను దూరం చేశాయని రతన్ కాంత్ విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ సమస్యలను పరిష్కరించి పెట్టుబడిదారులకు విశ్వాసం కల్పించిందన్నారు. సీఐఐ సదస్సు ద్వారా వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలు త్వరలోనే గ్రౌండ్ లెవెల్ ప్రాజెక్టులుగా మారే అవకాశం ఉందని, ఈ పెట్టుబడులు యువతకు భారీ అవకాశాలు తెస్తాయని తెలిపారు. "తప్పుడు ప్రచారాలకు లోనుకాకుండా నిజాలను అర్థం చేసుకొని రాబోయే అవకాశాలపై దృష్టి పెట్టాలి... విద్యార్థులకు జిల్లా అధ్యక్షులు రతన్ కాంత్ సూచించారు... రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆనాడు హైదరాబాద్ ను హైటెక్ సిటీ చేయగా, నేడు విశాఖ ను గూగుల్ సిటీ గా చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం లో సదస్సులో మావి నిజమైన లెక్కలు అమర్నాథ్ గారి హయంలో సదస్సులో కోడిగుడ్డు కథలు వినిపించారు. జగన్ హయంలో పెట్టుబడి మ్యాప్‌లో నుంచి ఆంధ్రప్రదేశ్ మాయమైంది.మా మీద ఆరోపణలు పెట్టే ముందు వైసీపీ హయంలో వచ్చిన కంపెనీలు చూపించండి స్టేజ్‌పై కూర్చోబెట్టడం కాదు పెట్టుబడులు రప్పించడం అనేది మాత్రమే మాకు తెలుసు.విశాఖ అభివృద్ధి అనే మాట వైసీపీ నేతల నోటి నుంచి వస్తుంటే ప్రజలు నవ్వుతున్నారు. కోడిగుడ్డు మంత్రి అమర్నాథ్ ను, వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మలేదు ఇటు పెట్టుబడిదారులు కూడా నమ్మలేదని విమర్శలు చేసారు....

## సీనియర్ సిటిజన్స్ అవగాహన సదస్సు...




**విశాఖపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** సోషల్ జస్టిస్ అండ్ నల్సా ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీస్ అథారిటీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఆధ్వర్యంలో మంగళవారం భీముని పట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ప్రాంగణంలో తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ నిర్వహణ మరియు సంక్షేమ చట్టం అవగాహన సదస్సునిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సౌజన్య మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007 అనేది తల్లిదండ్రులు, వృద్ధులకు సంరక్షణ మరియు సంక్షేమాన్ని అందించడానికి రూపొందించ బడిన చట్టంఅని, ఈ చట్టం కింద, పిల్లలు మరియు వారసులు నెలవారీ భరణం అందించడం ద్వారా తమ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లకు సహాయం చేయవలసి ఉంటుందని, ఈ చట్టం వృద్ధుల జీవితాలు మరియు ఆస్తుల రక్షణ కోసం సరళమైన, వేగవంతమైన, తక్కువ ఖర్చుతో కూడిన ఏర్పాట్లను అందిస్తుందనిఆమె చెప్పారు.అనంతరంసీనియర్ అడ్వకేట్ పార్వతీశం మాట్లాడుతూ వృద్ధులకు సంరక్షణమరియు సంక్షేమం అందించడం, వారి జీవనశైలి మరియు ఆస్తులను రక్షించడంలో ఈ చట్టం ప్రధాన పాత్ర వహిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్, న్యాయవాదులు డి. కనకమహాలక్ష్మి ,పి.వెంకటేశ్వరరావు, ఎం.చిన్నాయిపాత్రుడు, బాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార చక్కెర ఫ్యాక్టరీలను చంద్రబాబు ఆదుకోవాలి

### ● భీశెట్టి లేఖను విడుదల చేసిన లోక్ సత్తా నేతలు!!




**విశాఖపట్నం, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర లో అత్యంత కీలకమైన మూత పడ్డ సహకార చక్కెర ఫ్యాక్టరీలను,రైతులను,కార్మికులను వారి కుటుంబాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు. మంగళవారం విజయవాడ ప్రెస్ క్లబ్ లో ముఖ్యమంత్రి కి రాసిన లేఖను విడుదల చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత కీలకమైన సహకార చక్కెర ఫ్యాక్టరీలు ఒక్క ఉత్తరాంధ్ర లోనే ఉన్నాయని విశాఖపట్నం జిల్లా తాండవ(పాయకరావుపేట)ఫ్యాక్టరీ 1969,70 లో(11,215 మంది రైతు సభ్యత్వం తో) ఏటికొప్పాక(దార్లపూడి) ని 1933,34 లో(5,630 మంది రైతు సభ్యత్వం తో) అనకాపల్లి(తుమ్మపాల) 1934,35 లో(13,500 మంది రైతు సభ్యత్వం తో) చోడవరం(గోవాడ)1962,63 లో(23,477 మంది రైతు సభ్యత్వం తో) విజయనగరం జిల్లా భీమసింగి (కుమరాం)1976,77, ( 16,862 మంది రైతు సభ్యత్వం తో)ఏర్పాటు చేశారని,మూతపడ్డ ఐదు చక్కెర ఫ్యాక్టరీ ల పై సుమారు 70 వేల రైతు కుటుంబాలు, వందలాది కార్మికుల, ఉద్యోగులు ఆధారపడి జీవించారని ఊహించని రీతిలో ఫ్యాక్టరీలు మూతపడటంతో రైతులు,కార్మికులు, దిక్కుతోచని స్థితిలో ఉన్నారని కొంతమంది కార్మికులు ఆందోళన తో చనిపోయారని భీశెట్టి ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోకపోతే కర్మాగారం లోని యంత్రాలు తుప్పుపట్టి అమ్ముదానికి కూడా పనికిరాని పరిస్థితి నెలకొందని ప్రస్తుతం మూత పడ్డ ఫ్యాక్టరీలను ఇథనాల్ కర్మాగారాలుగా,స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలుగా మార్చి ఉపయోగించుకోవచ్చని ముఖ్యమంత్రి కి భీశెట్టి సూచించారు,ఐదు ఫ్యాక్టరీల్లో నాలుగు ఫ్యాక్టరీల రైతులకు ఎటువంటి బకాయిలు లేవని కేవలం సుమారు 40 కోట్ల రూపాయలు కార్మికులకు,ఉద్యోగులకు మాత్రమే బకాయిలు ఉన్నాయని,కార్మికుల కు పిఎఫ్,గ్రాట్యుటీ చెల్లించాలని చంద్రబాబు చొరవ తీసుకుని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు,ఈ సమావేశంలో లోక్ సత్తా నేతలు ఉప్పులూరి రవితేజ, టి.ఫణి,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## 13 వ వార్డు లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

– ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు



**ఆరిలోవ, నవంబర్ 18, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు భగత్ సింగ్ నగర్ లో 20 లక్షల రూపాయలు జీవీఎంసీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు , వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 20 లక్షల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కు శంకుస్థాపన చేశారు. పనులను సత్వరమే ప్రారంభించి, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ ఏఈ శ్రీనివాస్, వార్డు ప్రధాన కార్యదర్శి తురక పూడి బాలస్వామి, వార్డు మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి,సీనియర్ నాయకులు ధర్మారావు,సురేష్, పి ఐ బాలరాజు, తూర్పు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు,యువత అధ్యక్షులు వడిసెల.శ్రీను, కూటమి నాయకులు మారిక జక్కన్న, పిఐ.బాలరాజు, గణపతి, తదితరులు పాల్గొన్నారు.